





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 11 సంచిక : 309 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 15 జూలై 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :309 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 15 JULY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## ఫైబర్ నెట్‌లో వైసీపీ కార్యకర్తల్ని నియమించి దోచుకున్నారు

- ఏపీ ఫైబర్ నెట్ పై సీఎం చంద్రబాబు సమీక్ష
- సంస్థను మళ్లీ గాడినపెడదాం అంటూ అధికారులకు దిశానిర్దేశం
- కొత్త విధానాలు అమలు చేసి కనెక్షన్లు పెంచుకోవాలని సూచన
- భారత్ నెట్ కార్యక్రమంతో ఫైబర్ నెట్ అనుసంధానానికి ఆమోదం



పెన్ పవర్ డెస్క్:గతంలో 2014-19 మధ్య ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన ఏపీ ఫైబర్ నెట్ ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని... దీన్ని తిరిగి గాడిలో పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో అన్నారు. సంస్థ ముందున్న సవాళ్లు, ఆర్థిక సమస్యలు, ఫైబర్ నెట్‌ను పూర్తి స్థాయిలో గాడిన పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు, కొత్త పాలసీ నిర్ణయాలపై సోమవారం నాడు సచివాలయంలో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రజలకు, విద్యార్థులకు, ప్రభుత్వ విభాగాలకు ఉపయోగపడాల్సిన వ్యవస్థను గత ప్రభుత్వం రాజకీయ అవసరాల కోసం వాడుకుందని... దీంతో ఫైబర్ నెట్ ప్రాజెక్టు లక్ష్యం దెబ్బతిందని సీఎం అన్నారు. 2019లో 8.70 లక్షల కనెక్షన్‌లు ఉండగా... వైసీపీ ప్రభుత్వంలో వాటి సంఖ్య 4.50 లక్షలకు పడిపోవడమే ఇందుకు నిదర్శనం అని గుర్తు చేశారు.

**దొడ్డిదారిన వైసీపీ కార్యకర్తలకు కొలువులు**

"నాడు కేవలం 130 మంది ఉద్యోగులతో సంస్థను అద్భుతంగా నడిపాం... 8 లక్షలకు పైగా కనెక్షన్లు ఇచ్చాం...కానీ వైసీపీ ప్రభుత్వం తన పార్టీ కార్యకర్తలకు ఉద్యోగుల కోసం సంస్థలో లేని పోస్టులు సృష్టించింది. 130 మంది ఉద్యోగులను 1,350కి పెంచి దోచుకుంది. ప్రభుత్వ వ్యవస్థల్లో వందల, వేల మందిని నియమించి... పార్టీ కోసం పని చేయించుకునే కొత్త తరహా అవినీతికి గత ప్రభుత్వం పాల్పడింది. ఫైబర్ నెట్‌లో సొంత వాళ్లను నియమించి పార్టీ కోసం పని చేయించుకున్నారు. దీనికి కారణమైన వారిని గుర్తించాలి. నాటి నియామకాలపై విచారణ జరిపి... అన్ని వివరాలు వెలుగులోకి తీసుకురావాలి. ఇదే సమయంలో నాటి తప్పులను సరిదిద్ది భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి" అని సీఎం అన్నారు. ప్రస్తుతం 4,53,525 వరకు ఉన్న కనెక్షన్లను... తిరిగి 8 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలని సూచించారు.

**10 ఏళ్లలో కేంద్రం నుంచి రూ.1,900 కోట్లు**

భారత్ నెట్ (Amended BharatNet Programme-ABP)తో ఏపీ ఫైబర్ నెట్‌ను

వివరాలు 2లో..

## నేటి నుంచి చంద్రబాబు ఢిల్లీ పర్యటన...

- రెండ్రోజుల పాటు ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన
- హస్తినలో కేంద్రమంత్రులతో చంద్రబాబు కీలక సమావేశాలు
- పలు కార్యక్రమాలతో చంద్రబాబు ఫుల్ బిజీ



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. దేశ రాజధానిలో ఆయన రెండు రోజుల (జులై 15, 16) పాటు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక సమావేశాల్లో పాల్గొని, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించనున్నారు.


**పర్యటన వివరాలు...**

జులై 15 (మంగళవారం) ఉదయం గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరి 11:45 గంటలకు

వివరాలు 2లో..

## ఇండోనేషియాలో భారీ భూకంపం

- తులాల్ నగరానికి 117 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం
- రిక్టర్ స్కేలుపై 6.9 తీవ్రతతో భూకంపం
- సునామీ వచ్చే అవకాశాలు లేవని వాతావరణ కేంద్రం వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఇండోనేసియాలో భారీ భూకంపం సంభవిం చింది. తులాల్ నగరానికి 177 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూకంపం రిక్టర్ స్కేలుపై

వివరాలు 2లో..

## తిరుపతి రైల్వే స్టేషన్ లో భారీ అగ్నిప్రమాదం... రాయలసీమ, షిరిడి ఎక్స్ ప్రెస్ రైళ్లలో మంటలు!

- లూప్ లైన్ లో ఉన్న రైళ్లలో ఒక్కసారిగా మంటలు
- రెండు బోగీలు దగ్ధం
- భయాందోళనలకు గురైన ప్రయాణికులు




పెన్ పవర్ డెస్క్:తిరుపతి రైల్వేస్టేషన్‌లో సోమ వారం నాడు భారీ అగ్నిప్రమాదం సంభవించింది. లూప్‌లైన్‌లో ఆగివున్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్, షిరిడీ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో రెండు

వివరాలు 2లో..

## గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు... రాష్ట్రపతి భవన్ ప్రకటన

- రెండు రాష్ట్రాలకు గవర్నర్ల నియామకం
- ఓ కేంద్ర పాలిత ప్రాంతానికి లెఫ్టినెంట్ గవర్నర్ నియామకం
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



పెన్ పవర్ డెస్క్:టీడీపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. ఇవాళ రెండు రాష్ట్రాలకు గవర్నర్ లను, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి లెఫ్టినెంట్ గవర్నర్‌ను నియమించారు. గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు, హర్యానా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషింకుమార్ ఘోష్, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాలను

వివరాలు 2లో..

## విద్వేష ప్రసంగాలపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు.. కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలకు కీలక ఆదేశాలు

- ఇలాంటి ప్రసంగాలను కట్టడి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్న ధర్మాసనం
- కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు
- వాక్ స్వాతంత్ర్యం విలువలు ప్రజలు తెలుసుకోవాలన్న సుప్రీంకోర్టు



పెన్ పవర్ డెస్క్:విద్వేషపూరిత ప్రసంగాల కేసులపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. ఇటువంటి ప్రసంగాలను అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. అదే సమయంలో భావప్రకటనా స్వేచ్ఛను ఉల్లంఘించకూడదని స్పష్టం చేసింది. వాక్ స్వాతంత్ర్యపు విలువలను పౌరులు తెలుసుకొని, విద్వేషపూరిత ప్రసంగాల పట్ల సంయమనం పాటించాలని

వివరాలు 2లో..

## ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- టెక్నాలజీ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు
- పోర్టల్‌ను రూపొందించిన ఏపీ డ్రోన్ కార్పొరేషన్
- రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ డ్రోన్ మార్ట్ సేవలు



పెన్ పవర్ డెస్క్:టెక్నాలజీ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం.. డ్రోన్ సేవలను సామాన్యులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందుకు సంబంధించి ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ను సోమవారం నాడు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. డ్రోన్ మార్ట్ ద్వారా వ్యవసాయం సహా వివిధ రంగాల్లో డ్రోన్ల ద్వారా సేవలు పొందేందుకు పోర్టల్‌ను ఏపీ డ్రోన్ కార్పొరేషన్ రూపొందించింది. ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ద్వారా వ్యవసాయం, ఇన్ఫ్రా, విపత్తు నిర్వహణ వంటి అంశాల్లో ఈ పోర్టల్ ద్వారా సేవలు పొందవచ్చు.

ఇటీవల కాలంలో తులు తమ పొలాల్లో మందులు పిచికారీ చేయాలంటే డ్రోన్లు వినియోగిస్తున్నారు. డ్రోన్ల ద్వారా పంటల పర్యవేక్షణ కూడా చేపట్టవచ్చు.

వివరాలు 2లో..

## ర్యాంకర్లను సన్మానించిన ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

- జాతీయ స్థాయిలో తెలుగు విద్యార్థుల సత్తా
- ఉండవల్లి నివాసంలో విద్యార్థులను కలిసిన మంత్రి నారా లోకేశ్
- రాష్ట్రానికి గర్వకారణంలా నిలిచారని అభినందనలు



పెన్ పవర్ డెస్క్:నీట్ యూజీ, జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో జాతీయ స్థాయిలో అద్భుత ర్యాంకులు సాధించిన ఆంధ్రప్రదేశ్ విద్యార్థులను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అభినందించారు. రాజమండ్రికి చెందిన డి.కార్తీక్ రామ్ నీట్ యూజీ పరీక్షలో ఓపెన్ కేటగిరీలో జాతీయ స్థాయిలో 19వ ర్యాంక్, ఏపీ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించగా, జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో పాలకొల్లుకు చెందిన కోటిపల్లి యశ్వంత్ సాత్విక్ 113వ ర్యాంక్, రాజమండ్రికి చెందిన కంచుమర్తి ప్రణీత్ 311వ ర్యాంక్ సాధించారు.ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆధ్వర్యంలో ఉండవల్లిలోని తన నివాసంలో ఈ విద్యార్థులను కలిసిన మంత్రి నారా లోకేశ్, వారి ప్రతిభకు ముగ్ధులైనట్లు తెలిపారు. "తమ కృషి, పట్టుదలతో

వివరాలు 2లో..

## పేర్ని నానీ నీకంత కొవ్వు పట్టిందా? వంశీ ఇలా మాట్లాడే ఊచలు లెక్కబెట్టి వచ్చాడు



పెన్ పవర్ డెస్క్:పేర్ని నాని వ్యాఖ్యలు వెనుక కుట్ర దాగి ఉందని, టీడీపీని రెచగొట్టి కొడాలి నాని, వల్లభనేని వంశీలను అరెస్ట్ చేయిస్తే తన కొడుకుకి కృష్ణా జిల్లా సామ్రాజ్యాన్ని అప్పగించాలని పేర్ని నాని పన్నిన పన్నాగమే ఇందంతా అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దుయ్యబట్టారు. సోమవారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన వైసీపీ విలువలు లేని రాజకీయాలు చేస్తుందని, పేర్ని నాని వాడిన భాష సరైనది కాదు అని వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."కూటమి ప్రభుత్వం

వివరాలు 2లో..

- గత కొన్నిరోజులుగా తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్న పేర్ని నాని
- మంగళగిరిలో సోమిరెడ్డి ప్రెస్ మీట్
- ఫైలుపై సంతకం పెట్టాలంటే నాని చెయ్యి వణుకుతుందని వెల్లడి
- నువ్వా చంద్రబాబు వయసు గురించి మాట్లాడేదంటూ ఫైర్
- లోకేశ్ ను ఒరే తురే అంటావా అంటూ ఆగ్రహం
- రప్పా రప్పా అంటూ సినిమా తీసుకోవాలని వ్యంగ్యం

## భారత్, చైనా సంబంధాలు ప్రపంచానికి మేలు చేస్తాయి

- అందుకు చైనాకు కృతజ్ఞతలు
- భారత్-చైనా సంబంధాలపై జైశంకర్ కీలక వ్యాఖ్యలు
- మోదీ, జిన్ పింగ్ భేటీ తర్వాత సంబంధాలు పుంజుకున్నాయన్న జైశంకర్
- విభేదాలు వివాదాలుగా మారకూడదన్న జైశంకర్



పెన్ పవర్ డెస్క్:భారత్-చైనా సంబంధాలపై విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 అక్టోబర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో సమావేశమైన తర్వాత నుంచి ఇరుదేశాల మధ్య సంబంధాలు పుంజుకుంటున్నాయని అన్నారు. విభేదాలు ఎప్పుడూ వివాదాలుగా మారకూడదని, అలాగే పోటీ.. సంఘర్షణగా మారకూడదని ఆయన అన్నారు.చైనా పర్యటనలో ఉన్న జైశంకర్ ఆ దేశ విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. టియాంజిన్ వేదికగా మంగళవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న షాంఘై సహకార సంస్థ సదస్సులో

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# జగన్ జిల్లాల పర్యటనలతో ఇంత మార్పు వచ్చిందా? వైసీపీలో హాట్ టాపిక్

వైసీపీ నేతలు దూకుడు పెంచారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కాలం పూర్తియని తర్వాత గేర్ మార్చినట్లు కనపడుతుంది. ఎఫెన్స్ గా వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు కనపడుతుంది. అందుకే నేతలు మాటకు మాట అంటూ సవాళ్లకు ప్రతి సవాళ్లు విసురుతున్నారు. రప్పా రప్పా డైలాగును కాకుండా అనుకున్నది చేసేయాలంటూ క్యాడర్ కు చెప్పే పరిస్థితికి వచ్చారు. గతంలో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే నేతలు యాక్టివ్ గా ఉండేవారు. పేర్ని నాని, అంబటి రాంబాబు, రోజా, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, బొత్స సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు వంటి నేతలు కొంత యాక్టివ్ గా కనిపించినప్పటికీ మిగిలన నేతలు మాత్రం పెద్దగా పట్టించుకోకుండా తమ వ్యాపారాలకు మాత్రమే పరిమితమయ్యారు.

### మొన్నటి వరకూ విమర్శలకు...

జిల్లా అధ్యక్షులుతో పాటు రాష్ట్ర స్థాయి నేతలు, గతంలో మంత్రులుగా పనిచేసిన వారు కూడా అధికార పార్టీ ఇచ్చే విమర్శలకు పెద్దగా స్పందించడం లేదు. కేవలం కొందరు మాత్రమే రెస్పాండ్ అవుతున్నారు. జగన్ పొదిలి పర్యటనలో కానీ, రెంటపాళ్ల పర్యటన సమయంలో జరిగిన ఘటనలపై కూడా నేతలు రెస్పాండ్ పెద్దగా కాలేదు. అయితే ఇటీవల కాలంలో మాత్రం నేతలు ఇక బయటకు వచ్చారు. ఇన్నాళ్లు కేసులకు, అరెస్ట్ లకు, జైళ్లకు భయపడిన నేతలు ఇకపై భయపడబోమంటున్నారు. ఎన్నికేసులు పెట్టుకుంటారో పెట్టుకోవాలంటూ సవాళ్లు విసురుతున్నారు. ఎందుకంటే ఇక తాము భయపడితే రానున్న ఎన్నికల్లో క్యాడర్ నిలబడదన్న నిర్ణయానికి వచ్చినట్లు కనపడుతుంది.

### టిక్కెట్ తో పాటు...

వచ్చే ఎన్నికల్లో తమకు టిక్కెట్ దక్కడం ఎంత అవసరమో.. అదే సమయంలో క్యాడర్ కూడా ధైర్యంగా రోడ్డు మీదకు వచ్చి పనిచేయాల్సి ఉంటుంది. నాయకులుగా ఉంటూ తామే వెనకడుగు వేస్తే ఇక కార్యకర్తలు ఎందుకు బయటకు వస్తారన్న భావన పెరిగిపోయింది. మరొక వైపు జిల్లాల పర్యటనకు వస్తుండటం కూడా నేతల్లో మార్పునకు కారణమయింది. జగన్ జిల్లాల పర్యటన విజయవంతం కావాలంటే కార్యకర్తల సహకారం అవసరం. వారు ఏమాత్రం భయపడినా, రాకపోయినా టూర్ ఫ్లాప్ అవుతుంది. ఆ ప్రభావం తమపై పడుతుందన్న ఆందోళన నేతల్లో వ్యక్తమవుతున్నట్లే ఉంది. పొదిలి, సత్తెనపల్లి, చిత్తూరు పర్యటనలు విజయవంతం కావడంతో అంతకు మించి తమ జిల్లాల్లో సక్సెస్ కావాలంటే తాము కూడా ఇక వీధుల్లోకి రావాల్సిందేనని నిర్ణయించుకున్నట్లు కనపడుతుంది.

### బయట ఉన్నవారు కూడా...

అందులోభాగంగానే మొన్నటి వరకూ విదేశాల్లో ఉన్నవారు సయితం ఇప్పుడు సొంత నియోజకవర్గాలకు వచ్చి క్యాడర్ కు అందుబాటులో ఉంటున్నారు. దెందులూరు మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి విదేశాల్లో ఏడాదిగా ఉంటూ ఈ మధ్య నియోజకవర్గానికి వచ్చారు. అలాగే తూర్పు గోదావరి జిల్లాలో సయితం జక్కంపూడి బ్రదర్స్ కూడా నియోజకవర్గంలో పర్యటిస్తూ తమ ప్రత్యర్థులపై విరుచుకుపడుతున్నారు. తూర్పు గోదావరి జిల్లాలో అనేక మంది నేతలు బయటకు రావడం వైసీపీకి కొంత సానుకూలత వాతావరణం ఏర్పడింది. జగన్ జిల్లా పర్యటనకు ఎప్పుడు వచ్చినా పూర్తి స్థాయి సక్సెస్ చేయడమే కాకుండా తమ స్థానాలను పదిలం చేసుకునే ప్రయత్నంలో ఉన్నట్లు కనపడుతుంది.

## ఇండోనేషియాలో భారీ భూకంపం

- మొదటి పేజీ తరువాయి

6.9 తీవ్రతగా నమోదైంది. అయితే సునామీ వచ్చే అవకాశాలు లేవని వాతావరణ కేంద్రం వెల్లడించింది. పశ్చిమ ఇండోనేషియాలో ఈ మధ్యాహ్నం 12:49 గంటలకు ప్రకంపనలు వచ్చాయి. ఈ భూకంపం కారణంగా అనేక ఇళ్లు, ఇతర మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని అధికారులు తెలిపారు. నష్టాన్ని అంచనా వేస్తున్నట్లు వారు వెల్లడించారు. జాతీయ విపత్తు ప్రతిస్పందన బృందాలు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు ప్రారంభించాయి. ఇండోనేసియాను నిత్యం భూకంపాలు, సునామీలు, అగ్నిపర్వత విస్ఫోటనాలు వెంటాడుతుంటాయి. 2004లో 9.1 తీవ్రతతో ఏర్పడిన భూకంపం కారణంగా ఒక్క ఇండోనేషియాలోనే 2.3 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రాంతం 'రింగ్ ఆఫ్ ఫైర్'గా పిలిచే అగ్నిపర్వతాల జోన్‌లో ఉంది.

## తిరుపతి రైల్వే స్టేషన్ లో భారీ అగ్నిప్రమాదం...

- మొదటి పేజీ తరువాయి

బోగీలు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు. ఈ అగ్నిప్రమాదంతో తిరుపతి రైల్వే స్టేషన్ లో ఉన్న ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. రైల్వే అధికారులు ప్రమాద కారణాలను గుర్తించేందుకు దర్యాప్తు ప్రారంభించినట్టు తెలుస్తోంది.

# ఫైబర్ నెట్‌లో వైసీపీ కార్యకర్తల్ని నియమించి దోచుకున్నారు

- మొదటి పేజీ తరువాయి

అనుసం ధానించేందుకు ముఖ్యమంత్రి అనుమతించారు. ఈ ప్రోగ్రాంలో భాగంగా ఏపీ ఫైబర్ నెట్‌కు 2025 నుండి 2035 వరకు రూ.1,900 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయనుంది. చిత్తూరు, విశాఖపట్నం జిల్లాల్లోని 1,692 గ్రామ పంచాయతీల ఫైబర్ నెట్‌వర్క్‌ను లీనియర్ నుంచి రింగ్ ఆర్కిటెక్చర్‌కు మార్చేందుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. 480 కొత్త గ్రామ పంచాయతీలకు రింగ్ ఆర్కిటెక్చర్‌తో కనెక్టివిటీ కల్పిస్తారు. ఇందుకోసం మొత్తం రూ.430 కోట్లు కేంద్రం ఇస్తుంది. ఈ కార్యక్రమాల నిర్వహణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి ఒక ప్రత్యేక వాహక సంస్థ (SPV) ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.

### కనెక్షన్లు పెంచడంపై ప్రత్యేక దృష్టి

రాష్ట్ర స్థాయి పెట్టుబడి వ్యయం, నిర్వహణ వ్యయం పైనా సమీక్షలో ముఖ్యమంత్రి చర్చించారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో కనెక్షన్ల తగ్గుదలకు గల కారణాలను విశ్లేషించారు. 2014%-%19లో రూ. 149కి ట్రిపుల్ ప్లే (ఫోన్ ం %ఖ్రాుం% ం ఇంటర్నెట్) ద్వారా 150 ఛానెళ్లతో సేవలు అందించగా, 2019%-%24లో నెల వారీ చార్జీలను రూ.350కి పెంచడంతో పాటు నాణ్యత లేని ప్రసారాలు అందించడం వల్ల కనెక్షన్లు తగ్గినట్టు అధికారులు తెలిపారు. ఫైబర్ నెట్‌కు సెట్ టాప్ బాక్స్ సరఫరాదారుల ఎంపికను తక్షణమే పూర్తి చేయాలని, కొత్త బాక్స్‌లను తీసుకున్న స్థానిక కేబుల్ ఆపరేటర్ తో ఆదాయానికి సంబంధించిన విధానాన్ని పునః సమీక్షించాలని సూచించారు. దూర ప్రాంతాల్లో సెట్ టాప్ బాక్స్ సరఫరా కోసం ప్రైవేట్ సంస్థలను కూడా భాగస్వాములుగా తీసుకోవాలని అన్నారు.

### 12,946 పంచాయతీలకు ఫైబర్ నెట్

గ్రామ పంచాయతీలను నెట్ అనుసంధానంలో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది. రాష్ట్రంలో ఇప్పటివరకు 12,946 గ్రామ పంచాయతీలకు ఫైబర్ నెట్ సౌకర్యం కల్పించడం జరిగింది. 104 ప్రభుత్వ సంస్థలు-కార్యాలయాలకు ఫైబర్ నెట్ కనెక్షన్లు ఉన్నాయి. ప్రస్తుతం 5 ప్యాకేజీల రూపంలో గృహాలకు ఫైబర్ నెట్ కనెక్షన్లు అందిస్తున్నారు.

21,000 కంటే ఎక్కువ సంస్థలు హై-స్పీడ్ బ్రాడ్ బ్యాండ్‌ను పొందుతున్నాయి. 175 టెలికాం టవర్స్ తో లింక్ చేశారు. దీనిని మరింత అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 442 ఉద్యోగులు, అధికారులు ప్రస్తుతం సంస్థలో పనిచేస్తున్నారు.

### ఫైబర్ నెట్ విస్తరణలో దేశంలోనే టాప్

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 78,355 కి.మీ. మేర ఫైబర్ నెట్ విస్తరించగా, మొత్తం 2 లక్షల కి.మీ. మేర ఫైబర్ నెట్ లైన్ వేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఫైబర్ నెట్ విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా ముందుంది. ఆంధ్రప్రదేశ్ తర్వాత స్థానంలో మహారాష్ట్ర 50,481 కి.మీ., తమిళనాడు 49,616 కి.మీ., గుజరాత్ 35,246 కి.మీ., తెలంగాణ 29,143 కి.మీ. మేర ఫైబర్ నెట్ కలిగి ఉన్నాయి.

# నేటి నుంచి చంద్రబాబు ఢిల్లీ పర్యటన...

- మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ చేరుకుంటారు.

మధ్యాహ్నం 1:00 గంటకు కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో సమావేశం.

మధ్యాహ్నం 2:30 గంటలకు 1-జన్‌పథ్‌లో నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వీకే సరస్వత్‌తో భేటీ.

మధ్యాహ్నం 3:00 గంటలకు ఢిల్లీ మెట్రో ఎండీతో సమావేశం. ఈ సమావేశంలో రాష్ట్రంలో మెట్రో రైలు ప్రాజెక్టులపై చర్చ జరుగనుంది.

మధ్యాహ్నం 3:30 గంటలకు మూర్తి మార్గ్-3లో జరిగే పీవీ నర్సింహారావు సంస్మరణ సభలో ప్రసంగం.

రాత్రి 7:00 గంటలకు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం.

జులై 16 (బుధవారం)

ఉదయం 10:00 గంటలకు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సుక్ ఎల్ మాండవీయతో భేటీ.

మధ్యాహ్నం 2:30 గంటలకు జలశక్తి భవన్‌లో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశం.

సాయంత్రం 4:30 గంటలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ.

రాత్రికి ఢిల్లీలోనే బస చేసి, జులై 17 (గురువారం) ఉదయం 9:30 గంటలకు అమరావతికి తిరుగు ప్రయాణం.

ఈ పర్యటనలో ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించి, అవసరమైన నిధులు, ప్రాజెక్టులకు మద్దతు కోరనున్నారు.

# విద్వేష ప్రసంగాలపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు.. కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలకు కీలక ఆదేశాలు

- మొదటి పేజీ తరువాయి

సుప్రీంకోర్టు సూచించింది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ శర్మిష్ఠా పనోలిపై వజహత్ ఖాన్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. విద్వేషపూరిత ప్రసంగాలు చేసేవారికి అవి ఎంత అసభ్యకరంగా, అనుచితంగా ఉంటున్నాయో ఎందుకు అర్థం కావడం లేదని వ్యాఖ్యానించింది. ఇటువంటి వ్యాఖ్యలను షేర్ చేయకుండా కొన్ని నియంత్రణ చర్యలు చేపట్టవలసిన అవసరం ఉందని అభిప్రాయపడింది. ప్రజలు కూడా ఇటువంటి వాటిని షేర్ చేయకుండా సంయమనం పాటించాలని సూచించింది. ఇక్కడ సెన్సార్‌షిప్ గురించి మాట్లాడటం లేదని, కానీ ప్రజలు మాత్రం ఆత్మపరిశీలన చేసుకోవాలని పేర్కొంది. సామాజిక మాధ్యమాల్లో విభజన ధోరణిని అడ్డుకోవాలని వ్యాఖ్యానించింది. భావప్రకటనా స్వేచ్ఛపై బాధ్యతాయుతమైన ఆంక్షలు సరైనవేనని సుప్రీంకోర్టు పేర్కొంది. భావప్రకటనా స్వేచ్ఛకు భంగం కలగకుండా విద్వేషపూరిత ప్రసంగాలను నిలువరించే మార్గాలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు కోరింది.

# గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు... రాష్ట్రపతి భవన్ ప్రకటన

- మొదటి పేజీ తరువాయి

కేంద్రం నియమించింది. ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయని రాష్ట్రపతి భవన్ అధికారికంగా ప్రకటించింది.

విజయనగరానికి చెందిన అశోక్ గజపతి రాజు తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సీనియర్ నాయకుడు మరియు పొలిట్ బ్యూరో సభ్యుడు. గతంలో ఆయన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేశారు. రాజకీయంలో నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న ఆయన, విజయనగరం రాజవంశానికి చెందిన ప్రముఖ వ్యక్తి. ఆయన గోవా గవర్నర్‌గా నియమితులవడంపై టీడీపీ నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇక, హర్యానా గవర్నర్‌గా ఇప్పటివరకు బండారు దత్తాత్రేయ సేవలందిస్తూ వచ్చారు. ఆయన స్థానంలో ప్రొఫెసర్ ఆషింకుమార్ ఘోష్‌ను కేంద్రం నియమించింది. విద్యారంగంలో ప్రముఖుడైన ఘోష్, ఈ కీలక పదవిని చేపట్టనున్నారు. అలాగే, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తా నియమితులయ్యారు.

తెలుగు రాష్ట్రాల నుంచి గవర్నర్‌లుగా పనిచేసిన వారి సంఖ్య గణనీయంగా ఉంది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర వంటి పెద్ద రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాల్లో 20 మంది తెలుగు వారు గవర్నర్‌లుగా సేవలందించారు. వీరిలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన ప్రముఖులు కూడా ఉన్నారు.

# ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

ఇలాంటి సేవలను పోర్టల్ ద్వారా సాధారణ రైతులు సైతం వినియోగించుకునే అవకాశాన్ని ప్రభుత్వం ఇప్పుడు అందరికీ కల్పిస్తోంది. అలాగే డ్రోన్లతో టెక్నాలజీని వినియోగించుకుని సర్వేలు చేపట్టడం, పెద్దఎత్తున పనులు చేపట్టే సందర్భంలో డ్రోన్లతో పర్యవేక్షించడం, సెక్యూరిటీ, మ్యాపింగ్ వంటి సేవలు డ్రోన్ల ద్వారా చేపట్టవచ్చు. ఈ తరహా సేవలను ఇకపై డ్రోన్ మార్ట్ ద్వారా పొందవచ్చు. డ్రోన్ మార్ట్ సేవలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ అందుబాటులోకి తెచ్చారు. డ్రోన్ సేవలు అవసరమైన వారికి సర్వీస్ ప్రొవైడర్లను డ్రోన్ మార్ట్ పోర్టల్ అందుబాటులోకి తెస్తుంది. ప్రభుత్వ విభాగాలను.. వివిధ సంస్థలను.. సర్వీస్ ప్రొవైడర్లను ఈ పోర్టల్ అనుసంధానం చేస్తుంది. సర్వీస్ ప్రొవైడర్లతో కస్టమర్లు సర్వీస్ ఛార్జీలపై సంప్రదింపులు

జరిపే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం అందుబాటులోకి తెచ్చిన సేవలతో పాటు.. ఈ పోర్టల్ భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలు అందించేలా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సూచించారు. డ్రోన్ సేవలు సామాన్యులకు అందుబాటు ధరల్లో ఉండేలా చూస్తే.. మరింత ఆదరణ పెరుగుతుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్, చైనా సంబంధాలు ప్రపంచానికి మేలు చేస్తాయి

- మొదటి పేజీ తరువాయి

కీలక నిర్ణయాలు తీసుకోవాలని, మంచి ఫలితాలు రావాలని కోరుకున్నట్లు చెప్పారు.ఇరుదేశాల విదేశాంగ శాఖ మంత్రుల సమావేశంలో జైశంకర్ మాట్లాడుతూ, దూరదృష్టితో ఆలోచించి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అక్టోబర్ 2024లో మోదీ, జిన్‌పింగ్ సమావేశమయ్యారని, నాటి నుంచి సంబంధాలు సానుకూల దిశలో ముందుకు సాగుతున్నాయని అన్నారు. రెండు దేశాలు కూడా బాధ్యతాయుతంగా కొనసాగించాలని వ్యాఖ్యానించారు. క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేసుకొని చర్చించుకుంటే రెండు దేశాలకు మేలు జరుగుతుందని అన్నారు. ఐదేళ్ల విరామం అనంతరం మానససరోవర్ యాత్ర పునఃప్రారంభమైందని, ఇందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇందుకు చైనాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి ఈ ఏడాదితో 75 ఏళ్లు పూర్తవుతుందని పేర్కొన్నారు. ద్వైపాక్షిక సంబంధాల విషయంలో గత తొమ్మిది నెలల్లో కీలక పురోగతి సాధించామని, సరిహద్దు వెంబడి ఘర్షణ వాతావరణం లేకుండా చూసుకున్నామని ఆయన అన్నారు.ఆర్థికంగా రెండు బలమైన దేశాలు కలిసి ముందుకు వెళితే త్వరితగతిన అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందని జైశంకర్ అన్నారు. భారత్, చైనా సంబంధాలు ప్రపంచానికి కూడా మేలు చేస్తాయని అభిప్రాయపడ్డారు. రేపు జరగనున్న సమావేశంలో తీవ్రవాదం, ఉగ్రవాదం, వేర్పాటువాదం తదితర అంశాలపై చర్చ జరగాల్సి ఉందని అన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేయాలనే కృత నిశ్చయంతో భారత్ ఉందని జైశంకర్ అన్నారు. విదేశాంగ మంత్రిగా ఇరుదేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత వాంగ్ యీపై ఉందని అన్నారు.

# ర్యాంకర్లను సన్మానించిన ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

- మొదటి పేజీ తరువాయి

జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన ఈ విద్యార్థులు రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు" అని సోషల్ మీడియా వేదికగా ప్రశంసించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాధనను కొనియాడిన మంత్రి, రాష్ట్రంలోని ఇతర విద్యార్థులకు వారు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

# పేర్ని నానీ నీకంత కొవ్వు పట్టిందా? వంశీ ఇలా మాట్లాడే ఊచలు లెక్కబెట్టి వచ్చాడు

- మొదటి పేజీ తరువాయి

రావడంతో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు గాడిన పడ్డాయి. కానీ వైసీపీ, జగన్ రెడ్డి దుర్మార్గపు ఆలోచనలు, చర్యల వలన రాజకీయాలు రోడ్డున పడుతున్నాయి. సినిమాల్లో రాజనాల కుట్రలు కుతంత్రాలు ఎలా ఉండేవో నేడు జగన్ రెడ్డి కుట్రలు అలా ఉంటున్నాయి. రాజకీయాల్లో విలువలు లేకుండా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారు. మాజీ మంత్రి పేర్ని నాని వాడే భాష ఏంటి? ప్రజలు ఛీ కొట్టినా ఇంకా సిగ్గు రాలేదా? ఒకప్పుడు ఇలా మాట్లాడే వల్లభనేని వంశీ జైలుకు పోయి ఊచలు లెక్కపెట్టి బ్రతుకు జీవుడా అంటూ బయటకి వచ్చాడు. జగన్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు శాసనసభలో ఏమి స్క్రిప్టు ఇస్తే అది మీరు చదవాలి. అలా రాసి చదవమంటే నేను చదవను అని మాగుంట శ్రీనివాసులు పక్కకి నెట్టేశాడు. ఈరోజు పేర్ని నానిలాంటి వారు జగన్ రెడ్డి రాసిచ్చిన స్క్రిప్టును చదివేస్తూ ఘోరంగా మాట్లాడుతున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### చంద్రబాబు గారితో నువ్వు గాని, జగన్ రెడ్డి గాని నడవగలరా?

"చంద్రబాబు గారికి 76 ఏళ్లు అంటూ అవహేళన చేస్తావా పేర్ని నాని? నీకు అంత కొవ్వు పట్టిందా? ఆయనతో పాటు రామతీర్థం, అలిపిరి కొండ ఎక్కగలవా? అలిపిరి బాంబ్ బ్లాస్ట్ లో చావును చూసి తిరిగొచ్చి హీరోగా నిలిబడిన వ్యక్తి చంద్రబాబు గారు. మీ రాజ్యంలోనే అనపర్తిలో పోలీసులు చంద్రబాబు గారిని నిలువరిస్తే 7 కి.మీ నడిచారు. నాడు ఆయనతో పాటు పోలీసుల నడవలేకపోయారు. చంద్రబాబు పేరు చెబితేనే వణుకు వచ్చే వ్యక్తి పేర్ని నాని. ఏ ఫైలు మీదనైనా సంతకం పెట్టాలంటే పేర్ని నానికి చెయ్యి వణుకుతుంది. 40 ఏళ్లు రాగానే నాపని అయిపోయింది, నా కొడుకును పెట్టుకుంటానని తప్పించుకున్న నువ్వు చంద్రబాబు గారి గురించి మాట్లాడుతావా? సబ్జెక్ట్ పరంగా గాని, విజన్ పరంగా గాని ఎలా చూసుకున్న చంద్రబాబు గారి ప్రక్కన జగన్ రెడ్డి ఒక్క నిమిషం కూడా కూర్చోలేడు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారిని, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ గారిని ఒరే తురే అంటావా? నోరు అదుపులో పెట్టుకో!" అని హెచ్చరించారు.

### రప్పా రప్పా అంటూ సినిమా తీయండి

"నాడు వల్లభనేని వంశీ, కొడాలి నాని... నేడు పేర్ని నాని, ప్రసన్న కుమార్ రెడ్డిలకు ఏమైంది? రాష్ట్రాన్ని అరాచకరాజ్యంగా మార్చాలని వైసీపీ చూస్తుంది. గంగమ్మ తిరునాళ్ళలో పొట్టేలు తలలు నరికినట్లు రప్పా రప్పా నరకాలా అని ప్లేకార్డులు ప్రదర్శిస్తే తప్పేంటని జగన్ రెడ్డి మాట్లాడాడు. వైసీపీ ఆలోచనలు ఏంటో రప్పా రప్పా అని బూతుల డైరెక్టర్ రాంగోపాల్ వర్మచేత సినిమా తీయించండి. రాజకీయాల్లో పేర్ని నాని లాంటి వారిని చూసి మేము రాజకీయాల్లో ఉన్నామని చెప్పుకోవడానికే సిగ్గుపడాల్సి వస్తుంది. రాజకీయ నాయకులు అంటే ప్రజలకు దురభిప్రాయాన్ని ఏర్పడేడట్లు వైసీపీ చేసింది. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎంతోమంది మహానేతలు రాష్ట్రపతి, ప్రధానులు అయ్యారు. అలాంటి రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డిలాంటి రాజకీయ ఉన్మాదులను చూస్తుంటే నవ్వాలో ఏడవాల్లో తెలయడం లేదు. కొడాలి నాని, వల్లభనేని వంశీ అంతపెద్ద హీరోలు అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎక్కడికి పోయి దాక్కున్నారు?" అని ప్రశ్నించారు.

### దేశ ప్రధానికే చంద్రబాబు ఆదర్శంగా నిలిచారు

చంద్రబాబు ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు. పక్క రాష్ట్రాలు చంద్రబాబు గారి విజన్‌ను చూసి నేర్చుకుంటున్నాయి. సాక్షాత్ దేశ ప్రధానే చంద్రబాబు చేస్తున్న ఐటీ అభివృద్ధిని చూసి నేను గుజరాత్‌లో అమలు చేశాను అని అన్నారు. జగన్ రెడ్డి ఏమి చేశాడో ఒక్కటి చెప్పండి. ఏదైనా ఉందా అంటే బాబాయిని చంపడం, తల్లి చెల్లిని గెంటేయడం, ఇంకో చెల్లి నా తండ్రిని చంపిన వారి పేర్లన్ని ఉన్నాయి అరెస్ట్ చేయండని కోర్టు చుట్టు తిరగడం. ఇటువంటి రక్త చరిత్ర ఉన్నవ్యక్తి దేశంలో ముఖ్యమంత్రిగా చేసిన వారి చరిత్రలో జగన్ రెడ్డి తప్పించి మరెవ్వరూ లేరు. కుటుంబాలపై మాటల దాడి చేస్తుంటారు. మా తల్లిదండ్రులపై కాకాణి గోవర్ధన్ రెడ్డి, చంద్రబాబు గారి కుటుంబంపై వల్లభనేని వంశి దూషించారు. ఇటువంటి వ్యక్తులను పార్టీలో పెట్టుకొని రాజకీయాలను, వ్యవస్థలను భ్రష్టు పట్టించిన వ్యక్తి జగన్ రెడ్డి. వెంటనే ఈ విషయంలో జగన్ రెడ్డి కలగజేసుకొని పేర్ని నాని చేత క్షమాపణలు చెప్పకపోతే వైసీపీ అనే పార్టీ తుడుచుపెట్టుకుపోతది. పద్ధతిగా ఉండి క్షమాపణలు చెప్పండి" అని డిమాండ్ చేశారు.

### కూటమి ప్రభుత్వంలో రాజకీయ కక్షలు లేవు... తప్పు చేస్తే శిక్ష తప్పదు

చట్టం తనపని తాను రాజ్యాంగబద్ధంగా చేసుకుంటూపోతుంది. ఎటువంటి రాజకీయా కక్షలు మేము చేయడం లేదు. రాజకీయ విరుధిని అరెస్ట్ చేయాలనే మనస్తత్వం ఉన్న వ్యక్తి చంద్రబాబు గారు కాదు. తప్పు చేసిన ప్రతి ఒక్కడు ఎంత స్థాయిలో ఉన్న చట్టం ముందు నించుపెడుతున్నాం. వారు శిక్ష అనుభవించడం తప్పదు. అది ప్రశన్నకుమార్ రెడ్డి అయినా, వల్లభనేని వంశి అయినా. వైసీపీ నాయకులు వారంతట వారే రొచ్చుగుంటలో దిగి ఏదిపడితే అది మాట్లాడుతూ జైలుకు పోయే పరిస్థితిని తెచ్చుకుంటున్నారు. ఒక మనిషిని నిన్ను చంపేస్తే దిక్కెవరు అనడం సెక్షన్ 307 కింద వచ్చినప్పుడు, రాత్రికి వేసేసి పగలు పరామర్శించండి అని పేర్ని నాని అన్న వ్యాఖ్యలు 307 సెక్షన్ కింద రాదా? ఇప్పుడు పేర్ని నానిని వదిలేస్తే అదే బాటలు మిగిలిన వైసీపీ నాయకులు కూడా మాట్లాడతారు" అని సోమిరెడ్డి ధ్వజమెత్తారు.

## మరణించిన హెూంగార్డు కుటుంబ సభ్యునికి నియామక పత్రం

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, జూలై 14** :విజయనగరం జిల్లా పోలీసు శాఖలో హెూం గార్డుగా పని చేసి, ఇటీవల కార్డియాక్ సమస్యల కారణంగా మరణించిన పి.శ్రీనివా సరావు కుమారుడు పి.బాలాజీని హెూంగార్డుగా నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూలై 14న అందజేసారు.

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మాట్లాడుతూ - హెూంగార్డు సంక్షేమంలో భాగంగా మరణించిన హెూంగార్డు పి.శ్రీనివాసరావు కుటుంబ సభ్యు లో ఒకరైన అతని కుమారుడు పి.బాలాజీ ని హెూంగార్డుగా నియమించామన్నారు. హెూం గార్డు కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొనేందుకు హెూంగార్డు ప్రోగు చేసిన ఒక్క రోజు డ్యూటీ అలవెన్సును రూ.3,23,050/- ల చెక్కు ఇప్ప టికే వారి కుటుంబ సభ్యులకు అందజేసామన్నా రు. హెూంగార్డుగా నియామకం తరువాత కొద్దిరోజుల శిక్షణ ఉంటుందని, శిక్షణ పూర్తయిన తరువాత క్రమశిక్షణతో పోలీసు విధులు నిర్వ హించాలని, కుటుంబానికి అండగా నిలవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సూచించారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డ్సు ఇన్చార్జ్ రిజర్వు ఇన్స్పెక్టరు ఆర్.రమేష్ కుమార్, హెూంగార్డు శ్రీనివాసరావు సతీమణి లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## అన్న క్యాంటీన్ లో ఆహారం నిత్యం వేడిగా, రుచిగా, పరిశుభ్రత కలిగి ఉండేలా చూడాలి

ఆహారం భుజించే వారిని అడిగి తెలుసుకున్న జివిఎంసి కమిషనర్.





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 14** : అన్న క్యాంటీన్ లో ఆహారాన్ని నిత్యం రుచిగా, వేడిగా ఉండేలా చూడాలని పరిశుభ్రత పాటిం చాలని అన్నా క్యాంటీన్ లో విధులు నిర్వహిస్తు న్న వారిని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. సోమవారం ఆయన 4వ జోన్ పరిధిలోని కే జి హెచ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ లో ఆహారం నిత్యం వేడిగా, రుచిగా, పరిశు భ్రత కలిగి ఉండేలా చూడాలని విధులు నిర్వహిస్తు న్న వారిని ఆదేశించారు. అన్నా క్యాంటీన్లో ఆహారం భుజించే వారిని ఆహారం రుచిగా, వేడిగా ఉందా? ఏ ఏ పని మీద వచ్చి ఎక్కడ భోజనం చేస్తున్నారని కమిషనర్ ఆరా తీయగా, హాస్పిటల్ పనిమీద వచ్చామని ఆహారం రుచి గా, వేడిగా ఉందని కమిషనర్ కు వారు సంతృ ప్తిని వ్యక్తం చేశారు. రోజుకు ఎంతమంది ఆహా రం భుజిస్తారని, ఎంతమంది ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారని కమిషనర్ సిబ్బందిని అడగ గా రోజుకు 700 మంది ఆహారం భుజిస్తారని, ఆరుగురు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నామ ని కమిషనర్ కు తెలిపారు. అన్న క్యాంటీన్ కు వివిధ పనులపైన, ఆసుపత్రి పనులపై వచ్చే వారికి అన్న క్యాంటీన్లు ఎంతో ఉపయోగపడు తున్నాయని కమిషనరు పేర్కొన్నారు. తదుపరి ఆహార టోకెన్లు జారీ నుండి ఆహారం అందించే ప్రక్రియను నిశితంగా కమిషనర్ పరిశీలించి, అన్న క్యాంటీన్లో ప్రేమతో, శ్రద్ధతో భోజనం వడ్డించాలని, పరిసరాలు పరిశుభ్రంగా మన ఇంట్లో ఉండే విధంగా ఉండాలని, వ్యర్థాలు నిర్వహణ, కాలువలలో అడ్డంకులు లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్న క్యాంటీన్లకు వచ్చేవారు ఎండలో నిరీక్షించడం గమనించిన కమిషనర్ అన్న క్యాంటీన్ కు వచ్చేవారు ఎండ, వాన నుండి రక్షణ పొందేలా అన్న క్యాంటీన్ ప్రాంగణం లో ఒక షేడ్ ను ఏర్పాటు చేయాలని, అలాగే నిత్యం అన్న క్యాంటీన్ల నిర్వహణను గమనించే చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ మల్ల య్య నాయుడును ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఉప కార్యనిర్వా హక ఇంజనీర్ వెంకటేశ్వరరావు, సహాయక ఇంజనీర్ విల్సన్, ఏపీడి పద్మావతి, గ్రేడ్-1 టి.పి.ఆర్.ఓ రజిని కుమారి తదితరులు పాల్గొన్నారు.

# వర్క్ స్టాఫ్ ఆర్డర్ పాటించని సచివాలయం 15 ప్లానింగ్ సెక్రటరీ

### కొందరు పత్రికా ప్రతినిధులు ఆదేశిస్తారు,,ఆమె పాటిస్తారు

### సచివాలయానికి సుమారు 100 మీటర్ల దూరంలో నిర్మాణం స్టాప్ వర్క్ ఆర్డర్ ఉన్న చర్యలు శూన్యం





పెన్ పవర్

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం



వర్క్ స్టాఫ్ ఆర్డర్ తో నిలిచిన పనులు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నంజూలై 14**:తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ జోన్ 2 పరిది 11వ వార్డు పార్వతీ నగర్ లో సుమారు 150 చదరపు గజాల స్థలంలో సెల్లార్ నిర్మాణం తో మూడుఅంతస్తుల భవన నిర్మాణం చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ నిర్మాణంపై 15 వ నెంబర్ సచివాలయం ప్లానింగ్ సెక్రటరీని వివరణ కోరగా భవన నిర్మాణానికి ప్లాన్ ఉన్నదని వర్క్ స్టాప్ ఆర్డర్ తో పనులు నిలుపుదల చేశామని,వర్క్ ఆర్డర్ తీసుకుని వచ్చేవరకు పనులు చేపట్టవద్దని నిర్మాణదారునికి తెలియజేసినట్లు ఆమె తెలిపారు.అంతవరకు బానే ఉంది కానీ భవన నిర్మాణ యధావిధిగా చేపడుతున్నారని ఆమె తెలిపారు.

ఈ విషయమై సచివాలయ ప్లానింగ్ సెక్రెటరీ ని వివరణ అడగగా కొందరు పత్రికా ప్రతినిధులు జరుగుతున్న పనులకు అడ్డు చెప్పవద్దని తనపై ఒత్తిడి చేస్తున్నారు పత్రికలలో వస్తున్న వార్తలకు స్పందించలేక కొందరు పత్రిక ప్రతినిధుల మాట కాదనలేక పనులకు అడ్డు చెప్పలేక పోయామని ఆమె తెలిపారు. ఇప్పటికైనా జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ రెవెన్యూ అధికారులు జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి అనధికార నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు చేపట్టాలని,ఇంటి పత్రాలను పరిశీలించి ఇంటి పత్రాలుపై వస్తున్న ఆరోపణలు పరిశీలించి చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. నిర్మాణదారునికి కొమ్ముకాస్తున్న అధికారులు, కొందరు పత్రికా ప్రతినిధులు సలహాలతో ఆగమేఘాల మీద రాత్రి పగలుపనులుచేపట్టమని

పూర్తి అయిన పనులకు వెనువెంటనే వైట్ వాష్ చేయమని,సచివాలయ సిబ్బంది అంతర్గత బదిలీలలో బిజీగా ఉన్న కారణంగా నిర్మాణ పనులు ఎవరు ఆపలేరని నిర్మాణదారునికి భరోసా ఇస్తున్నారనీ వీటన్నిటికీ భారీ మొత్తంలో చేతులు మారినట్టు ప్రజల ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు ఇంటి పత్రాలను పరిశీలించి జరుగుతున్న ఇంటి నిర్మాణాన్ని పునర్ పరిశీలించి ఇంటి నిర్మాణం పై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## పేదరికం లేని సమాజం వైపు అడుగులు



**బంగారు కుటుంబాల దత్తతకు కలెక్టర్ పిలుపు**



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 14**:రాష్ట్ర ప్రభుత్వ ఆశయాల మేరకు పేదరికం నిర్మూలన లక్ష్యంగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో పీ4 విధానం అమలుపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పేదలకు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, విద్యా, వైద్య రంగాలలోనూ సహాయం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయులు ముఖ్యంగా బంగారు కుటుంబాల విద్యార్థులను దత్తత తీసుకుని వారి అభివృద్ధికి తోడ్పాటునందించాలని సూచించారు. పీ4 సర్వేకు మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కమిటీలు సమగ్రంగా సర్వే చేసి, బంగారు కుటుంబాలను గుర్తించి ధృవీకరించాలన్నారు. పేదరిక నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలంటూ ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, కాంట్రాక్టర్లు తమ వంతు సహాయాన్ని అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వారికి పూర్తిస్థాయిలో అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. సహాయం అందించడానికి మార్గదర్శకులను కూడా గుర్తించాలని సూచించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్.ఎం.జె. అభిషేక్ గౌడ్, ఐటిడిఏ పీఓలు కె. సింహచలం, అపూర్వ భరత్, సీపీఓ పి. ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్. టి. విశ్వేశ్వరనాయుడు, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్. కుమార్, 22 మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## గల్లీలో కాదు ఢిల్లీలో అవార్డు ఏటికొప్పాక బొమ్మలకు

## అందానికి నైపుణ్యానికి పేరొందిన ఎలమంచిలి ఏటికొప్పాక లక్కబొమ్మల

### ఏటికొప్పాక బొమ్మలపై ఢిల్లీలో అవార్డు అందుకున్న కలెక్టర్ విజయ క్రిష్ణన్

కేంద్ర మంత్రి పియూష్ గోయల్, ఢిల్లీ ముఖ్య మంత్రి రేఖా గుప్తా చేతులు మీదుగా అవార్డు అందుకుంటున్న కలెక్టర్ విజయకృష్ణన్




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, జులై 14** :అందానికి నైపుణ్యానికి పేరొందిన ఎలమంచిలి ఏటికొప్పాక లక్కబొమ్మలకు సంబంధించి తమదైన ప్రత్యేకతతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. సోమవారం న్యూఢిల్లీ లోని భారత్ మండపంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన 'ఒక జిల్లా - ఒక ఉత్పత్తి ( ఓడీఓపీ)' అవార్డుల ప్రదానోత్స వంలో భాగంగా ఏటికొప్పాక లక్కబొమ్మలు ఎంపికై, జిల్లాకు అరుదైన గౌరవాన్ని తీసుకొచ్చా యి. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పీ యూష్ గోయల్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్త చేతులు మీదుగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఏటికొప్పా క లక్కబొమ్మలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయని కలెక్టర్ పేర్కొన్నారు. అవార్డుతో లక్కబొమ్మల ఖ్యాతి మరింత పెరుగుతుంద న్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత శాఖా మంత్రి సవిత, కమిషనర్ జి.రేఖారాణి, ఏపీ పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియా తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అందుకోవడంలో అందరూ సమానులేనా: ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్







**గాజువాక : పెన్ పవర్ , జూలై 14 :** ప్రభుత్వం అందిస్తున్నా అనేక సంక్షేమ పథకాలు అందుకోవడంలో అందరూ సమానులేనా.అని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ అన్నారు. గాజువాక జీవీఎంసీ జోన్-6 కార్యాలయంలో డ్వాక్రా ఆర్.పి రోసార్స్ పర్సన్ లకు టాబ్ లను పంపిణి చేసే కార్యక్రమంలో పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారిగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేసి మహిళ అభివృద్ధికి తోడ్పడిన ఏకైక నేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడని, ఇప్పుడు డ్వాక్రా సంఘాలు దేశంలోనే కాకుండా ప్రపంచం అనేక దేశాల్లో అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తాను అనేక సంక్షేమ పథకాలు అమల్లో ఆర్పీలు కీలకపాత్ర పోషిస్తున్నారని, అటువంటి ఆర్పీల పనులను మరింత సులభంగాను వేగవంతంగానే చేసేందుకు ప్రభుత్వం వారికి ట్యాప్ లను అందజేస్తుందని అన్నారు. సంక్షేమ పథకాల అమల్లో లబ్ధిదారుల ఆర్థిక స్థితిగతులను బట్టి ఆర్పిలే ఎంపిక చేయాలని కోరారు. ఆర్పిల జీతాల పెంపుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో చర్చిస్తానని అన్నారు. సంక్షేమ పథకాలు అందుకోవడంలో ప్రజలు వారి ఆర్థిక స్థితిగతులను గుర్తుచేసుకొని ప్రభుత్వ అందించే అనేక సంక్షేమ పథకాలకు దూరంగా ఉండే ప్రతి వ్యక్తి రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి ముందడుగు వేసిన వారవుతారని కోరారు.
ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధులు కన్నా డ్వాక్రా ఆర్.పి లకే ఎక్కువగా తెలుసున్నీ అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం అప్పులు చేసి సంక్షేమ పథకాలను అందచేశారని దాని వలన ప్రభుత్వం పై ప్రతి ఏడాది సుమారు రూ 80 వేల కోట్లు భారం పడేదని ప్రభుత్వాలకు ఎప్పుడు సంక్షేమంతో పాటు ఆదాయ వనరులు అవసరమని అన్నారు. కూటమి ప్రభుత్వం ఒకవైపు రాష్ట్రానికి ఆదాయ వనరులు సమాకురుస్తూ మరోవైపు సంక్షేమం, అభివృద్ధి నీ ప్రజలకు అందిస్తుందని అన్నారు. అనంతరం సుమారు 260 మంది డ్వాక్రా ఆర్ పి లకు ట్యాబ్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బి ఆర్ ఎస్ శేషాద్రి, వార్డు కార్పొరేటర్లు తిప్పల వంశీ రెడ్డి, బొండా జగన్, గంధం శ్రీను,పల్లా శ్రీను, గాజువాక టీడీపీ ఇంచార్జి ప్రసాదుల శ్రీనివాస్, టీడీపీ మహిళ నేత అనంత లక్ష్మి పెద్ద సంఖ్యలో ఆర్ పి లు, జీవీఎంసీ యూసీడి ఏపీడీఓ లు, సి ఓ సూర్యనారాయణ, ఆర్ పి లు పాలగున్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- ముఖ్య అతిథి గా టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం





**గాజువాక : పెన్ పవర్ , జూలై 14 :**మహా విశాఖ నగర పాలక సంస్థ 87వ వార్డు పరిధి వడ్లపూడి ఆర్ హెచ్ కాలనీ కణితి యాదవ్ స్ట్రీట్ లో ఓపెన్ షేడ్ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సామాజిక భవనం చుట్టూ ఉన్న వారందరూ మధ్యతరగతి కుటుంబికులని,వారు చిన్న చిన్న కార్యక్రమాలు ఈ ప్రదేశంలో చేసుకోవడానికి వీలుగా ఉంటుందని వారిని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులు చేయిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు సాగి విజయరామరాజు, మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజన్ రాజు, జాన్ రమేష్, ,చొప్పనూకరాజు కడుపుట్ల శ్రీను, బొడ్డా ప్రకాష్,దేవర తాతారావు, గోలగానా శ్రీను, లక్ష్మణ్, గోలగానా అప్పలకొండ, బొట్టా రవి, ఈశ్వరపు అప్పలరాజు,దసరదా, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 79 వ వార్డులో సుమారు రూ.2.90 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మేయర్ శంకుస్థాపన



**గాజువాక :పెన్ పవర్ , జూలై 14:**జీవీఎంసీ పరిధిలో ఉన్న ప్రతి వార్డును అంచెలంచెలు గా అభివృద్ధి చేయడం జరుగుచున్నదని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం గాజువాక జోన్ 79 వ వార్డు పరిధిలోని ప్రశాంతినగర్, అగనపూడి, గొల్లలపాలెం బరియల్ గ్రౌండ్, వేపగుంట కె .ఎస్.ఎన్.నగర్ తదితర ప్రాంతాలలో జీవీఎంసీ నిధులతో సుమారు రూ. 2.90 కోట్లతో వి ఆర్ సి సి కాలువలు బీటీ రోడ్ల నిర్మాణానికి గాజువాక శాసనసభ్యుడు , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు తో కలిసి శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖలోని ప్రతి వార్డును అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, విశాఖ నగర అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, విశాఖ నగరాన్ని అభివృద్ధిపరిచి పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దేందుకు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖ నగరం పై ప్రత్యేక దృష్టి సారించారని , ఆ దిశగా వార్డులలో ప్రజలకు అవసరమగు మౌలిక సదుపాయాలు కల్పించుట, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని మేయర్ తెలిపారు. కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు విన్నపం మేరకు వార్డులో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 2. 9 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు గాజువాక శాసనసభ్యుడు తో కలిసి శంకుస్థాపన చేస్తామన్నారు.
అనంతరం గాజువాక శాసనసభ్యుడు మాట్లాడుతూ గాజువాకను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని, జీవీఎంసీ నిధులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుచున్నవని, 79 వ వార్డులో దాదాపు 2.90 కోట్ల రూపాయలతో తారు రోడ్లు, వి ఆర్ సి సి కాలువలు నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమంమే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు అనునిత్యం విశాఖ నగరంలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొండా జగన్నాథం, ఇల్లపు వరలక్ష్మి, జీవీఎంసీ 6వ జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్. శేషాద్రి, జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు ఎమ్.ఆర్.ఎస్ అప్పారావు, సహాయక ఇంజనీరు కేదార్ నాథ్, పలువురు తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీ.ఎం. ఫసల్ భీమా యోజన పోస్టర్ ఆవిష్కరణ

- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం,జూలై 14 :**రైతులకు వివిధ ఆర్థిక ప్రయోజనాలను కల్పిస్తూ రూపొందిన ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజ న పి ఎం ఎఫ్ బి వై పథకానికి సంబంధించిన పోస్టర్నుజేసీ కె. మయూర్ అశోక్, డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్, డీఏవో అప్పలస్వామి లతో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా ఆవిష్కరించారు. గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా ఆగస్టు 15 లోగా వరి పం డించే రైతులు, కౌలు రైతులు నమోదు చేయిం చుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి అప్పల స్వామి ఈ సందర్భంగా తెలిపారు. హెక్టారుకు రూ.1050, ఎకరాకి రూ.420 రైతులు చెల్లించా ల్సి ఉంటుందని స్పష్టం చేశారు. వ్యవసాయ రుణం తీసుకున్న రైతులకు "ఫ్యూచర్ జనరల్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ" వారికి ప్రీమియం చెల్లిస్తున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ పథకంలో చేరటం ద్వారా పంటకు బీమా పొందవచ్చుని.. రైతులు, కౌలు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఆర్వి నగర్ నుంచి పాలగడ్డ వరకు రోడ్డుపనులు తక్షణమే ప్రారంభించాలి



- జిల్లా కలెక్టరుకు వినతిపత్రం
- మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 14:**అంతర్రాష్ట్ర రహదారి అయిన ఆర్వి నగర్ (గూడెం కొత్త వీధి మండలం) నుండి పాలగడ్డ వరకు రోడ్డుపనులు తక్షణమే ప్రారంభించాలని మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు డిమాండ్ చేశారు.అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్కు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ ఆయన లేఖ రాశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఎన్నో సంవత్సరాలుగా ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించబడుతున్న ఈ రహదారి పనులు ఇప్పటికీ ప్రారంభించకపోవడం బాధాకరం," అని పేర్కొన్నారు. నాలుగు రాష్ట్రాల మధ్య ప్రయాణానికి, ముఖ్యంగా భద్రాచలం వంటి పవిత్రక్షేత్రానికి చేరుకోవడంలో ఈ మార్గం ప్రధాన పాత్ర పోషిస్తున్నదని తెలిపారు.ఇది ఒక వైపు సీలేరు, డొంకరాయి, మోతుగూడెం వంటి జలవిద్యుత్ కేంద్రాలు ఉన్న ప్రాంతంగా, రాష్ట్రానికి కీలకంగా నిలుస్తోంది. అలాంటి ప్రదేశంలో రహదారి సదుపాయం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. గతంలో బస్ సర్వీసులు అందుబాటులో ఉండగా, రోడ్డుల దుస్థితి కారణంగా అవన్నీ రద్దు కావాల్సి వచ్చిందని తెలిపారు.ప్రజలు ఈ మార్గంలో ప్రయాణించాలంటే నరకయాతన అనుభవించాల్సి వస్తోందని, ఇది ఇక సహించలేనిదని ఆయన పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్డుపనులు ప్రారంభించకపోతే, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా తదుపరి కార్యాచరణను చేపడతామని ఆయన తెలిపారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్లు వ్యతిరేకిద్దాం - సి.పి.ఐ






**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూలై 14 :**స్మార్ట్ మీటర్లు బిగించడం కోసం గత వైసీపీ ప్రభుత్వం ఆధానీ కంపెనీతో చేసుకున్న ఒప్పం దం వలన రాష్ట్ర ప్రజలపై 25 సంవత్సరాల పాటు ఒక లక్షా పదివేల కోట్లు రూపాయలు భారం పడిందని కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే ఆ ఒప్పందం రద్దు చేస్తామని, ట్రూఅప్ చార్జీలు పేరుతో ప్రజలపై మోపుతున్న విద్యుత్ భారాలు రద్దు చేస్తామని ఎన్నికల ముందు హామీలు గుప్పించిన కూటమి తీరా అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయినప్పటి కీ ఇచ్చిన హామీలు అమలు చెయ్యాకపోగా గడిచిన ఏడాది కాలంలో ప్రజలపై 15 వేల 485 కోట్లు రూపాయలు అదనంగా బారాలు మోప డం సరికాదని సిపిఐ విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యుడు మరుపిళ్ల పైడిరాజు తెలిపారు.
సోమవారం జీవీఎంసీ 7 వ వార్డు పరిధిలో కళానగర్ తదితర ప్రాంతాల్లో పార్టీ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు నాయుడు విద్యుత్ చార్జీల పెంపుదలను తీవ్రంగా వ్యతి రేకించారని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకో వాలని, అవసరమైతే పగలగొట్టాలని సూచిం చారని గుర్తుచేశారు. స్మార్ట్ మీటర్లు పెట్టడాన్ని రద్దు చెయ్యాలని కోరారు.ఈ ప్రచారంలో ఏరియా పార్టీ కార్యదర్శి వి సత్యనారాయణ, ఎం ఎస్ పాత్రుడు, ఎన్ త్రినాథ్, పి రమణ, డి కైలాష్ తదితరులు పాల్గొన్నారు.టిడ్కో గృహల కు మౌలిక వసతులు కల్పించాలి సిపిఐ
బక్కనపాలెం, కొమ్మాది గ్రామాల్లో నిర్మించిన టిడ్కో గృహాలలో త్వరితగతిన మౌలిక సదుపాయాలు పూర్తి చెయ్యాలని విజ్ఞప్తి చేస్తూ సిపిఐ సోమవారం జీవీఎంసి జోనల్ కమిషనర్ గారికి వినతిపత్రం అందజేసింది. పార్టీ ఏరియా కార్యదర్శి వి సత్యనారాయణ మాట్లాడుతూ విశాఖపట్నం రూరల్ మండలం బక్కనపాలెంలో 384, కొమ్మాదిలో 336 టిడ్కో గృహాలు 90 శాతం పనులు పూర్తి చేసి, కేవలం 10 శాతం ఉన్న విద్యుత్, మంచినీరు, యుజిడి ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి లబ్దిదారులకు సహాయ సహకారాలు అందించవలసినదిగా వినతిపత్రంలో కోరారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చెయ్యడానికి సంబదించిన అధికారులకు ఆదేశాలు ఇచ్చి పనులు పూర్తి చేస్తామని జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి తెలిపారు.

## ప్రతి ఇంటింటికి వెళ్లి వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నా

ప్రభుత్వ విప్ గణబాబు తనయులు మౌర్యసింహ

**ములగాడ, పెన్ పవర్, జూలై 14 :** జీవీఎంసీ పరిధి పశ్చిమ నియోజక వర్గం 62 వ వార్డు ప్రకాష్ నగర్, ప్రకాష్ కాలనీ, గైరమ్మ గుడి, అచ్చి నాయుడు లోవ కర్మెల్ చర్చి వరకు వార్డు అధ్యక్షుడు మజ్జి మాలి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ,సుపరిపా లనలో తొలి అడుగు అనే కార్యక్రమంలో పాల్గొ న్న మన శాసనసభ సభ్యులు ప్రభుత్వవిప్ గణబాబు తనయులు మౌర్యసింహ ఈ కార్య క్రమంలో ప్రతి ఇంటింటికి వెళ్లి వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ,మౌర్య సింహలి ప్రసంగిస్తూ ,వచ్చే నెల అనగా ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పించినట్లు, అలాగే టిక్కో హౌసెస్ పట్టాలను కూడా అతి త్వరలోనే అందచేస్తామని చెప్పడం జరిగింది.
ఈ కార్యక్రమంలో, వార్డ్ ప్రధాన కార్యదర్శి ము రుపిల్లి కామరాజు తెలుగుదేశం పార్టీ నాయ కులు పాల్గొన్నారు,అత్యధిక సంఖ్యలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొ న్నారు.



## మర్రిపాలెం మహిళల డిగ్రీ కళాశాలలో మొక్కల పంపిణీ కార్యక్రమం

అటవీ శాఖ ఆధ్వర్యంలో గిరిజన రైతులకు 50000 మొక్కల పంపిణీ





**స్టాప్ రిపోర్టర్,కొయ్యూరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 14:** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద డౌనూరు సెక్షన్ పరిధిలో నర్సరీలో పెంచిన సుమారు 50,000 మొక్కలను గిరిజన రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా అటవీ శాఖ సిబ్బంది మాట్లాడుతూ, నర్సరీలో జాఫ్రా, నీలగిరి, సరుగుడు, గన్నేరు, జామ, మునగ, బొప్పాయ, సీతాఫలం తదితర వివిధ రకాల మొక్కలు పెంచినట్లు తెలిపారు. మొక్కలు పొందిన రైతులు తమ భూమి పట్టా, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ వంటి వివరాలు ఇచ్చి మొక్కలను లబ్ధిదారులు తీసుకొని వెళ్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జి. అనిల్ కుమార్,ఎఫ్.బి.ఓ లు పి.వరహాల బాబు,వినోద్ కుమార్, అలాగే నర్సరీ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు అటవీ శాఖ వారు చేసిన కృషికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## షెడ్యూల్ ప్రాంతానికి ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలి.



**గుమ్మలక్ష్మీపురం జులై 14. పెన్ పవర్.** పార్వతీపురం మన్యం జిల్లా ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ (ఏజెఏసి)మరియు గిరిజన డీఎస్సీ అభ్యర్థులు.
మెగా డీఎస్సీలో ప్రకటించిన ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయ పోస్టులను స్థానిక ఎస్టీ అభ్యర్థులతో భర్తీ చేయాలి.షెడ్యూల్ ప్రాంతాల ఉద్యోగ నియామకల చట్టం చేయాలి,షెడ్యూల్ ప్రాంతానికి ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వాలని.డిమాండ్ చేసారు. ఈ మూడు అంశాల్ని,పరిష్కరిస్తారని కోరుచున్నామని ఏజెఏసి నాయకులు అన్నారు.
పార్వతిపురం కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజేసి జాయింట్ కలెక్టర్ వారికి వినతిపత్రం అందించారు.
ఈ కార్యక్రమంలో ట్రైబల్ రైట్స్ ఫోరం(టిఆర్ఎస్) రాష్ట్ర అధ్యక్షులు రోబ్బా లోవరాజు,
ఆదివాసి జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ ఇంటికుప్పల రామకృష్ణారావు,దుక్కసీతారాం,ఆరిక చంద్రశేఖర్,తిరుపతి.
ఆదివాసి నిరుద్యోగ అభ్యర్థులు పండు,అనిల్, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమానికి శ్రీకారం చుట్టిన తొలి రాజకీయ పార్టీ టీడీపీ





- పెన్షన్లు.తల్లికి వందనం వంటి పథకాలను గతం కంటే ఎక్కువమంది లబ్ధిదారులకు
- భీమిలి ఎమ్మెల్యే గంటా

**బిమిలి, పెన్ పవర్, జూలై 14 :** పేదల సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన తొలి రాజకీయ పార్టీ టీడీపీ అని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవా రం ఆనందపురం మండలం పాలవలస గ్రామం లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న ఎన్టీ ఆర్ సంక్షేమ కార్యక్రమాల అమలు చేసి.. పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయా రన్నారు. వైసీపీ ఓడిపోతే సంక్షేమ కార్యక్రమాలు నిలిచిపో యాయని తప్పుడు ప్రచారం చేశారని, అంతకంటే మెరుగ్గా కూటమి ప్రభుత్వం సంక్షే మాన్ని అందిస్తోందని చెప్పారు. పెన్షన్లు.తల్లికి వందనం వంటి పథకాలను గతం కంటే ఎక్కు వమంది లబ్ధిదారులకు ఇస్తున్నామని గుర్తు చేశారు. ఎన్నికల్లో చెప్పినట్టు అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటలింగ్ యాక్టు రద్దు చేశా మని, మెగా డీఎస్సీ ప్రకటించామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ పథకాలను ఆగస్టు 15 నుంచి అమలు చేయనున్నట్టు తెలియజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, నిమ్మల అప్పలరాజు, శేఖర్, కర్రి శ్రీనివాస్, పాండ్రంగి అప్పలరాజు, కాకర్లపూడి శ్రీకాంత్ రాజు తదిత రులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రభుత్వ విప్.





**గుమ్మలక్ష్మీపురం జూలై 14. పెన్ పవర్.** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు కురుపాం నియోజకవర్గం, జియ్యమ్మవలస మండలం, అలమండ గ్రామ పంచాయతీలో చినతోలుమండగూడ, నీలకంఠాపురం గ్రామాల్లో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు జోగి భుజంగరావు అధ్యక్షతన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ %c% కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి తోయక జగదీశ్వరి పాల్గొన్నారు.కూటమి శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి గౌరవ శ్రీ దత్తి లక్ష్మణరావు.అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గౌరవ శ్రీ దొంకాడ రామకృష్ణ.ఎంపీపీ గౌరవ శ్రీ బొంగు సురేష్.టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు,పల్ల రాంబాబు.ఒట్టిగెడ్డ ప్రాజెక్టు చైర్మన్ యం,సత్యం.కురుపాం నియోజకవర్గ కాపు సాధికార సమితి అధ్యక్షులు.లంక గోపాలం.కురుపాం నియోజకవర్గ రైతు అధ్యక్షులు గురాన శ్రీరామ్మూర్తినాయుడ,మండల ప్రధాన కార్యదర్శి మండల రమాశంకర్,వైస్ ఎంపీపీ బిడ్డిక నరేష్ క్లస్టర్ ఇంచార్జి గుల్ల దాలి నాయుడు.యలకల రాంబాబు,టీడీపీ సీనియర్ నాయకులు దాసరి రామారావునాయుడు బి.జె.పురం పి.ఏ.సి.ఎస్.అధ్యక్షులు సోములు మాస్టారు,మజ్జి చంద్రమౌళి గజపతి.పూడి సీతారాం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈయక మన్మథరావు మరియు టీడీపీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, జూలై 14 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## 22న వాయిదా పడ్డ సర్వసభ్య సమావేశం

- ముంచంగిపుట్టు మండల అభివృద్ధి అధికారి వి సత్యనారాయణమూర్తి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 15.** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 17వ తేదీన నిర్వహించవలసిన సర్వసభ్య సమావేశం ఈనెల 22వ తేదీన మంగళవారం వాయిదా పడిందని మండల అభివృద్ధి అధికారి వి సత్యనారాయణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్రకు, మండల పరిషత్ అధ్యక్షురాలు అరిసెల సీతమ్మకు పెందుర్తిలోని జిల్లా ట్రైనింగ్ సెంటర్ వద్ద పీ4 సర్వేపై శిక్షణ తరగతులు ఉన్నందున 17వ తారీకు జరుగు సర్వసభ్య సమావేశం 22వ తేదీన వాయిదా వేశామన్నారు. ఈ విషయాన్ని ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

# పాడేరు ఐటీడీఏలో ఆదివాసి నిరుద్యోగుల మహా ధర్నా



మెగా డీఎస్సీ పోస్టులు స్థానిక ఎస్టీలకే ఇవ్వాలన్న డిమాండ్



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూలై 14:** ఆదివాసులకు ఇచ్చిన హామీల మేరకు 2025 మెగా డీఎస్సీలో ప్రకటించిన ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయ పోస్టులను స్థానిక ఎస్టీ అభ్యర్థులతో భర్తీ చేయాలని కోరుతూ, పాడేరు ఐటీడీఏ వద్ద సోమవారం మహా ధర్నా జరిగింది. ఈ ధర్నాలో భారీ సంఖ్యలో ఆదివాసి నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసి నిరుద్యోగుల ఎంప్లాయిస్ అసోసియేషన్ తరఫున నాయకులు మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయ నియామకాలపై సుప్రీంకోర్టు కొట్టివేసిన జీవో నెంబర్ 3 వల్ల ఏర్పడిన అస్పష్టతకు ముగింపు పలికేందుకు ప్రభుత్వం వెంటనే షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టాన్ని రూపొందించి, ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా ఆదివాసులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2024లో అరకులోయలో జరిగిన ఎన్నికల సభలో, అలాగే విజయవాడలో జరిగిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ సభలో జీవో 3ను పునరుద్ధరించనున్నట్లు హామీ ఇచ్చిన సంగతి గుర్తు చేశారు. ప్రభుత్వాన్ని తమ హామీ నిలబెట్టుకోవాలని, ఈ డీఎస్సీలో ఏజెన్సీ పోస్టులను స్థానిక ఎస్టీలకే కేటాయించాల్సిన అవసరం ఉందని నిరుద్యోగులు పేర్కొన్నారు.ఈ మహా ధర్నాలో రామారావుదొర (ఏపీజేఏసీ జిల్లా కన్వీనర్), సుర్ల అప్పారావు (బిఎస్పి జిల్లా అధ్యక్షులు), గిరిజన విద్యార్థి సంఘం నాయకులు బద్నాని చంటి, మణుగూరు బాబ్జి, వర కిషోర్ కిలాసాని, మాధవ్ బూడిదే, కొర్ర మాధవ్, బోయిని అనిల్, అంగనాయని ఆనంద్ (ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు) తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ఆదివాసి నిరుద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు నారాయణరాజు, శ్రీను, సురేష్, రామకృష్ణ, శంకర్, రాజారావు, కొర్ర కుమార స్వామి మూర్తి, మౌనిక, భవాని, చిట్టమ్మ, శ్రావణి, సప్పి వాసు,రామ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు అందించే సంక్షేమ,మౌలిక సదుపాయా లపై ప్రత్యేక దృష్టి



జీవీఎంసీ విభాగాధిపతులతో కమిషనర్ సమీక్ష



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 14 :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై,ప్రజలకు అందించే సంక్షేమ కార్యక్రమాలు ,మౌలిక సదు పాయాలపై ప్రత్యేక దృష్టి సారించి జీవీఎంసీ సుపరిపాలనకు విభాగాధిపతులు కృషి చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఉన్నతాధికారులను ఆదేశించా రు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లోని ఆయన చాంబర్లో జీవీఎంసీ అన్ని విభాగా ధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జీవీ ఎంసీలో గల వివిధ శాఖల మధ్య సమన్వయం తో కలిసి పనిచేయాలని, పెండింగ్ సమస్యలు ఏమైనా ఉంటే చర్చించుకుని త్వరగా పనులు జరిగేటట్టు చూడాలని ఆదేశించారు. ఇంజనీరిం గ్ శాఖ, టౌన్ ప్లానింగ్ శాఖ సమన్వయంతో పని చేసుకుంటూ రహదారుల విస్తరణలో గాని టీ.డి.ఆర్ లు ఇచ్చేటప్పుడు గాని ఉమ్మడిగా క్షేత్ర పరిశీలన చేసి తక్కువ సమయంలో నిర్ణయాలు తీసుకోవాలని చెప్పారు.ప్రజా ఆరోగ్య విభాగ ము ,ఇంజనీరింగ్ విభాగం సంయుక్తంగా సమ న్వయంతో పనిచేసుకుంటూ గెడ్డల పూడికలు తొలగింపు,వస్తు పరికరాల కొనుగోలు విషయం లో సత్వర ఫలితాలు రాబట్టాలని కమిషనర్ సూచించారు.రెవెన్యూ విభాగము, ఇంజనీరింగ్ విభాగము – కళ్యాణ మండపాలు, సంతలు, ఆట స్థలాలు, షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్వహణ పనులు చేపట్టుటపై ప్రస్తుతం నిర్వహిస్తున్న గుత్తేదారులతో సంప్రదించి వారిని సమన్వయప రచుకొని పనులు ఖర్చులలో వారిని భాగస్వా మిని చేయాలని తెలిపారు. కొత్త పనులు , నిర్వహణ పనులలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించాలని 25 శాతం నుండి 75 శాతం గా ప్రజలు భాగస్వామ్యం ఉండేటట్లు కార్యచరణ చేపట్టాలని ఆదేశించారు.పారిశుద్ధ్య నిర్వహణ, నీటి సరఫరా, పచ్చదనం-పార్కుల నిర్వహణ : ఇవి తన ప్రాధాన్యాలని, వీటిపైన ప్రత్యేకంగా వి శేషమైన కృషి జరగాలని కమిషనర్ అధికా రులకు తెలియజేశారు.రేపటినుండి శాఖల వారి సమీక్షలు నిర్వహిస్తామని ప్రతి శనివారం సిబ్బం ది పనితీరును స్వయంగా సమీక్షిస్తామని కమి షనర్ తెలిపారు. ఈ సమీక్షలో అదనపు కమిష నర్లు డివి రమణమూర్తి, ఎస్ ఎస్ వర్మ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్, ప్రధాన ఇంజనీర్ పల్లమ రాజు, సిసిపి ఏ. ప్రభాక ర్ రావు, వ్యయ పరిశీలకులు సి. వాసుదేవరెడ్డి, యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ పీఎం సత్యవేణి, డిప్యూ టీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం దామోదర్ రావు, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎస్. శ్రీనివాసరా వు. సిపిలు మీనా కుమారి, ధనుంజయ రెడ్డి, అందరు పర్యవేక్షక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ ఎన్ని పార్కులు ఆక్రమణకు గురయ్యా యని,

- ఎన్ని పార్కులు ఖాళీ స్థలాలు ఉన్నాయని వాటి వివరాలు ఇవ్వాలని
- నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 14 :** జీవీఎంసీ పార్కుల వివరాలు తెలియ పరచాల ని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. సోమవా రం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జీవీఎంసీలో అన్ని జోన్ల లో ఎన్ని పార్కులు, ఖాళీ స్థలాలు ఉన్నా యని వాటి వివరాలు ఇవ్వాలని పట్టణ ప్రణా ళిక అధికారులను ఆదేశించారు. ఎన్ని పార్కు లు ఆక్రమణకు గురయ్యాయని, ఎన్ని పార్కులు కోర్టు కేసులలో ఉన్నాయో పూర్తి వివరాలు మూ డు రోజుల్లో అందించాలని ఆదేశించారు. అన్యా క్రాంతంలో ఉన్న పార్కులు, ఖాళీ స్థలాలు వివ రాలు తనకు తెలుసునని, వాటికి మీరు అంది ంచే వివరాలకు సరిపోతన లేదని పూర్తిస్థాయి లో క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక అందించా లని పట్టణ ప్రణాళిక విభాగాధిపతులను ఆదేశించారు.
ఈ సమీక్ష సమావేశంలో చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకర రావు, డిసి(ఆర్) ఎస్.శ్రీనివాసరావు, సిటీ ప్లానర్లు మీనా కుమారి, ధనుంజయ రెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్లు హరిదాస్, రామ్మోహన్, జీవీఎంసీ రెవెన్యూ ఆఫీసర్లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, ఇతర పట్టణ ప్రణాళిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్ పబ్లిక్ గ్రీవెన్స్ కి 11 ఫిర్యాదులు



**వేపగుంట, పెన్ పవర్, జూలై 14 :** జీవీఎంసీ, జోన్ 8, (పబ్లిక్ గ్రీవెన్స్) ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 11 ఫిర్యాదులు వచ్చాయి. జోనల్ కమిషనర్ కె హేమావతి ఆదేశాలు మేరకు గ్రీవెన్స్ ఫిర్యాదులు నిర్ధీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించారు. నేటి ఫిర్యాదుల్లో ప్రధానంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి 5, ఈఈకి 2, వాటర్ సప్లై ఏఈకి 1, ఏ ఎమ్ హెచ్ ఓకి 2, యు జి డి కి 1 వచ్చాయి. ఫిర్యాదులను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమస్యలపై సానుకూలంగా స్పందించి, సత్వర న్యాయం అందించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు రేషన్ సక్రమంగా అందాలి

● ముంచంగిపుట్టు జనసేన మండల అధ్యక్షుడు ఆర్ శ్రావణ్ కుమార్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 15.** మండలంలో గల అన్ని రేషన్ డిపోలలో ప్రజలకు సక్రమంగా రేషన్ నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని జనసేన మండల అధ్యక్షుడు ఆర్ శ్రావణ్ కుమార్ ముంచంగిపుట్టు జీసీసీ మేనేజర్ కు, జిసిసి సూపరిండెంట్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ.. మండలంలో గల అన్ని రేషన్ డిపోలలో ప్రజలకు రేషన్ అదేవిధంగా చూడాలని, నిత్యవసర సరుకులు అందించుటలో సేల్స్ మాన్ లు బాధ్యత వహించాలన్నారు. 60 సంవత్సరాల పైబడిన వారికి ఇంటి వద్దనే రేషన్ అందే విధంగా చూడాలని, సకలంలో నిత్యవసర సరుకులు అర్హులైన ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ విషయం మండల జీసీసీ సూపరిండెంట్ కు, జీసిసి మేనేజర్ దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ పంపిణీ కార్యక్రమంలో కొంతమంది వైసీపీ కార్యకర్తలు రేషన్ సరిగా అందడం లేదని అసత్యాలు చెప్పి కూటమి ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, నిజ నిజాలు తెలుసుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముంచంగిపుట్టు జనసేన మండల ఉపాధ్యక్షుడు ఎం సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి జి సతీష్ కుమార్, నాయకులు పి మురళి, కే హరి బందు తదితరులు పాల్గొన్నారు.

## ఒడిస్సా నుండి విశాఖకు రెండు కారుల్లో గంజాయి రవాణా

● 230 కిలోల గంజాయితో ఇద్దరు నిందితులను అరెస్టు
● గంజాయి వ్యాపారాలు ఆస్తులను ఫ్రీజ్ చేస్తామని హెచ్చరించిన
● విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, జూలై 14 :** విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం, మానాపురం గ్రామ రైల్వే గేటు సమీపంలో పెద్ద మానాపురం పోలీసులు మరియు ఈగల్ బృం దంకు వచ్చిన ఖచ్చితమైన సమాచారంతో వాహన తనిఖీలు చేపట్టి, రెండు కారుల్లో ఒడి స్సా రాష్ట్రం పొట్టంగి నుండి విశాఖపట్నం తరలిస్తున్న 230కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన ట్లు, పరారీ అయిన మరో ముగ్గురు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లుగా జిల్లా పోలీసు కార్యాలయంలో జూలై 14న నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వివరాలను వెల్లడించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్ మాట్లాడుతూ - జూలై 13న పెద మానాపురం మరియు ఈగల్ పోలీసులకు వచ్చిన ఖచ్చితమైన సమాచారం మేరకు పెద మానాపురం రైల్వే గేటు వద్ద ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టగా, సాలూరు వైపు నుండి వస్తున్న మారుతి ఆల్టో ఒఆర్ 02 ఎజె 7206, మారుతి 800 ఒక 19బి 4554 కార్లలో వస్తున్న ఐదుగురు వ్యక్తులు పోలీసులను చూచి, కార్లను విడిచి పారిపోయేందుకు ప్రయత్నించారన్నారు. పోలీసులు వారిని వెంబడించి (ఎ-1) కోరాపుట్ జిల్లా పొట్టంగి మండలం పదం పంచాయతీ జంగరాద గ్రామానికి చెందిన ఘాసిరాం హంతల్ (24 సం.లు) (ఎ-2) కోరాపుట్ జిల్లా సిమిగూడ మండలం దబాయిగూడ సంచాయతీ, ఝులియగూడ గ్రామానికి చెందిన కరన్ ఖిలో (24సం.లు) అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారన్నారు. వీరిని విచారణ చేయగా పరారైన ముగ్గురు వ్యక్తులు (ఎ-3) సురేష్ అదకాబీయా (ఎ-4) ఖనిలతి (ఎ-5) జున్నేష్ గా గుర్తించామని, వీరిలో సురేష్ క్రియాశీలకమైన నిందితుడు అని అన్నారు. పరారైన ముగ్గురిని అరెస్టు చేసేందుకు గాలింపు చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పీ తెలిపారు. అదుపులోకి తీసుకున్న ఇద్దరు నిందలను ఖరెస్టు చేసి, రెండు కార్లును, 44 ప్యాకెట్లులో ఉన్న 230కిలోల గంజాయి, రూ.700/-ల నగదు, మూడు మొబైల్ ఫోన్లను సీజ్ చేసామన్నారు. ఎ-1 ఘాసిరాం హంతల్ పై 7 బైకులను చోరీ కేసులు ఉన్నాయన్నారు. ఎ-2 కరన్ ఖిలో ఓఆర్ 19బి 4554 మారుతి 800 కారును గంజాయి తరలించేందుకు ఎంగేజ్ చేసారన్నారు. నిందితులు గంజాయిని ఒడిస్సా రాష్ట్రం పొట్టంగి ప్రాంతంలో రెండు కార్లలో గంజాయి లోడు చేసుకుని, విశాఖపట్నం తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడినట్లుగా విచారణలో వెల్లడించారన్నారు. పరారీలో ఉన్న ముగ్గురు నిందితులను త్వరలో పట్టుకుంటా మని, వారిని పట్టుకొనేందుకు గాలింపు చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.గంజాయి అక్రమ రవాణాను తీవ్రంగా పరిగణిస్తున్నామని, కారకులైన వారిని కేసుల్లో నిందితులుగా చేర్చుతున్నామన్నారు. గంజాయి వ్యాపారంతో ఆస్తులను ఇక్రమంగా కూడబెడితే వారి ఆస్తులను ఫ్రీజ్ చేస్తామని జిల్లా ఎస్పీ హె చ్చరించారు. ఈ తరహా నేరాల్తో అక్రమంగా ఆస్తులు కూడబెట్టిన ముగ్గురి వ్యక్తులకు చెంది న సుమారు రూ.5 కోట్ల విలువైన ఆస్తులను ఇప్పటికే ఫ్రీజ్ చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసిన బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యారెడ్డి, గజపతినగరం సిఐ జి.ఎ.వి.రమణ, మానాపు రం ఎస్ఐ ఆర్.జయంతి మరియు ఇతర పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు. కానిస్టేబుళ్ళు కే.అప్పన్న, కే.శంకర్, హెచ్ జి కే.అప్పల స్వామి లను జిల్లా ఎస్పీ అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రధానం చేసారు.

# భారత్‌ను సముద్రరంగంలో ప్రపంచంలో అగ్రగామిగా తీర్చిదిద్దే దిశగా






● పోర్ట్ ఆధారిత పారిశ్రామికీకరణ, డిజిటల్ ఇంటిగ్రేషన్, నౌకాశ్రయ నైపుణ్య
● విశాఖలో ఘనంగా రెండవ బిమ్స్ టెక్ 2025 సదస్సు
● కేంద్ర పోర్టులు నౌకా మరియు జలరవాణా శాఖా మంత్రి శర్బానంద సోనోవాల్

**స్టాఫ్ రిపోర్టర్ ,పెన్ పవర్, విశాఖపట్నం, జూలై 14 :** రెండవ బిమ్స్ టెక్ 2025 సదస్సులు కేంద్ర పోర్టులు నౌకా మరియు జలరవాణా శాఖా మంత్రి శర్బానంద సోనోవాల్ ఘనంగా ప్రారం భించారు. విశాఖలో రెండు రోజులు పాటు జరగనున్న సదస్సుకు బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, మయన్మార్, శ్రీలంక, థాయ్‌లాండ్ మరియు ఆతిథ్య భారత్ నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సందర్భంగా డా. ఎం. అంగ ముత్తు, చైర్మన్, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ, కేంద్ర మంత్రివర్గ సభ్యులు, పోర్ట మెంటు సభ్య లు, బి ఐ ఎం ఎస్ టి ఈ సి సెక్రటరీ జనరల్, మంత్రిత్వ శాఖ కార్యదర్శులు, బిమ్స్‌టెక్ సభ్య దేశాల నుండి వచ్చిన అతిథులకు హృదయపూ ర్వకంగా స్వాగతం తెలిపారు. విశాఖపట్నం యొక్క వ్యూహాత్మక సముద్ర ప్రాముఖ్యతను వివరించి, పోర్ట్ ఆధారిత పారిశ్రామికీకరణ, డిజిటల్ ఇంటిగ్రేషన్, నౌకాశ్రయ నైపుణ్య అభి వృద్ధిలో భాగస్వామ్యం అవసరమని పిలుపు నిచ్చారు. విశాఖపట్నం నౌకాశ్రయ నైపుణ్య కేంద్రంగా ఎదగాలని పేర్కొన్నారు కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి విజన్ 2030 %ు 2047 దిశగా భారత్‌ను సముద్రరంగంలో ప్రపంచంలో అగ్రగామిగా తీర్చిదిద్దే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నా యని తెలిపారు. బి ఐ ఎం ఎస్ టి ఈ సి దేశాల మధ్య సహకారంతో, మారిటైమ్ ట్రాన్స్‌పోర్ట్, పి పి పి ఆధారిత పోర్ట్ ఇన్‌ఫ్రా, క్రూయిజ్ టూరిజం, కోస్ట్ ఎకనామిక్ జోన్‌లు వంటి కార్యక్రమాలు వేగంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. అలాగే, మారిటైం ట్రాన్స్ పోర్టు అగ్రిమెంట్ ను త్వరలో అమలు చేయాలని పేర్కొన్నారు. "మనమంతా కలిసికట్టుగా, అనుసంధానమైన, స్థిరమైన మరియు శ్రేయస్సు కలిగినటి బి ఐ ఎం ఎస్ టి ఈ సి సముద్ర భవిష్యత్తు వైపు సాగు దాం," అని ఆయన పిలుపునిచ్చారు. బిమ్స్ టెక్ ద్వారా దక్షిణ మరియు ఆగ్నేయ ఆసియాల మధ్య అనుసంధానం పెరుగుతుం దని, మరియు గ్లోబల్ సప్లై చెయిన్‌లను పునర్నిర్మించేందుకు ఇది గొప్ప అవకాశం అని కేంద్ర సహాయ మంత్రి శంతను ఠాకూర్ వెల్లడిం చారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు నాయకత్వంలో పోర్ట్ ఆధారిత అభివృద్ధి వేగంగా జరుగుతుందని విశాఖ పార్ల మెంట్ సభ్యులు ఎం భరత్ తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో నాలుగు కొత్త పోర్టుల అభివృద్ధి జరుగుతుందని, ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్ట్ ఉండేలా లక్ష్యంగా ఉన్నట్లు చెప్పారు. బిమ్స్ టెక్ విజన్ 2030 పై బిమ్స్‌టెక్ సెక్రటరీ జనరల్ శ్రీ ఇంద్ర మణి పాండే ప్రసంగించారు. 267 ప్రాజెక్టులు బి ఐ ఎం ఎస్ టి ఈ సి. ట్రాన్స్‌పోర్ట్ కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్‌లో అమలు లో ఉన్నట్లు తెలిపారు. విశాఖపట్నంలో బిమ్స్టెక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైం ట్రాన్స్ పోర్టు ఏర్పాటు చేయాలని ప్రతిపాదిం చారు. రియల్ టైమ్ కార్గో ట్రాకింగ్ మరియు గ్రీన్ పోర్ట్ చొరవలు గురించి వివరించారు.మౌలిక వసతుల లోటు, లాజిస్టిక్స్ , సముద్ర మార్గాల వినియోగం వంటి సవాళ్లను అధిగ మించాల్సిన అవసరం ఉందని తెలిపారు. వన్ నేషన్ వన్ పోర్ట్ ప్రాసెస్ ద్వారా ప్రామాణీ కరణ, బి ఐ ఎం ఎస్ టి ఈ నైపుణ్య ధృవీకరణ వ్యవస్థ, కోస్టల్ షిప్పింగ్, క్రూయిజ్ టూరిజం వృద్ధికి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని షిప్పింగ్ కార్యద ర్శి టికె రామచంద్రన్ వెల్లడించారు.తన పర్యటన లో భాగంగా కేంద్ర మంత్రి శర్బానంద సోనోవాల్ పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశా రు. కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ గారు శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులు: పోర్ట్ ఏరియాలో వీ-రాంప్ నిర్మాణం - 33.49 కోట్లు, ఫిషింగ్ హార్బర్‌లో ఫింగర్ జెట్టీ మరియు విఫ్ నిర్మాణం 32.61 కోట్లు, ఓ ఎస్ టి.వద్ద రెండు అదన పు బ్రీస్టింగ్ డాల్ఫిన్ల నిర్మాణం -20.87 కోట్లు క్రూయిజ్ టెర్మినల్ సమీపంలో ప్రజా ప్రొమెనేడ్ అభివృద్ధి -15.90 కోట్లు అంబేద్కర్ శతాబ్ది ఫ్లైఓవర్ నుండి ఎల్-17 కారిడార్ వరకు అద నపు రాంప్ - 8.31 కోట్లు పోర్ట్ ప్రాంతంలో 15 ప్రదేశాల్లో ప్రజల కోసం శౌచాలయాల నిర్మాణం 5.50 కోట్లు ప్రారంభించబడిన ప్రాజెక్టులు, నూతన ఆయిల్ రిఫైనరీ బెర్త్-2 ప్రారంభం 42.00 కోట్లు, ఓ ఎస్ టి టి.బెర్త్ వద్ద ఫైర్ ఫైటింగ్ సదుపాయాలు 27.00 కోట్లు. ఆర్-10 ప్రాంతం లో కవర్డ్ స్టోరేజ్ షెడ్ (200%ు40%ు17 మీ. 22.50 కోట్లు దబ్ల్యు క్యూ-5 జంక్షన్ నుండి ఎస్సార్ జంక్షన్ వరకు రోడ్డు అభివృద్ధి -19.69 కోట్లు కస్టమ్స్ బౌండరీ వాల్ విస్తరణ -7.17 కోట్లు ఆర్ ఎఫ్ ఐ డి గేట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ 15.00 కోట్లు,నూతన పోర్ట్ ఆపరేటింగ్ సిస్టమ్ ( POS ) 10.77 కోట్లు వెసెల్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్ట మ్ వి టి ఎం ఎస్ 15.83 కోట్లు.వి.టి.ఎం.ఎస్ జూలై 10, 2025 నుండి అమల్లోకి వచ్చింది. ఇది ఇండియన్ కోస్ట్ గార్డ్ నుండి 15 సంవత్స రాల రాడార్ ఫీడ్ తో పనిచేస్తుంది. ఏఐఎస్ రాడార్, మరియు సీసీటీవీ ద్వారా పోర్ట్ పరిమి తుల్లో అన్ని నౌకా చలనం పర్యవేక్షించబడుతుం ది. వి టి ఎస్ ఫార్మాట్ డేటా ఎన్ ఎం డి ఏ సి నోయిడాకు అందించబడుతుంది.పలు ప్రాజెక్టు లను ప్రారంభించిన కేంద్ర మంత్రి అనంతరం మీడియాతో మాట్లాడారు. విశాఖపట్నం పోర్ట్ యొక్క విశిష్ట సామర్థ్యాన్ని కొనియాడారు. పోర్టు చైర్ పర్సన్ డా. ఎం. అంగముత్తు,ఐ. ఏ.ఎస్ కృషిని ప్రశంసించారు. ప్రధాన పోర్టు లలో విశాఖ పోర్ట్‌ను అగ్రస్థానంలో నిలబెట్టి నందుకు అభినందనలు తెలిపారు. అంతేకాకుం డా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు మారిటైం విజన్ పై ప్రత్యేకంగా ప్రశంసించారు.

## ప్రజా ఫిర్యాదుల వేదికలో 40 ఫిర్యాదులు స్వీకరణ

### సత్వర పరిష్కారం కోసం అధికారులకు ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు







**అనకాపల్లి, పెన్ పవర్, జూలై 14 :** స్థానిక అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదికలో మొత్తం 40 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. వీటిలో ఆస్తి తగాదాలు, కుటుంబ సమస్యలు, మోసాల సంబంధిత ఫిర్యాదులు ప్రధానంగా ఉన్నాయి. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఒక్కరితో ప్రత్యక్షంగా చర్చించారు. ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులకు వెంటనే విచారణ చేపట్టి చట్టపరమైన పరిష్కారం అందించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు తక్షణ న్యాయం అందించడం పోలీసులు యొక్క ప్రధాన బాధ్యత. ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా పరిష్కరించేందుకు జిల్లా పోలీసులు కట్టుబడి ఉన్నారని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవప్రసాద్, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికీ సురక్షిత మంచినీరే లక్ష్యం

● జనసేన, బిజెపి మండల అధ్యక్షులు బుజ్జి బాబు, బాలకృష్ణ






**చింతపల్లి పెన్ పవర్ జూలై 14 :** పెదబరడ పంచాయతీలోని లోతుగెడ్డ జంక్షన్, కొత్తపాలెం పంచాయతీలోని కదశిల్ల గ్రామాలలో తాగునీటి సమస్యల పరిష్కారంపై అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యటించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు వంతల బుజ్జి బాబు, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు సాగిన బాలకృష్ణ ల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్‌డబ్ల్యూఎస్) ఇంజనీర్లు కరుణ (డిఇ), స్వర్ణలత (జెఇ) ఈ పర్యటనలో పాల్గొన్నారు. గ్రామస్తులతో ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ కరుణ మాట్లాడుతూ, మండలంలో నెలకొన్న తాగునీటి సమస్యలను పరిష్కరించడమే తమ పర్యటన ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. గతంలో జలజీవన్ పథకం కింద మంజూరైె పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలో పూర్తి చేసి, ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించడమే తన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. అనంతరం జనసేన పార్టీ మండల అధ్యక్షులు బుజ్జి బాబు మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించి, మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని అన్నారు. గడిచిన ప్రభుత్వ హయాంలో మన్య ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం జలజీవన్ పథకం ద్వారా కోట్లాది రూపాయల నిధులు కేటాయించినప్పటికీ, మంచినీటి సరఫరాలో నిర్లక్ష్యం జరిగిందని ఆయన ఆరోపించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, మండల సమన్వయకర్త రాజు బాబు, సీనియర్ నాయకులు మఠం శ్రీనివాస్, కూడా రామకృష్ణ, మద్రి మనోహర్, వంతల రాజన్, అనిల్, సతీష్, ధర్మలతో పాటు పలువురు గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# "అగ్రహారంలో అంబేద్కర్". "దళిత సంచలనం"

చిత్రం టైటిల్ సాంగ్ రిలీజ్ చేసిన పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, జూలై 14 :** మన భారత రాజ్యాంగ రూపశిల్పి బాబా సాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాల స్ఫూర్తితో రూపొందిన చిత్రం "అగ్రహారంలో అంబేద్కర్". "దళిత సంచలనం" పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఈ చిత్రం టైటిల్ సాంగ్ రిలీజ్ చేశారు. కృష్ణచైత న్య ఎన్నో కష్టాలు పడి తెరకెక్కించిన ఈ చిత్రం అసాధారణ విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. అంబేద్కర్ అభిమానులైన ప్రతి ఒక్కరూ "అగ్రహారంలో అంబేద్కర్" చిత్రం చూసి తీరాలని పిలుపునిచ్చారు!!ఇప్పటికే పలు ప్రతి ష్టాత్మక అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలలో పురస్కారాలు అందుకున్న ఈ చిత్రాన్ని రామోజీ - లక్ష్మోజీ ఫిల్మ్స్ పతాకంపై మంతా కృష్ణచైతన్య స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. హీరో కూడా ఆయనే కావడం విశేషం. ఆయన మాట్లా డుతూ..."అంబేద్కర్ భావజాలాన్ని విశ్వవ్యాప్తం చేయడమే లక్ష్యంగా తెరకెక్కిన ఈ చిత్రం టైటిల్ సాంగ్ రిలీజ్ చేసిన మందా కృష్ణగారికి బిగ్ బిగ్ థాంక్స్. ఈ చిత్రాన్ని సినిటేరియా మీడియా వర్క్స్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం, కుల మత ప్రాంత వర్గ వైషమ్యాలకు అతీతంగా సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన అంబేద్కర్ కు గొప్ప నివాళిగా..ఎన్నో వ్యయప్రయాసలకు లోనై తెరకెక్కించిన ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరిస్తారని ఆశిస్తున్నాం" అన్నారు!!



# కృంగిన రోడ్డుతో ప్రమాదాలు

**ఆరిలోవ మెయిన్ రోడ్డు పాత పోలీస్ స్టేషన్ ఎదురుగా**





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 14:** జీవీఎంసీ జోన్ 2, 12వ వార్డు ఆరిలోవ పాత పోలీస్ స్టేషన్ సమీపంలో యుసిడి మ్యాన్ హెూల్ ప్రక్కన కొద్దిరోజుల క్రితం రోడ్డు కృంగి గుంత ఏర్పడింది. నిత్యం ఈ ప్రాంతం రాకపోకలతో రద్దీగా ఉంటుంది. ఉదయం సాయంత్రం సమయంలో స్కూల్,కాలేజీ కి వెళ్లే విద్యార్థులు ఉద్యోగులతో రాకపోకలు తో ఆటోలు ద్విచక్ర వాహనాలు బస్సులను తప్పించి సమయంలో గుంతలో పడిన ఘటనలు అనేకం.అధికారులు స్పందించి ఏర్పడిన గుంతను పూడ్చాలని

ముఖ్యంగా రాత్రి సమయంలో ప్రకటిత విద్యుత్ కోతలతో చీకటి సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ.అధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# సంక్షేమ గృహాల్లో వసతులు కరువు

**అనంతపురం జిల్లా కలెక్టరేట్ ఎదుట వైయస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ధర్నా**

**అనంతపురం: పెన్ పవర్ జూలై 14 :** జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయని వైయస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మండిపడ్డారు. సోమవారం వైయస్ఆర్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హాస్టల్స్ లో ఫుడ్ నిర్వహణ సరిగాలేదని రాష్ట్రంలో సాక్షాత్తు మంత్రి తింటుండగానే వెంట్రుకలు కీటకాలు వస్తున్న పరిస్థితి నెలకొనిందని విద్యార్థులకు ప్రస్తుత ధరలకు అనుగుణంగా అందవలసిన కాస్మోటిక్ చార్జీలు, మెస్ చార్జీలు కూటమి ప్రభుత్వం పెంచలేదని సకాలంలో వాటిని ఇవ్వకుండా తీవ్ర జాప్యం చేస్తున్నదని హాస్టల్స్ వర్కర్స్ సమస్య అధికంగా ఉన్నదని విద్యార్థుల సంఖ్యను ఆధారంగా చేసుకుని వర్కర్లను పెంచాలని, మూలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని కనీస సౌకర్యాలైన మరుగుదొడ్లు రిపేరు కూడా చేయించలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉన్నదని కొన్ని ప్రాంతాల్లో తలుపులు కిటికీలు లేకుండా కొన్ని వసతి గృహాలు ఉన్నాయని తద్వారా విషపూరితమైన కీటకాలు పాములు వచ్చే పరిస్థితులు ఏర్పడ్డాయని మరమ్మత్తుల కోసం ప్రభుత్వం అతి తక్కువ నిధులు విడుదల చేస్తే అవి పెయింట్ కూడా సరిపోవడం లేదని కూటమి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు,

కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ మంజునాథ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సాయి నితిన్, నగర అధ్యక్షుడు కైలాష్, నగర ప్రధాన కార్యదర్శులు పులి కార్తికేయ, రాహుల్ రెడ్డి,రఫీ,అశోక్ రాయల్,వాసిమ్ నాయకులు నరేందర్ రెడ్డి, ఇమ్రాన్, జస్వంత్, వంశీ నాయుడు,వేణు, అరవింద్, గౌస్,శేఖర్, బ్రహ్మ,మురళి,ఫయాజ్,శివ, రాజేష్, సూర్య, సాయి, అశోక్, రియాజ్,ఖాజా,వీర, సుమన్ తదితరులు పాల్గొన్నారు

# 40 లక్షల ఎంపీ నిధులతో కళ్యాణ మండపం భవనం భూమి పూజ





- **పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు.**

**చింతపల్లి పెన్ పవర్ జూలై 14 :-**చింతపల్లి కేంద్రంలో రూ.40లక్షల అరకు ఎంపీ నిధులతో కళ్యాణ మండపం (కమ్యూనిటీ) భవనం నిర్మిస్తున్నామని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. సోమవారం చింతపల్లిలో పర్యటించిన ఎమ్మెల్యే స్థానిక ఎంపీపీ కోరాబు అనుషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, చింతపల్లి గ్రామ సర్పంచ్ దురియా పుష్పలత కలిసి మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సచివాలయం ఉద్యోగులు, సర్పంచులు తో ఎంపీ తనుజ రాణి నిధులతో కొనుగోలు చేసిన వీధి లైట్లు పంపిణీ చేశారు. అలాగే డైరీ ఫారం వద్ద రూ.40లక్షల ఎంపీ నిధులతో నిర్మించను న్న సామాజిక భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఎంపీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తొలి విడతగా ప్రతి పంచాయతీకి పది వీధి లైట్లు అందజే యడం జరిగిందన్నారు. చింతపల్లికి భవనం అవసరమని స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు విజ్ఞప్తి చేయడంతో ఎంపీ తనుజరాణి వెంటనే నిదులు కేటాయించడం జరిగిందన్నారు. సామాజిక భవనం నిర్మాణం జరిగితే ప్రాంతీయ ప్రజలు వివాహాలు, వినోదకార్యక్రమాలు, సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. రానున్న రోజుల్లో ఎంపీ నిదులతో పలుఅభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ఆమెహామి ఇచ్చారన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో సమావేశమైన ఎమ్మెల్యే కార్యకర్తలు, నాయకులు దైర్యంగా పార్టీలో ముందుకు సాగాలన్నారు.మరోనాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, ఎవరు చింతించాల్సిన అవసరంలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనుషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతు రాజు బాలయ్య, వైస్ఎంపీపీలు గోపీనాయక్ శారద, సాగిన వెంగళరావు, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, జీకే వీది ఎంపీపే బోయిన కుమారి, వైసీపీ రాష్ట్ర యువజన నాయకుడు శెట్టి వినయ్, మండలాధ్యక్షుడు గణబాబు, మాజీ మండ లాధ్యక్షుడు మోరి రవి, వైయస్సార్ సీనియర్ నాయకుడు జల్లి సుధాకర్, ఎంపీడీవో సిహెచ్. సీతామహాలక్ష్మి , డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్, పలువురు ఎంపీటీసీలు జడ్పీటీసీలు సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొలిటికల్ అడ్మినిస్ట్రేషన్ పేరుతో ప్రభుత్వ యంత్రాంగం నిర్వీర్యం

- **చంద్రబాబు తీరుపై వైయస్ఆర్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజం**
- **తాడేపల్లి లోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి.**
- **రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోంది**
- **రాజ్యాంగం, చట్టాలు, వ్యవస్థలు కొందరి ప్రయోజనాలకే**
- **కూటమి పాలనలో మెజారిటీ వర్గ ప్రయోజనాలకు విఘాతం**
- **కూటమి పాలనపై సజ్జల రామకృష్ణారెడ్డి ఫైర్**
- **ప్రతిపక్ష పార్టీ హక్కులను కాలరాస్తున్నారు**
- **నిరసన తెలిపే హక్కునూ హరిస్తున్నారు**
- **కూటమి పాలనే హింసతో మొదలు**
- **జడ్పీ ఛైర్ పర్సన్ హారిక దంపతులపై దాడి దుర్మార్గం**
- **దాడి జరుగుతుంటే పోలీసులు చోద్యం చూస్తున్నారు**
- **వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలు ఎక్కడా సంయమనం కోల్పోలేదు**
- **అంగళ్ల తరహాలో చంద్రబాబులా రెచ్చగొట్టలేదు**
- **రాష్ట్రం రణరంగం కావాలన్నదే చంద్రబాబు కోరిక**
- **జరుగుతున్న పరిణామాలకు బాబే జవాబుదారీ**
- **తేల్చి చెప్పిన సజ్జల రామకృష్ణారెడ్డి**
- **ప్రజా సమస్యల పరిష్కారానికే వైయస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనలు**
- **రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే**
- **వైయస్ఆర్‌సీపీపై ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు**
- **ప్రజల కోసం జైలు శిక్షకు కూడా సిద్ధం**
- **ప్రజా కోర్టులోనే తేల్చుకుంటాం**
- **అధికారం శాశ్వతం కాదు**
- **తప్పుడు కేసులు పెట్టిన ఎవరినీ వదిలిపెట్టం**
- **సజ్జల హెచ్చరిక**

**తాడేపల్లి: పెన్ పవర్ జూలై 14 :-**పొలిటికల్ అడ్మినిస్ట్రేషన్ అని బహిరంగంగా చెప్పడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని నిర్వీర్యం చేశారని వైయస్ఆర్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి కూటమి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో రాజ్యాంగం ఇచ్చిన అధికారాన్ని, చట్టాలను తమకు అనుకూలంగా మార్చుకుని అప్రకటిత ఎమర్జెన్సీ తరహాలో పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన... రాష్ట్రంలో రాజ్యాంగం, చట్టాలు, వ్యవస్థలు అన్నీ ఉన్నా అవి మెజారిటీ ప్రజల ప్రయోజనాలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక సామాన్యుడికి రక్షణగా ఉండాల్సిన పోలీస్ వ్యవస్థ సైతం తన విధుల్లో విఫలమైందని మండిపడ్డారు. ప్రతిపక్ష హక్కులనూ కాలరాస్తున్న చంద్రబాబు రాష్ట్రాన్ని రణరంగంలా మార్చుతున్నారని ధ్వజమెత్తారు.

### ఇంకా ఆయన ఏమన్నారంటే...

రాష్ట్రంలో రాజ్యాంగం, చట్టాలు, వ్యవస్థలు అన్నీ యథావిధిగా ఉన్న అవి కేవలం కొంతమంది ప్రయోజనాలను మాత్రమే నెరవేరుస్తున్నాయి. రాజ్యాంగం ప్రసాదించిన ఎన్నికల ద్వారానే ప్రజల ఓటు ద్వారా అధికారంలోకి వచ్చి మెజారిటీ ప్రజల ప్రయోజనాలను నెరవేర్చకుండా.. అసమ్మతిని అణిచివేస్తూ మాఫియా ముఠాలా తమ ప్రయోజనాలను పరిరక్షించుకునే దిశగా వ్యవస్థలను తయారు చేసుకున్నారు. ఇదంతా కేవలం ఏడాది పాలనలోనే చేయగలిగారు.

ఎమెర్జెన్సీ ప్రకటించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దాని గురించి దేశమంతా చర్చించుకుంది. రాజ్యంగ చట్టాలకు లోబడి పనిచేయాల్సిన వ్యవస్థలను ఆ చట్టాలను పక్కన పెట్టినప్పుడు ఎమర్జెన్సీ టైంలో ఎంత వరకు అధికార దుర్వినియోగం అవుతుందన్నది ఆ రోజు కనిపించింది. ఆ రోజు ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ ప్రకటించారు. ఫలితంగా ప్రజాగ్రహం 1977 ఎన్నికల్లో ఓటు రూపంలో కనిపించింది. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడానికి అన్ని పక్షాలు కలిసారు.

### అన్ని వ్యవస్థలున్నా సామాన్యుడికి రక్షణ కరువు...

ఇవాళ ఆంధ్రప్రదేశ్ లో పరిస్థితి భిన్నంగా ఉంది. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, చట్టాలు, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడ్డ ప్రభుత్వం అన్నీ ఉన్నాయి. కానీ ఏడాది కాలంగా ప్రభుత్వం యంత్రాంగం అందులో అతి ముఖ్యమైన చట్టాలు అమలు చేయడంలో అందరికీ సహకరించి, సామాన్యుడికి రక్షణగా ఉండాల్సిన ముఖ్యమైన యంత్రాంగం పోలీస్ వ్యవస్థ ఆ పని చేయడం లేదు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ఉంటుంది. అది రాజ్యాంగం అందించిన స్ఫూర్తి. ప్రజాస్వామ్యంలో ప్రజలకు, రాజకీయ పార్టీలకు తమ అభిప్రాయాన్ని నిరసన రూపంలో తెలియజేసే స్వేచ్ఛ కల్పించాల్సి ఉంది. ప్రతిపక్ష పార్టీలకున్న హక్కులను కాలరాస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.

### అధికారులు బాధితులే...

ఈ రాష్ట్రంలో ఏడాది క్రితం ఎన్నికల ముగిసే సమయానికే పాలన హింసతో మొదలైంది. ఆ తర్వాత వైయస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలపై బహిరంగంగా దాడులు జరిగాయి. అనంతరం అధికార యంత్రాంగంలో అత్యున్నత స్థాయి అధికారులైన డీజీ, అడిషనల్ డీజీ స్థాయి నుంచి కానిస్టేబుల్ వరకు వీఆర్ లో ఉన్నారు. కూటమి పార్టీల అంటే తెలుగుదేశం పార్టీ అనుగ్రహం లేకపోతే వీఆర్ లో పెట్టడం నుంచి తాము చెప్పినట్టు వినకపోతే ఆయా అధికారులను శంకరగిరి మాన్యాలు పట్టించడం మొదలు పెట్టారు. దీంతో అధికార యంత్రాంగంలో ప్రభుత్వ పెద్దలు చెప్పినట్టు కొంతమంది అధికారులు తలూపుతుండగా.. మరికొంత మంది ప్రభుత్వంతో గొడవ ఎందుకు అని రాజీపడుతున్నారు. అలాంటి పరిస్థితి ఇప్పుడు రాష్ట్రంలో నెలకొంది.

పాలకుల కోరిక తీర్చడం, వారి ఆశించింది చేస్తేనే అధికారులు పదోన్నతులు లాంటివి వస్తాయి. నిష్పాక్షపాతంగా ఉంటే వారి ఆగ్రహానికి గురి కాక తప్పని పరిస్థితి.

### గుడివాడలో టీడీపీ అరాచకం...

చివరికి అధికార పార్టీ అంగీకరించకపోతే విపక్ష పార్టీలు తమ సమావేశాలు నిర్వహించుకోవడానికి కూడా వీలులేని పరిస్థితి తీసుకొస్తున్నారు. తాజాగా గుడివాడలో జరిగిన సంఘటనే దీనికి ఉదాహరణ. పెడన నుంచి ఉప్పాల రాము వైయస్ఆర్‌సీపీ తరపున పోటీ చేయగా... రాము భార్య ఉప్పాల హారిక ఉమ్మడి కృష్ణా జిల్లా జడ్పీ ఛైర్ పర్సన్ గా ఉన్నారు. వీళ్లిద్దరూ గుడివాడలో అసెంబ్లీ స్థాయిలో చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎత్తి చూపడానికి నిర్వహించుకుంటున్న కార్యక్రమానికి వెళ్తున్నారు. అంటే వైయస్ఆర్‌సీపీ తన పార్టీ కార్యక్రమం తన మానాన తాను చేసుకుంటుందే తప్ప వేరొకరి కార్యక్రమంలో వేలు పెట్టలేదు. అలాంటిది ఆ కార్యక్రమానికి వెళ్లకుండా పెద్ద సంఖ్యలో టీడీపీ నేతలు, కార్యకర్తలు జెండాలతో వెళ్లకుండా అడ్డుకున్నారు. గంటన్నరకు పైగా గుడివాడ పట్టణం మధ్యలో జడ్పీ ఛైర్ పర్సన్ దంపతులు వెళ్తుంటే పోలీసుల సమక్షంలోనే టీడీపీ గూండాలు ఆమెను అడ్డుకున్నారు. జిల్లా ప్రథమ మహిళ, బీసీ నాయకురాలు అనే గౌరవం కూడా లేకుండా బూతులు తిడుతూ రాక్షసుల్లా కారు మీద కర్రలు, రాళ్లతో దాడి చేశారు. ఇంత జరుగుతున్నా పోలీసులు చూస్తూ నిలబడ్డారే తప్ప.. వాళ్లను నిలువరించే ప్రయత్నం చేయలేదు.

### అరాచక పాలనకు బాబే జవాబుదారీ...

ఆ రోజు చంద్రబాబు అంగళ్ల కార్యక్రమానికి వెళ్లినప్పుడు కూడా స్థానికంగా వైయస్ఆర్‌సీపీ, టీడీపీ కేడర్ మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంటే పోలీసులు మేం అధికారంలో ఉన్నా కూడా వైయస్ఆర్‌సీపీ కేడర్ మీద లాఠీఛార్జ్ చేశారు. టీడీపీ కార్యకర్తలు గూండాల్లా వ్యవహరిస్తూ పోలీస్ వాహనాన్ని తగలబెట్టారు.

గుడివాడలో వైయస్ఆర్‌సీపీ ఆ విధంగా వ్యవహరించలేదు. అలా చేస్తే పరిస్థితి మరో రకంగా ఉంటుంది.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగళ్ల పర్యటనలో నువ్వు ఏ విధంగా ప్రవర్తించావో గుర్తు చేసుకో చంద్రబాబూ. తమాషాలు పడుతున్నారా చంపండి, నరకండి అంటూ రెచ్చగొట్టావు. పోలీసుల పైనే దాడి చేసి వాళ్ల వాహనాన్ని తగలబెట్టిన విషయం గుర్తు తెచ్చుకో. ఆ రోజు వైయస్ జగన్ ప్రభుత్వం ఇలా చేయలేదు.

కానీ నిన్న నీ పార్టీ కార్యకర్తలు చేసిందేమిటి (గుడివాడలో ఉప్పాల రాము దంపతులుపై టీడీపీ గూండాల దాడి విజువల్స్ ప్రదర్శించిన సజ్జల రామకృష్ణా రెడ్డి.)

కారు అద్దాలు పగలగొట్టి దాడి చేస్తున్నా ఎందుకు వారిని తరిమివేయలేదు. మీ కార్యక్రమం కాదు కదా మీకేం పని అని ఎందుకు చెప్పలేకపోయారు. వైయస్ఆర్‌సీపీ అసెంబ్లీ స్థాయి కార్యక్రమం ఓ హాల్లో జరుగుతుంటే దానికి ఎవరూ ఆటంకం కలిగించకుండా చూడాల్సిన బాధ్యత మీకు లేదా, అధికారంలో ఉన్నామనే మదంతో సమావేశం జరుగుతున్న హాలు వద్దే మధ్యాహ్నం మూడు నుంచి అక్కడే ఉన్న గూండాలను ఎందుకు పంపించలేదు. ఒక్కటే ఉద్దేశం, అధికారం మాది కాబట్టి గొంతెత్తడానికి వీళ్లేదన్న టీడీపీ నాయకుల మాటలనే ఆచరణలో చేసి చూపిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ధర్మంగా వ్యవహరించడం లేదు. అధికారం లోకి వచ్చే ముందు ఇచ్చిన హామీలను తీర్చే ఆలోచన లేదు. వాటి గురించి ప్రశ్నిస్తే తొక్కపెట్టడమే వీరి లక్షణం. కానీ పోలీసులు ఎందుకు తమ బాధ్యతలను నుంచి తప్పించుకుంటున్నారు. ఇది సిగ్గుపడాల్సిన విషయం. డీజీపీ నుంచి కిందస్థాయి వరకు వాళ్లను వాళ్లు ప్రశ్నించుకోవాల్సిన అంశమిది. దీనికి చంద్రబాబు నుంచి కిందస్థాయి వరకు కచ్చితంగా జవాబుదారీ అవుతారు. ఇవాళ తప్పించుకున్నా ఏదో ఒక రోజు చట్టం ముందు నిలబడాల్సి ఉంటుంది.

### బాధితులపైనే తిరిగి కేసులా..?

ఎల్లో మీడియా దీన్ని మరో రకంగా పోలీసులు నచ్చజెబుతున్నా వైయస్ఆర్‌సీపీ నేతలు వెళ్లడం లేదని ప్రొజక్ట్ చేస్తోంది. శాంతియుతంగా మా పార్టీ కార్యక్రమం చేసుకుంటుంటే మా పై దాడి చేశారు. దానిపై పోలీసులుకు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేశారో లేదో కూడా తెలియని పరిస్థితి ఉంటే.. మరోవైపు ఉప్పాల రాము దంపతుల కారుపై దాడి చేసిన సునీత అనే మహిళ ఉల్టా ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేశారు. ఫిర్యాదు చేసిన సునీతకి కొడాలి నాని ఫ్లెక్సీ చించుతుండగా గాయమైతే... రాము కారుతో ఢీకొట్టినట్టు కేసు నమోదు చేశారు.

ఇటీవలే హైకోర్టు దిగువ కోర్టులకు సర్క్యులర్ జారీ చేస్తూ...ఇష్టం వచ్చినట్లు సెక్షన్లు నమోదు చేస్తే రిమాండ్ కు పంపించవద్దని చెప్పింది. ఇలాంటి సంఘటనల వల్లే ఈ విధమైన సర్క్యులర్ జారీ చేసింది. అయినప్పటికీ తమకు ఇష్టం వచ్చినట్లు సెక్షన్లు నమోదు చేస్తున్నారు. చిత్తూరు జిల్లా బంగారు పాళ్యం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనకు ప్రభుత్వ తీరుతో మద్ధతు ధర రాక ఆవేదనలో ఉన్న వేలాది మంది మామిడి రైతులు వస్తే అక్కడికి ఎల్లో మీడియా ఫోటోగ్రాఫర్ వచ్చాడు. ఆ పర్యటనలో తన కెమెరా లాక్కున్నారని, దెబ్బలు తగిలాయని ఫిర్యాదు చేస్తే తొలుత సాధారణ కేసు నమోదు చేసిన పోలీసులు... ఆ తర్వాత దాన్ని హత్యాయత్నం కేసు కింద మార్పు చేశారు. అంటే హత్యాయత్నం కింద కేసు నమోదు చేయడం సాధారణ విషయంగా మారింది. ఇది ప్రభుత్వ దాష్టీకం.

ఇక నెల్లూరులో జిల్లాలో సీనియర్ రాజకీయనేత మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ ఇంటిపై వందల సంఖ్యలో వెళ్లి దాడి చేశారు. దాడి చేస్తున్నప్పుడు పోలీసులు వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే... బాధితులకు కాకుండా దాడికి పాల్పడినవారికి రక్షణ కల్పిస్తున్నట్టుంది. కానీ పోలీసులు వారిని పట్టుకునే ప్రయత్నం చేయలేదు. సుమోటగా కేసు నమోదు చేయాల్సిన దాడి ఘటనపై ప్రసన్నకుమార్ ఫిర్యాదు చేసినా... దానికి అతీగతీ లేకుండా చేశారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి పొదిలి పర్యటనలో 30 మందికి నిరసన కారుల పేరుతో టీడీపీ కార్యకర్తలకు రక్షణ కల్పిస్తారు. వాళ్లు రాళ్లేస్తే తిరిగి వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలు, నేతలు, రైతులపై కేసులు నమోదు చేస్తారు. చిత్తూరులో వందలాది మందికి నోటీసులు జారీ చేశారు. ఒక్కటే లక్ష్యం వైయస్ఆర్‌సీపీ ప్రజల పక్షాన నిలబడకూడదు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి గట్టిగా నిలబడి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపుతున్నారు. కాబట్టి ప్రతిపక్షం ఉండకూడదన్న లక్ష్యంతో దానికి ప్రధాన ఆయుధంగా పోలీసు వ్యవస్థను వాడుతున్నారు. పోలీస్ వ్యవస్థ ప్రభుత్వ పెద్దల చేతిలో ఆయుధంగా మారిపోయింది.

### కేసులుకు, జైలుకు భయపడేది లేదు...

ఇప్పటికైనా ఈ పరిస్థితి నుంచి బయట పడకపోతే... వ్యవస్థ మీద నియంత్రణ లేకుండా పోతుంది. అది చంద్రబాబు తెలుసుకోవాలి. రాను రాను పరిస్థితి ఘోరంగా ఉంటుంది. ఇవాళ జరుగుతున్న పరిణామాలకు చంద్రబాబు కచ్చితంగా సంజాయిషి ఇచ్చి తీరాలి. ప్రతిపక్షంగా మా కార్యక్రమాలకు సంబంధించి ఏం చేయాలో మీరే నిర్ణయిస్తారా ? తాడిపత్రిలో కోర్టు డైరెక్షన్స్ ఉన్నా పోలీసులు నియోజకవర్గంలోకి రానివ్వడం లేదు. వస్తే గొడవలు జరుగుతాయంటున్నారు. అలాంటప్పుడు నియోజకవర్గంలో టీడీపీ నేతలు కూడా ఉండకూడదు.

వైయస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనకు వెళ్తే 100 మందికి మించి ఉండకూడదని ఆదేశాలు జారీ చేస్తారు. ఇలాంటివి ఎక్కడా ఊహించలేం. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు. వాళ్ల ముందు తామేం చేస్తామో తమ కార్యక్రమాలు ద్వారా రాజకీయ పార్టీలు కార్యక్రమాలు చేపడతారు. అవి సరైనవి కాకపోతే ప్రజలే తిరస్కరిస్తారు. కానీ ఆ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి అవసరమైన వెసులుబాటు, రక్షణ కల్పించడం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత. ప్రభుత్వాలు మారడం సహజం. కానీ అలా జరగడం లేదు. హత్యాయత్నం కేసు చాలా సామాన్యమయిపోయింది. తమకు నచ్చని వారిపై కేసు పెట్టాలనంటే తక్కువ తక్కువ హత్యాయత్నం కేసు నమోదు చేస్తున్నారు. అన్నింటికీ వైయస్సార్ కాంగ్రెస్ సిద్ధంగా ఉంది. అక్రమ కేసులు పెట్టినా.. జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాం. న్యాయస్థానాల మీద గౌరవం ఉంది.

### ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం- వారే నిర్ణేతలు...

ఇంత జరుగుతున్నా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గీత దాటదు. ఓపికగా నిగ్రహంతో నాలుగు అడుగులు వెనక్కి తగ్గే ఉంటాం. కానీ చంద్రబాబు మాత్రం ఘర్షణ కోరుకుంటున్నాడు. రణరంగం సృష్టించాలనుకుంటున్నాడు. ఈ రకమైన దాడులకు ఆయనే సమాధానం చెప్పాలి. వేలాది మంది వచ్చినా ఓపికగా ఉన్న వైయస్ఆర్‌సీపీ కార్యకర్తల నిగ్రహశక్తి, ఓపికను ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అధికారం శాశ్వతం కాదన్న విషయం గుర్తుపెట్టుకోవాలి. అధికారులతో సహా అడ్డగోలుగా వ్యవహరిస్తున్న వారి కేసులన్నీ తిరిగి ఓపెన్ చేస్తాం. తన పర్యటనల్లో రక్షణ ఇవ్వకపోయినా వైయస్ జగన్ ఓపికగా ప్రజల సమస్యల కోసమే మాట్లాడుతున్నారు. వీటిని అవసరమైన అన్ని వేదికలపైనా ప్రస్తావిస్తామన్న సజ్జల రామకృష్ణారెడ్డి... అల్టిమేట్ గా జరుగుతున్న పరిణామాలన్నీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# కరేడు భూసేకరణపై అపోహలు వద్దు

## అసత్య ప్రచారాలను నమ్మవద్దు -మీ అందరికీ అండగా నేనుంటా -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

## - కరేడు పంచాయతీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం








**ఉలవపాడు పెన్ పవర్, జూలై 14:**

ఇండోసోల్ కంపెనీకి సంబంధించి కరేడు ప్రాంత భూముల సేకరణలో ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగకుండా చూసే బాధ్యత తనదని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టమైన హామీ ఇచ్చారు.మండలంలోని కరేడు పంచాయతీలోని టెంకాయచెట్లపాలెం గ్రామంలో సోమవారం సాయంత్రం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో జరిగిన అభివృద్ధి మరియు సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామస్తులు తమకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తారని ప్రజలకు ఎమ్మెల్యే తెలియజేశారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు భూ సేకరణ గురించి ప్రస్తావించగా ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగదని, అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వంతో అనేక సార్లు చర్చించి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించారు.. భూ సేకరణలో భాగంగా పల్లెపాలెం టెంకాయచెట్లపాలెం, బట్టిసోమయ్యయపాలెం, కొత్తపల్లిపాలెం రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు. అభివృద్ధిని ప్రతి ఒక్కరూ స్వాగతించాల్సిందేనని అదే సందర్భంలో ప్రభుత్వానికి మనమందరం సహకరించాలన్నారు. ఒక రైతు బిడ్డగా రైతుల కష్టాలు బాధలు తనకు తెలుసు అన్నారు. భూ సేకరణ విషయంలో ఎవరి మాటలు నమ్మవద్దని అసత్య ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలని రైతులకు సూచించారు. ఏది ఏమైనా రైతుల ప్రయోజనాలే తనకు ముఖ్యమని స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలోని పెన్షన్ల పెంపుదల, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంత మందికి తల్లికి వందనం పథకం, నిరుద్యోగులు కొరకు డీఎస్సీ, రైతుల పెట్టుబడి సహాయం కింద త్వరలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నిధులు, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు.రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చెందించేందుకు ప్రపంచం లోని మేటి కంపెనీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీసుకురావడానికి యువ నాయకులు, మంత్రివర్యులు నారా లోకేష్ కృషి ప్రశంసనీయమని ఎమ్మెల్యే తెలియజేశారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమానికి గ్రామస్తులు తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు.. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోవటం ఖాయమని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కోడూరు ఆదాము, వాయల అంకయ్య, పామంజి రామదాసు, వాయిల శ్రీను, అవుల యానాది, బాలమురళి, పామంజి పోలిశెట్టి, పోలుబోయిన శ్రీను, కన్నా ప్రసాద్, రాంబాబు, మెట్ట శ్రీనివాసుల రెడ్డి మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం గ్రామంలో దళితులకు ఇచ్చిన భూమిని రీ సర్వే చేసి వారికి హద్దులు చూపించాలి

### సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా




**కందుకూరు పెన్ పవర్, జూలై 14**

వలేటివారిపాలెం మండలం లో రామచంద్రపురం గ్రామంలో ఇందిరా గాంధీ ప్రభుత్వ హయాంలో కందుకూరు ప్రాంత దళితులకు ఇచ్చిన 470 ఎకరాల ప్రభుత్వ భూములకు రీ సర్వే జరిపి అర్హులైన, సాగుదారులైన వారందరికీ పొజిషన్ చూపించాలని, భూముల పై హక్కులు కల్పించాలని సోమవారం కందుకూరు సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ మాట్లాడారు. ఇందిరాగాంధీ ప్రభుత్వం 270 ఎకరాలను 42 మంది దళితులకు అప్పటి ప్రభుత్వం అసైన్మెంట్ భూమిని ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చిందని, కొద్దిమందికి పట్టాలు కూడా మంజూరు చేసిందని పేర్కొన్నారు. కానీ భూమి పొజిషన్ చూపించలేదు. దళితులు కాళ్లు అరిగేలా ప్రభుత్వ కార్యాలయాల వద్దకు తిరిగినా అదిగో ఇదిగో అంటూ వాయిదా వేస్తూ నేటికి పొజిషన్ చూపకుండా ఇబ్బందులు గురి చేసిందన్నారు. దీనిపైన న్యాయస్థానం ఆశ్రయిస్తే 9 మందికి మాత్రమే హద్దులు చూపించిందన్నారు. నేటికీ ఆన్లైన్ లో దళితుల పేర్లు ఉండగా, ఆ గ్రామంలోని అగ్రవర్ణం పెత్తందారులు ఆ భూమిని సాగు చేస్తూ, భూమిలోకి దళితులను రానివ్వకుండా అడ్డుపడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని, రీ సర్వే జరిపి, గతంలో ఎవరికైతే అసైన్మెంట్ పట్టాలు ఇచ్చారో, వారికి హద్దులు చూపించాలని, 42 మంది లబ్ధిదారులకు ఆ భూమిపై హక్కులు కల్పించేలా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని కందుకూరు సబ్ కలెక్టర్ వారిని కుమార్ కోరారు. ఆ భూమిని ఎవరైతే ఆక్రమించి అక్రమంగా సాగు చేస్తున్నారో వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నాకు మద్దతుగా సామాజిక కార్యకర్తలు పాలేటి కోటేశ్వరరావు, డి సి హెచ్ మాలకొండయ్య, బి వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఆర్ మోహన్ మాట్లాడారు. అనంతరం కందుకూరు సబ్ కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చి సమస్యను వివరించారు. ఎవరి దగ్గర అయితే కచ్చితంగా పత్రాలు ఉన్నాయో వారికి భూమి దక్కేలా చేస్తానని, 42 మంది భూమి వివరాలు పరిశీలన చేస్తామని, పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ధర్నాలో భూమి లబ్ధిదారులు దేవరకొండ. ఆదిలక్ష్మి, జే. సతీష్ కుమార్, మహేష్ బాబు, కిషోర్ బాబు, నక్క గంగాధర్, దారా వెంకటేశ్వర్లు, శ్యామల, శైలజ, మాల్యాద్రి, కె అగస్త్య, భాను ప్రసాద్, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వరమే న్యాయం

## గ్రీవెన్స్ కు 94 అర్జీలు

## జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జూలై 14**

ప్రజలకు సత్వరమే న్యాయం అందించే అందుకే ప్రభుత్వం ప్రతి సోమవారం గ్రీవెన్స్ నిర్వహిస్తుందని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు. ప్రజల నుండి వచ్చే వివిధ రకాల సమస్యల యొక్క ఫిర్యాదులను పరిష్కరించుటయే లక్ష్యంగా ప్రకాశం జిల్లా పోలీసులు పనిచేస్తున్నారు. గ్రీవెన్స్ కు మొత్తం 94 అర్జీలు వచ్చాయన్నారు.ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదుదారులతో పోలీస్ అధికారులు ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వర రావు, మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఎస్సీ/ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, డిటిసి ఇన్స్పెక్టర్ షమీముల్లా, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్దన్ రావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# ఇండో సోల్ కంపెనీకి ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా




**కందుకూరు పెన్ పవర్,జూలై 14:**

ఇండోసోల్ మాకొద్దు- పంట పొలాలే మాకు ముద్దు అంటూ రైతు సంఘం,రైతు కూలీ, వ్యవసాయ కార్మిక, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కందుకూరు లోని సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ధర్నాకు సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏపీ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి. వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ పచ్చని పంట పొలాలు, సముద్ర తీరం, సంవత్సరంలో మూడు పంటలు పండే భూములను మేము సెంటు కూడా ఇవ్వము, అవసరమైతే మా ప్రాణాలైనా ఇస్తాం కానీ, భూములను వదిలే ప్రసక్తే లేదని గ్రామ సభలో తీర్మానం చేశారు, జాతీయ రహదారిని దిగ్బంధనం చేశారు, ఎంతటి పోరాటానికైనా వెనకాడ బొమని, ఇండోసోల్ కంపెనీ వారే కరేడు ను వదిలి వెనక్కి పోవాలని రైతులు, వ్యవసాయ కూలీలు, మత్స్యకారులు, గిరిజనులు అంటున్న రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టడం ఏంటి అని ప్రశ్నించారు. 85శాతం ప్రజలు భూములు ఇవ్వమని, ఇండోసోల్ ను వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలంతా వ్యతిరేకిస్తుంటే, ప్రభుత్వ రాజ్యాంగబద్ధంగా మెజారిటీని పరిగణలోకి తీసుకొని కరేడును వదిలి వెనక్కి పోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ మాట్లాడుతూ కరేడు ప్రజలకు మద్దతుగా వామపక్షాలు గా సిపిఐ గా ముందుండి పోరాడుతామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కూడా ఈ పోరాటాన్ని ప్రజా వ్యతిరేకతను తెలిపామని పేర్కొన్నారు.సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ ఎ గౌస్ బాషా మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ కరేడులోని మొత్తం ప్రజలు వ్యతిరేకిస్తుంటే, ఏకపక్షంగా ప్రభుత్వం ఇండసోల్ పక్షం ఉండటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ ధర్నాలో సిఐటియు, ఐద్వా, ఐ ఎఫ్ టి యు, ఏఐటియుసి, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు కూలి సంఘం నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ ధర్నా కార్యక్రమం అనంతరం సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ కి వినతి పత్రం సమర్పించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ కరేడు గ్రామసభలో ప్రజల తెలిపిన అభిప్రాయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపామని, ప్రభుత్వం చర్చించిన తర్వాత ఆ విషయాలను ప్రజలకు తెలుపుతామని, ప్రజా సంఘాల నాయకులకు మీటింగ్ వేసి తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మాలకొండయ్య, ఎస్.కె హుస్సేన్, ఆనందమోహన్, మురళి, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దువ్వూరి జాన్, కత్తి సుజాత, పొట్లూరి రవి, సిఐటియు ఉలవపాడు మండల నాయకులు వీసం. విజయ్, ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్ మోహన్, రైతు కూలి సంఘం నెల్లూరు జిల్లా నాయకులు కే నాంచార్లు, చలంచర్ల వెంకటేశ్వర్లు, పిడిఎస్ యూ రాష్ట్ర నాయకులు ఎల్ రాజశేఖర్, సామాజికవేత్త పాలేటి కోటేశ్వరరావు, కరేడు గ్రామం నుండి గిరిజనులు, రైతు కూలీలు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్త కి 10,000 ఆర్థిక సహాయం అందించిన షేక్ రఫీ

**కందుకూరు పెన్ పవర్, జూలై 14**

పట్టణంలోని 27వ వార్డు కు చెందిన వైసీపీ కార్యకర్త కొచ్చర్ల మాల్యాద్రి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిన వెంటనే వైసిపి పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ తక్షణమే స్పందించి మాల్యాద్రి ఇంటికి వెళ్లి తనని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శివప్రసాద్, అయ్యన్న, ఆదిలక్ష్మి, షేక్ బికారి పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కూటమి లక్ష్యం

### టిడిపి నాయకుడు అల్లం వెంకటేశ్వర్లు





**కందుకూరు పెన్ పవర్, జూలై 14**

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కూటమి ప్రధాన లక్ష్యమని టిడిపి సీనియర్ నాయకుడు అల్లం వెంకటేశ్వర్లు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వర రావు ఆదేశాలు మేరకు ఓగూరు గ్రామంలో టిడిపి నాయకులు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి సమస్యలు ఏమైనా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. అల్లం వెంకటేశ్వర్లు,గ్రామ పార్టీ అధ్యక్షులు బోగినేని వెంకటేశ్వర్లు, గ్రామ నాయకులు అల్లం రాదయ్య, దివి సుబ్బారావు, కంద్రా హరి, చల్లా మహేంద్ర, బోగినేని మణి, చల్లా శివరాం, పేరం రమేష్ సూరం బ్రాహ్మారెడ్డి,చల్లా నారాయణ, నూకతోటి మాలీరావు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి -జిల్లా కలెక్టర్

## ఉయ్యూరు శ్రీవిశ్వశాంతి విద్యాసంస్థల క్రీడల సన్నద్ధ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్లు







**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 14**

విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని, వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యార్థులకు ఉద్బోధించారు. సోమవారం సాయంత్రం ఆయన ఉయ్యూరు మండలంలోని శ్రీవిశ్వశాంతి విద్యాసంస్థల ప్రాంగణంలో నిర్వహించిన క్రీడల సన్నద్ధ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యాసంస్థలో క్రీడల నిర్వహణ సౌలభ్యం నిమిత్తం నీలం, ఎరుపు, ఆకుపచ్చ, పసుపు రంగు విభాగాల వారీగా విద్యార్థులను విభజించి వారి బృందానికి నాయకులుగా నియమితులైన వారికి నియామక పత్రాలను అందించి అభినందించారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ క్రీడా జ్యోతి వెలిగించి విద్యార్థుల చేతికి అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని దాని సాధనకు కృషి చేయాలన్నారు. జీవితంలో ఏమి కాదలుచుకున్నామో దాని పట్ల స్పష్టత కలిగి ఉండాలని, తల్లిదండ్రులు, గురువుల దిశా నిర్దేశాలను ఆలకించాలని సూచించారు. జీవితంలో కొన్నిసార్లు అనుకున్న దానికి విరుద్ధంగా జరిగే పరిస్థితులు ఉంటాయని, కానీ నిరాశ చెందకుండా వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. భవిష్యత్తులో ఉద్యోగ అన్వేషకులుగా కాకుండా, పదిమందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగే లక్ష్యంగా ఉండాలని, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. జీవితంలో ఎంత ఎదిగినా, ఏమి సాధించినా విలువలు లేని ఎదుగుదల తాత్కాలికమేనని, విలువలు కలిగి జీవించడం ఎంతో సంతృప్తినిస్తుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, హ్యారీపోటర్ సిరీస్ రచయిత్రి జెకే రౌలింగ్, శ్వేత విప్లవ పితామహుడు అమూల్ కంపెనీ వ్యవస్థాపకుడు వర్గీస్ కురియన్, పౌర హక్కుల ఉద్యమకారుడు మార్టిన్ లూథర్ కింగ్ వంటి ప్రముఖులు తమ జీవితంలో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని ఎలా ఉన్నత స్థాయికి చేరుకున్నారో వారి జీవిత విశేషాలను సోదాహరణంగా వివరించి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. అనంతరం పాఠశాల పూర్వ విద్యార్థిని తన కుమార్తె అయిన ప్రభాత వీణ సహకారంతో అంధుడైన ప్రభాకర్ రచించిన అడ్వాన్సింగ్ ఇండియా వర్సెస్ ప్రభాకర్స్ విజన్ అనే పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించి వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీవిశ్వశాంతి విద్యాసంస్థల చైర్మన్ మాదల సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు డాక్టర్ సూర్యశేఖర్, మాదల సుష్మ, ప్రిన్సిపల్ పద్మజావాణి, వైస్ ప్రిన్సిపల్ రుద్ర కుమారి, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సేవే లక్ష్యంగా మ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

**-ప్రజా దర్బార్‌లో ప్రజల వినతులకు స్పందన**
**- వెంటనే పరిష్కారాలకు ఆదేశాలు**





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 14**

బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు , ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా కొనసాగిస్తూ నిరంతరం ప్రజాసేవలో భాగంగా తిరుగులేని సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా వినతులు, పిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా వచ్చిన సమస్యలను తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి, త్వరితంగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్, నీటి సరఫరా, పింఛన్లు, రేషన్ కార్డులు, రహదారి సమస్యలు తదితర అంశాలపై వచ్చిన పిర్యాదులకు ఎమ్మెల్యే చొరవగా స్పందించారు. ప్రజా దర్బార్‌లో భాగంగా వ్యక్తిగత, సామూహిక స్థాయిలో పలు సమస్యలు ఆయన దృష్టికి వచ్చాయి. ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన కర్తవ్యమని చెప్పారు.

## జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 14**

అర్జీదారులు సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, స్థల వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు తదితర సమస్యల పరిష్కారానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 68 మంది ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను జిల్లా ఎస్పీ స్వీకరించారు. సమస్యలు చట్టపరంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను నిర్ణిత గడువులోగా చట్టపరిధిలో విచారించి పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. పరిష్కారానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి గుదే రాజారావు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 14:**

మున్సిపల్ ఇంజనీర్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు పాల్గొని మద్దతు పలికారు. బహుజన సమాజ్ పార్టీ జిల్లా అడ్వైజర్ డాక్టర్ గద్దం ఏలియా మాట్లాడుతూ జీవో నెం. 36 ప్రకారం జీతాలు చెల్లించాలి. కేటగిరి నిర్ణయంలో జరిగిన తప్పులు సరిదిద్దాలి గత 17 రోజుల సమ్మెకాలపు ఒప్పందాలకు జీవోలు ఇవ్వాలి. డైలీవేజ్ కార్మికులను ఆప్కాస్ లో చేర్చాలి, షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలి, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేస్తున్న సమ్మెకు పూర్తిగా బహుజన సమాజ్ పార్టీ మద్దతు ఇస్తుందని తెలియజేశారు, బహుజన సమాజ్ పార్టీ నాయకులు ఏపూరి జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.



# పోగొట్టుకున్న బ్యాగ్ మరియు ఫోన్ రికవరీ...

## గంటల వ్యవధిలో రికవరీ చేసి బాధితులకు అందజేసిన ఎస్ఐ. శివరామకృష్ణ.



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జులై 14**

మండల పరిధిలోని కొండవీడు చిల్డ్రన్ పార్క్ సందర్శనకు పర్చూరు (బాపట్ల జిల్లా) కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు 13.07.2025 రాత్రి 7 గంటల సమయంలో,కొండవీడు చిల్డ్రన్ పార్క్ సందర్శనకు వెళ్లి, అక్కడ తన బ్యాగ్ మరియు సెల్ ఫోన్ పోయాయని రాత్రి 9 గంటలకు ఎడ్లపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే ఎస్ఐ శివరామకృష్ణ మరియు సిబ్బంది హెడ్ క్వార్టర్స్‌ను సంప్రదించి, మొబైల్ లొకేషన్ సాయంతో ఒక గంట వ్యవధి లో బ్యాగ్ మరియు ఫోన్ ను కొండవీడు సమీపంలోనీ అరటి తోటలో గుర్తించి తిరిగి శ్రీనివాసరావు కి అప్పగించడం జరిగింది. ఈరోజు మరొక ఫిర్యాదు మధ్యాహ్నం 12 గంటలకు తిమ్మాపురం గ్రామానికి చెందిన హార్టికల్చర్ అసిస్టెంట్ శైఖ్ ఐషా తమ మొబైల్ పోయినట్లు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన ఎస్ఐ హెడ్‌క్వార్టర్స్ సహాయంతో ఫోన్ లొకేషన్‌ను ట్రేస్ చేసి 12:30 గంటలకు మొబైల్‌ను గుర్తించి వారికి అప్పగించడం జరిగింది. ఈ రెండు ఘటనల్లో కూడా పోలీసుల వేగవంతమైన చర్యలతో ప్రజల ఆస్తి సురక్షితంగా తిరిగి అందించబడింది. ఈ సందర్భంగా బాధితులు పోలీసుల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎడ్లపాడు ఎస్సై శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రజలు తమ విలువైన వస్తువులపై జాగ్రత్తగా ఉండాలని, ఎటువంటి నష్టం జరిగినా వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరుతున్నాము అని తెలిపారు.

# ఢిల్లీలో మెరిసిన కుప్పడం సిల్క్

## అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్

**- భారత్ మండపంలో జరిగిన అవార్డుల కార్యక్రమం**
**- జాతీయ స్థాయిలో మొదటి స్థానం దక్కించుకున్న చీరాల సిల్క్ చీరలు**
**- కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ నుంచి అవార్డు అందుకున్న కలెక్టర్ వెంకట మురళి**

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 14:**

బాపట్ల జిల్లా చీరాల సిల్క్ చీరలు తమదైన ప్రత్యేకతతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో సోమవారం ఘనంగా నిర్వహించిన 'ఒక జిల్లా - ఒక ఉత్పత్తి అవార్డుల ప్రదానోత్సవంలో చీరాల కుప్పడం చీరలు ఎంపికై, జిల్లాకు అరుదైన గౌరవాన్ని తీసుకొచ్చాయి. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ నుంచి బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర జౌళి, వస్త్ర పరిశ్రమ శాఖ మంత్రి సవిత హాజరయ్యారు. చీరాలలో నేయబడే కుప్పడం సిల్క్ చీరలు వాటి ప్రత్యేకమైన నూలుపనితనం, ఆకట్టుకునే రంగుల శైలి, నూతన డిజైన్లతో విస్తృత ఆదరణ పొందుతున్నాయి. ఈ చీరలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం పట్ల చీరాల ప్రాంతంలోని చేనేత కళాకారులు, నేత కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ, చీరాల చీరలకు లభించిన ఈ జాతీయ గుర్తింపు జిల్లాకు గర్వకారణమన్నారు. స్థానిక చేనేత పరిశ్రమ అభివృద్ధికి, కళాకారులకు ఇది మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం, స్థానిక చేనేత కళాకారుల సమష్టి కృషితోనే చీరాల చీరలకు ఈ బ్రాండ్ విలువ



ఏర్పడిందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. %ంఈంఆ% పథకం ద్వారా స్థానిక సంపదకు జాతీయ ప్రమాణం లభించిందని, ఇది తమ ఉత్పత్తులకు మరింత మార్కెట్‌ను తెరిచే అవకాశం కల్పిస్తుందని హస్తకళాకారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. చీరాల చీరల వైభవం, నాణ్యతకు ఈ అవార్డు ఒక నిదర్శనమని, దీని ద్వారా చీరాల నేత కళ ప్రపంచానికి మరింత చేరువవుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

## కౌలు రైతు కార్డుల కోసం ధరఖాస్తు చేసుకోండి: పోట్ల నరసింహారావు

**పెన్ పవర్ కారంపూడి జూలైవ14**

కౌలుకు పోలాలను తీసుకొని పంట సాగు చేసే రైతులందరూ కౌలు కార్డుల కొరకు ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి పోట్ల నరసింహారావు మండలంలోని కౌలురైతులందరినీ కోరారు. సోమవారం మండల తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ తో కలిసి గ్రామ రెవిన్యూ అధికారులు మరియు గ్రామ వ్యవసాయ ఉద్యాన విహాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు . కారంపూడి మండలంలోని అన్ని గ్రామాలకు కలిపి 1711 కౌలు కార్డులు ఇవ్వ వలసి ఉండగా, ఇప్పటి వరకు 282 కౌలు కార్డులు మాత్రమే కౌలు దారులకు ఇవ్వటం జరిగిందని తెలిపారు. మిగిలిన కౌలు కార్డులన్నీ ఈ వారంలో పూర్తి చేస్తామని తెలిపారు. కౌలు కార్డు కావలసిన రైతులు భూమి యజమాని ఆధార్ కార్డు, పోలం పాసు పుస్తకం, కౌలుదారుని ఆధార్ కార్డు నకల్లు, కౌలుదారుని ఫోటో తో పాటుగా భూయజమాని అంగీకార పత్రము ఫారం-1 లను గ్రామ రెవిన్యూ అధికారికి గానీ లేదా గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులకు గానీ అందజేయాలని తెలిపారు. కౌలుకార్డులు ఉండటం వలన ప్రభుత్వ సంక్షేమ పథకాలైన అన్నదాత



సుఖీభవ, వడ్డీ లేని పంట రుణాలు, పంటల భీమా, పంట నష్టపరిహారం, పంట రుణాలు, పంటలను మద్దతు ధరలకు ప్రభుత్వం సేకరించినప్పుడు అమ్ముకోవటానికి మొదలగు పలు ఉపయోగాలు కలవు కావున మండలం లోని అందరు కౌలు రైతులు ఈ అవకాశాన్ని వెంటనే సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అంగన్వాడి విభాగ అధ్యక్షులుగా పద్మావతి



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 14**

మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామానికి చెందిన కౌతరపు పద్మావతిని అంగన్వాడీ విభాగం అధ్యక్షుగా నియమితులయ్యారు. మాజీ ముఖ్యమంత్రి ఉత్తరువుల మీద వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త వరికూ టి అశోక్ బాబు సూచనల మేరకు భట్టిప్రోలు గ్రామ నివాసి ఎంపీటీసీ కౌతరపు పద్మావతి కి భట్టిప్రోలు మండల అంగన్వాడి విభాగ అధ్యక్షులుగా పదవి ఇచ్చినందుకు ఆమెని వారి నివాసములో ఘనంగా శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి,వైస్ ఎంపీపీ కౌతరపు పిచ్చియ్య శాస్త్రి,మండల కోఆప్షన్ సభ్యులు ఎస్ నబి ఎంపీటీసీలు గద్దె సుశీల,నన్నేపాముల చంటి,వైఎస్ఆర్సిపి నాయకులు నాగమల్లేశ్వరరావు, సొంటి కామేశ్వరరావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించిన నారాయణ

**భట్టిప్రోలు, పెన్ పవర్ జూలై, 14**

భట్టిప్రోలు కు చెందిన అయ్యప్ప సాయిరాం స్వీట్ హోమ్ అధినేత గాత్రం నారాయణ మండలంలోని వెల్లటూరు గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాల(జి సి) మరియు మండల పరిషత్ పాఠశాల(హెచ్ డబ్ల్యు)పాఠశాలలకు చెందిన (52 మంది)ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదివే విద్యార్థులకు సంవత్సరమునకు సరిపడా నోట్ పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమమునందు మండల విద్యాశాఖ అధికారి యన్. దేవరాజ్,గ్రామ సర్పంచ్ బొజ్జా రవి,వి. శివ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు వి. సురేష్ కుమార్,జె పీ పున్నయ్య,యం కృష్ణప్రియ,లక్ష్మి పాల్గొన్నారు. విద్యార్థులు ఈ అవకాశం ఉపయోగించుకొని బాగా చదువుకొని అభివృద్ధి చెందాలని పెద్దలు సూచించారు.

## మూగజీవాలపై దాడులను ఖండిస్తూ ధర్నా...

**పీపుల్స్ ఫర్ అనిమల్స్ సభ్యులు...**

**కార్పొరేషన్ ఒంగోలు పెన్ పవర్ జూలై 14**

మూగజీవాలను హింసించడం,మూగజీవాలకు అన్నం పెట్టే వాళ్ళ పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ పీపుల్స్ ఫర్ యానిమల్స్ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పీపుల్స్ ఫర్ యానిమల్స్ సభ్యులు విష్ణువర్ధన్ మాట్లాడుతూ మూగజీవాలను హింసించినా, వాటికి అన్నం పెట్టే వారిని బెదిరించినా చట్ట రిత్యా నేరం అని అన్నారు. ఇటీవల భాగ్యనగర్ నాలుగో లైన్, ఐదోవ క్రాస్ రోడ్లో లో రాకేష్ జెట్టి అనే సాఫ్ట్వేర్ ఉద్యోగి కుక్కలకు అన్నం పెడుతున్నాడని ఆ విధి లోని కొందరు అతని ఇంటి పై దాడి చేశారని ఆరోపించారు. దాడికి పాల్పడిన వారిపై ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసి చట్ట చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగింది అని తెలిపారు. ఒక ప్రదేశంలో ఉంటున్నా జంతువులను మరొక ప్రదేశానికి తరలించరాదని ఏ ప్రాంతంలో ఉన్న జీవులను ఆ ప్రాంతంలోనే ఉంచాలని తెలిపారు. జంతువులను రక్షించుకుందాం మూగజీవాలను కాపాడుకుందాం అని నినాదంతో ముందుకు సాగుతున్నామని, ఆపదలో ఉన్న ఏ మూగ జీవలకైనా అత్యవసర సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాకేష్ జెట్టి, వాసు చక్రవర్తి, రవి పప్పు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## గుంటూరు ఎస్పీ ఆఫీస్ ఎదుట నిరసనకు దిగిన అంబటి రాంబాబు..

**గుంటూరు, పెన్ పవర్ జూలై 14**

గుంటూరు లో ఎస్పీ ఆఫీస్ ఎదుట సోమవారం నాడు గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు అంబటి రాంబాబు మరియు మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి కొందరు వైసీపీ నేతలు నిరసనకు దిగారు. సత్యమేవ జయతే అంటూ వేణుగోపాల్ రెడ్డి ప్లకార్డు పట్టుకోగా నా ఫిర్యాదు పై చర్యలు తీసుకోవాలని ప్రార్థన అంటూ అంబటి రాంబాబు ప్లకార్డు పట్టుకొని నిరసన తెలిపారు. గతంలో ఇచ్చిన ఫిర్యాదులపై స్పందన లేకపోవడంతో నిరసనగ దిగారు వైసీపీ శ్రేణులు...




పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# రాష్ట్రాన్ని జగన్ దివాళా తీయించినా...
# జనం కోసం చంద్రబాబు కష్టపడుతున్నారు

**చంద్రబాబు నాయకత్వమే రాష్ట్రానికి మేలన్న పవన్ వ్యాఖ్యలపై ఆలోచన చేయండి :ప్రత్తిపాటి.**

**గతంలో జరిగిన నష్టాన్ని గుర్తించకుండా ఇంకా దోపిడీదారులకే వంతపాడితే ఎలా? : ప్రత్తిపాటి.**

**ప్రవాసాంధ్రులు.. సంపన్నులు పీ-4లో భాగస్వాములై.. నియోజక అభివృద్ధికి సహకరించాలి : ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 14**

రాష్ట్రాన్ని పాలిస్తున్నది జవాబుదారీ ప్రభుత్వమని, ప్రజలు ఐక్యంగా ఉండి ప్రభుత్వ పథకాలతో పాటు, అభివృద్ధి నిధులు సాధించుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. నాదెండ్ల మండలంలోని నాదెండ్ల, తూబాడు, జంగాలపల్లి గ్రామాల్లో సోమవారం ఆయన సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ప్రత్తిపాటి, తూబాడులో రూ.15 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు, డ్రైనేజ్ లు, రూ.20.80 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ ను ప్రారంభించారు. రూ.6 లక్షలతో నాదెండ్ల పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ నగర్ కు వేసే మంచినీటి పైప్ లైన్ పనులకు శంఖుస్థాపన చేసిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు.

**జగన్ రాష్ట్రాన్ని దివాళా తీయించినా.. ప్రజల సంతోషం కోసం చంద్రబాబు కష్టపడుతున్నారు**

జగన్ దెబ్బకు పూర్తిగా దివాళా తీసిన రాష్ట్రాన్ని చంద్రబాబు ఏవిధంగా గట్టెక్కిస్తున్నారో, ప్రజల ముఖాల్లో ఆనందం కోసం సంక్షేమపథకాలు ఎలా అమలుచేస్తున్నారో అందరూ ఆలోచించాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రతి తల్లి తన బిడ్డల చదువులకోసం పడే కష్టాన్ని గుర్తించే మంత్రి లోకేశ్ అర్హత కలిగిన ప్రతి మహిళకు తల్లికి వందనం ఆర్థికసాయం అందిస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. జగన్ ఐదేళ్లపాటు ప్రజల ముఖం కూడా చూడలేదని, కానీ చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ లు ఎప్పుడూ ప్రజల్లోనే ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తున్నారన్నారు.

**లిఫ్ట్ ల నిర్వహణను ప్రైవేట్ సంస్థకు అప్పగించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తాం..**

నియోజకవర్గంలోని 55 లిఫ్ట్ లను సక్రమంగా నిర్వహించేలా ఒక ప్రైవేట్ సంస్థకు అప్పగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామన్న ప్రత్తిపాటి, జనం అభిప్రాయాల ప్రకారమే నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇప్పటికే కాలువలు, వాగులను బాగుచేయడం జరిగిందన్నారు. 2019 ఎన్నికల్లో చేసిన పొరపాటు ప్రజలు మరలా చేయకూడదని, ముక్కూ..ముఖం తెలియనివారికి కొందరు ఓటేస్తే, అందరూ నష్టపోయారని ప్రత్తిపాటి తెలిపారు. ఇప్పటికీ అభివృద్ధి గురించి ఆలోచించకుండా, కొంతమంది దోపిడీదారులకే వంతపాడుతున్నారని, అలాచేసే వారు మరింత నష్టపోతారని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

**చంద్రబాబు నాయకత్వంతోనే రాష్ట్రానికి మేలన్న పవన్ వ్యాఖ్యలపై ఆలోచించండి**

చంద్రబాబు సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెంది భూములధరలు పెరుగుతాయని, పంట ఉత్పత్తులకు మంచి ధరలు లభించి రైతులు బాగుపడతారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. నాయకులు.. ప్రజలు ఐక్యంగా లేకపోతే వారితో పాటు భావితరాలు కూడా నష్టపోతాయనే వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. రాష్ట్రం... ప్రజలకోసమే చంద్రబాబు నాయకత్వాన్ని బలపరుస్తున్నాను అన్న పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై అందరూ ఆలోచించాలన్నారు.

**నాదెండ్ల ప్రజలకు ఒక్క నెలలోనే రూ.2కోట్ల లబ్ధికలిగింది..**

ఒక్క నాదెండ్ల గ్రామ ప్రజలకే ఒక నెలలోనే రూ.2కోట్లకు పైగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత కూటమిప్రభుత్వానిదని ప్రత్తిపాటి చెప్పారు. ఈ లెక్కన రాష్ట్రంలోఎన్ని గ్రామాలుంటాయో.. ఎందరు ప్రజలకు... ప్రభుత్వం ఎంత సాయం అందిస్తోందో ఆలోచించాలన్నారు. ఆర్థిక సమస్యలున్నా కేవలం ప్రజల సంతోషం కోసమే ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలతో పాటు.. మరెన్నో పథకాలు అమలు చేస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. నాదెండ్లకు చెందిన ఎన్నారైలు పీ-4లో భాగస్వాములై పేదకుటుంబాలకు అండగా నిలవాలని ప్రత్తిపాటి కోరారు. నియోజకవర్గంలో పేదకుటుంబాలు ఆర్థికంగా బలపడితే, చిలకలూరిపేట









అభివృద్ధిలో భాగస్వాములైనట్టేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. నాదెండ్ల గ్రామం అభివృద్ధిలో ఇతర గ్రామాలకు రోల్ మోడల్ గా నిలవాలంటే ప్రజలంతా ఒకే తాటిపై ఉండాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, నల్లమోతు హరిబాబు, బసవయ్య, దగ్గుమల్లి సాంబయ్య, యాసిన్, వెంకటేశ్వర్లు, చెన్నుపాటి, నాగేశ్వరరావు, ఇన్నారెడ్డి, జ్ఞాన్ రెడ్డి, రాజు, సౌరెడ్డి, లక్ష్మీ రెడ్డి, కొండలు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ భవన్ స్థలాన్ని బీసీలకే కేటాయించాలి

### - వైఎస్ఆర్ కాంగ్రెస్ డిమాండ్





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 14**

పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సోమవారం నాడు కలెక్టరేట్ ముందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, నరసరావుపేట జిల్లా కేంద్రమైన తర్వాత బీసీ భవన్ ఏర్పాటు చేయాలని, అన్ని బిసి సామాజిక వర్గాల వారు వచ్చి కోరడం జరిగిందనీ, వారి అభ్యర్థన మేరకు 2022లో కలెక్టర్ ని స్థలం కొరకు అభ్యర్థించగా అప్పటి కలెక్టర్ సూచనల మేరకు ఎమ్మార్వో 15 సెంట్ల స్థలం కేటాయించడం జరిగిందనీ చెప్పారు. అప్పుడు నిధులు సమకూర్చుకునే ప్రయత్నంలో ఉండగా ఎన్నికలు రావడంతో నిధులు కేటాయించలేని పరిస్థితిలో నిర్మాణం పూర్తి చేయలేకపోవడం జరిగిందని అన్నారు. ఇప్పుడు బీసీభవన్ కు కేటాయించిన 15 సెంట్ల స్థలంలో ఐదు సెంట్ల స్థలాన్ని అంగన్వాడీ కేంద్ర బిల్డింగ్ నిర్మాణానికి కేటాయించడం జరిగింది. గతంలో బీసీ భవన్ కొరకు కేటాయించిన స్థలం ఏదైతే ఉందో, అది బీసీ లకే ఉంచాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర బీసీ శాఖ మంత్రివర్యులు సవితమ్మ కూడా ప్రతి జిల్లాకు బీసీ భవన్ ఏర్పాటు చేయాలని వేదిక మీద నుంచి చెప్పడం జరిగిందని, ఈ 15 సెట్ల స్థలాన్ని బీసీ భవన్ కేటాయించాలని, అంగన్వాడీ బిల్డింగ్ కు మరియు తూనికలు కొలతలు శాఖ కు కేటాయించిన స్థలంలో తగ్గించి కొంత స్థలం అంగన్వాడీ బిల్డింగ్ కేటాయించాలని, బీసీ భవన్ స్థలాన్ని అంతే ఉంచాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ విషయంపై కలెక్టర్ ని సంప్రదించగా కలెక్టర్ కూడా దానికి సానుకూలంగా స్పందించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారన్నారు. ఈ రాష్ట్రంలో బీసీలు 50% నుంచి 60% వరకు ఉన్నారు, వారు ఏదైనా సమావేశం పెట్టుకోవాలంటే ఇతర కార్యక్రమాలైనా చేసుకోవాలంటే, జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో బీసీ భవన్ ఉండటం చాలా మంచిది, జిల్లా కేంద్రమైన తర్వాత అనేక ప్రాంతాల నుంచి బీసీలు ఇక్కడికి వస్తుంటారు వారికి ఎంతో అవసరంగా ఉంటుందన్నారు. ఈ బీసీ భవన్ కు నిధులను అప్పట్లో ప్రస్తుత ఎంపీని కూడా అడగటం జరిగిందని అయితే ఎన్నికలు రావడం వల్ల నిధులు కేటాయించలేకపోవడం వల్ల నిర్మాణం ప్రారంభించలేకపోయామన్నారు. రానున్న రోజుల్లో ఆ స్థలంలో బిసి భవన్ బిల్లింగ్ కట్టుకునే కార్యక్రమం చేస్తామనీ, ఇక్కడ ఎమ్మెల్యే కూడా బీసీ వర్గానికి చెందినవారనీ, దయచేసి గతంలో బీసీ భవన్ కు కేటాయించిన స్థలం ఏదైతే ఉందో దాన్ని అధికారులతో మాట్లాడి ఆ స్థలాన్ని బీసీలకు కేటాయించేలాగా మీరు చర్యలు తీసుకోవాలని మా అందరి తరపున బీసీ సామాజిక వర్గం తరఫున నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఒకసారి స్థలం కేటాయించిన తర్వాత అది వెనక్కి తీసుకుంటే తిరిగి మరలా కేటాయించే కార్యక్రమం జరగదనీ, అందులో నరసరావుపేటలో ప్రభుత్వ స్థలాలు చాలా తక్కువగా ఉన్నాయన్నారు. గతంలో 34 ఎకరాలు కలెక్టర్ ఆఫీసుకు కేటాయించామని, దానిలో ఎస్పీ ఆఫీసుకి 15 ఎకరాలు ఇచ్చినప్పటికీ, ఇంకా 19 ఎకరాలు కలెక్టర్ ఆఫీస్ నిర్మాణం కొరకు ఉంటుందని అన్నారు. ఇందులో ఈ ఆఫీసులన్నిటికీ స్థలం కేటాయించుకోవచ్చు, బీసీ భవన్ కు సావిత్రిబాయి పూలే పేరు పెట్టాలన్నారు. ఈ స్థలానికి ఫెన్సింగ్ వేసి కాపాడుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. త్వరలోనే డిసి భవన్ నిర్మాణం ప్రారంభిస్తామని కాబట్టి బీసీ భవన్ కు కేటాయించిన స్థలాన్ని బీసీల కొరకే ఉంచాలని, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ని మరియు శాసనసభ్యులు అరవింద్ బాబు ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ కరీముల్లా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంటలెక్చువల్ విభాగం కార్యదర్శి మరియు బీసీ సామాజిక నేత తెలుగు మద్దిలేటి స్వామి మాస్టర్, పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు బీసీ సంఘం నేత అచ్చి శివకోటి, మరియు పలువురు బీసీ సామాజిక వర్గాల నేతలు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఆకలి నివారించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం-ఆనందబాబు

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 14**





పేద ప్రజలకు ఆకలి తీర్చుటమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన నాటినుండి రాష్ట్రంలో 113 నియోజకవర్గాల్లో కొనసాగుతున్న అన్నా క్యాంటీన్లను ప్రతి నియోజకవర్గానికి విస్తరించేందుకు కృషి చేస్తోందని వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లో మానేపల్లి వారి ధర్మ చెరువు స్థలములో అన్నా క్యాంటీన్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే ఆనందబాబు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూను గుంట్ల సాయిబాబా అధ్యక్షత వహించారు. శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ అక్టోబర్ రెండవ తేదీ నాటికి భవన నిర్మాణం పూర్తి కావాలనే ఉద్దేశం ఆయన కాంట్రాక్టర్కు తెలిపారు.ఈ నిర్మాణాన్ని పూర్తి చేసే విధంగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. 2019 వ సంవత్సరంలోనే అన్నా క్యాంటీన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని పనులు ప్రారంభం కానున్న దశలో ఎన్నికల కోడ్ రావడంతో పనులు నిలిచిపోయాయని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రం మొత్తం మీద ఉన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు.ప్రక్కన ఉన్న తమిళనాడు రాష్ట్రంలో జయలలిత ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చేసిన కార్యక్రమాలను ప్రస్తుత ప్రభుత్వం కంటిన్యూ చేస్తుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు.వైసీపీ ప్రభుత్వ సమయంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లు పేద వర్గాలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతున్నామని అదేవిధంగా భట్టిప్రోలు బడుగు బలహీన వర్గాలు ఉన్న ప్రాంతం అనే ఉద్దేశంతో వేమూరు నియోజకవర్గంలో ప్రథమ స్థానం భట్టిప్రోలు కేటాయించడం జరిగిందని రానున్న రోజుల్లో మరో చోట నిర్మాణం చేస్తామని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పేద వర్గాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అన్నా క్యాంటీన్ కు ఐదు సెంట్లు స్థలం ఇచ్చిన మానేపల్లి కుటుంబ సభ్యులను తూనుగుంట్ల సాయిబాబా సూచనల మేర ఎమ్మెల్యే ఆనందబాబు స్థల దాతలకు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ము మ్మనేని వెంకటసుబ్బయ్య వేమూరు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు వంగా సామిరెడ్డి వేమూరు మార్కెటింగ్ యాడ్ చైర్పర్సన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి జెడ్పీటిసి తిరువేదుల ఉదయభాస్కరి,వాకా శేషుబాబు,భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 'గోడ' దూకిన సీఎం.. ఆ రాష్ట్రంలో హీటెక్కిన అమరుల సంస్మరణ రాజకీయం



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత దేశంలోని మిగతా రాష్ట్రాలతో పోలిస్తే ఆ రాష్ట్రం చాలా భిన్నం.. అసలు అక్కడ ప్రజలకు ఆధార్ కార్డు ఉండదు.. ఏమాత్రం పరిస్థితులు ఉద్రిక్తంగా మారినా ఆంక్షలు అమల్లోకి వచ్చేస్తాయి.. ఇలాంటి రాష్ట్రంలో గత ఏడాది ఎన్నికలు జరిగాయి.. కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్న పార్టీ విజయం సాధించి.. అధికారం చేపట్టింది.కశ్మీర్ లో రాజకీయం వేడెక్కింది. ఫలితంగా మళ్లీ వార్తల్లో నిలిచింది. ఆ రాష్ట్ర అమరవీరుల దినోత్సవం సాక్షిగా రగడ మొదలైంది. ఈ దినోత్సవం పాటించకుండా అధికార, ప్రితపక్ష నేతలపై లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆంక్షలు విధించడం వివాదానికి దారితీస్తోంది. ఈ మేరకు హౌస్ అరెస్టులు, ఆంక్షలు విధించడాన్ని కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఇప్పటికే ఖండించారు. కేంద్ర ప్రభుత్వం తీరు సిగ్గుచేటని కూడా మండిపడ్డారు.బ్రిటిష్ పాలనలో ఉండగా.. 1931 జూలై 13న అప్పటి కశ్మీర్ రాజు హరిసింగ్ కు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న వారిపై బ్రిటిష్ సైనికులు కాల్పులు జరిపారు. ఇందులో 21 మంది చనిపోయారు. వీరి సంస్మరణను ఒమర్.. మరో జలియన్ వాలాబాగ్ గా అభివర్ణించారు. ముస్లింలు అయినందుకే వారిని విలన్ లుగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. అలాంటివారి సమాధులను సందర్శించే అవకాశం ఇవ్వకపోవడాన్ని తప్పుబట్టారు.కశ్మీర్ అమరవీరుల దినోత్సవం పాటించకుండా.. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా యంత్రాంగం పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలను హౌస్ అరెస్టు చేయించింది. ప్రతిపక్ష నేతలను కూడా అనుమతించలేదు. జూలై 13న ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని ఆదేశాలిచ్చారు. రాజధాని శ్రీనగర్ లోని పలు ప్రాంతాల్లో ఆంక్షలు విధించారు. మజార్-ఎ-షుహాదా (అమరుల శ్మశానవాటిక)కు వెళ్లేందుకు అనుమతి నిరాకరించింది. తమ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.దీనిని ఉల్లంఘిస్తూ.. సీఎం ఒమర్ అబ్దుల్లా.. మజార్-ఎషుహాదా (అమరుల శ్మశాన వాటిక) గోడను దూకారు. ఆయన ప్రార్థనలు చేయడానికి వెళ్తుండగా భద్రతా దళాలు అడ్డుకున్నాయి. దీంతో సీఎం స్వయంగా మజార్-ఎ-షుహాదా గోడ ఎక్కి లోపలకు దూకారు. అమరవీరులకు నివాళి అర్పిస్తూ ప్రార్థనలు చేశారు. ఈ మేరకు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## ట్రోల్స్ చిక్కుల్లో పవన్ కల్యాణ్ ..!



**హైదరాబాద్ పెన్ పవర్:** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో తీవ్ర స్థాయిలో ట్రోల్స్ ను ఎదుర్కొంటున్నారు. ఆయన చేస్తున్న ప్రసంగాలు, తీవ్ర విమర్శలు వంటివి నెటిజన్లకు ఆటపట్టుగా మారాయని చెప్పాలి. ఒక్కొక్క సందర్భంలో ఒక్కొక్క రకంగా మాట్లాడుతున్న పవన్ కళ్యాణ్ వ్యవహార శైలి నిజానికి.. జనసేన నాయకులకు కూడా మింగుడు పడడం లేదనే చెప్పాలి. ఏదైనా ఒక విషయంపై మాట్లాడాల్సి వచ్చినప్పుడు చాలా జాగ్రత్తగా మాట్లాడాలి. అదేవిధంగా గతంలో మాట్లాడిన మాటకు ప్రస్తుతం మాట్లాడే మాటకు మధ్య పొంతన ఉండేలా చూసుకోవాలి.కానీ, ఈ విషయంలో పవన్ కళ్యాణ్ చాలా సందర్భాల్లో దారి తప్పుతున్నారనేది నెటిజన్లు చేస్తున్న ట్రోల్స్ ను బట్టి స్పష్టంగా తెలుస్తోంది. గతంలో హిందీ భాష పై తీవ్ర విమర్శలు గుప్పించిన పవన్ ఇటీవల కాలంలో మాత్రం హిందీని ప్రశంసిస్తున్నారు. బిజెపిని భారతీయ జనతా పార్టీ కాదని అది హిందీ జనతా పార్టీ అని పేర్కొన్న పవన్ కళ్యాణ్ గత ఎన్నికల సమయంలో బిజెపితో పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళ్లారు. దీనిపై అప్పట్లోనే ట్రోల్స్ వచ్చాయి. ఇక ఇటీవల కాలంలో హిందీని ఆయన పూర్తిగా భుజాల మీద ఎక్కించుకున్న పరిస్థితి ఉంది.

బిజెపి నాయకుల కంటే ఎక్కువగా కూడా పవన్ కళ్యాణ్ హిందీ ప్రచారం చేస్తున్నారనే మాట సోషల్ మీడియాలో ఎక్కువగా వినిపిస్తోంది. హిందీని ఒకప్పుడు విమర్శించిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు హిందీ నేర్చుకుంటే తప్పేముంది.. దీనివల్ల మనకి కమ్యూనికేషన్ పెరుగుతుందని చెప్పుకొస్తున్నారు. త్రిభాషా సూత్రాన్ని సమర్థిస్తున్నారు. ఒకప్పుడు ఇదే పవన్ కళ్యాణ్ త్రిభాషా సూత్రాన్ని తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. విమర్శించారు. బీజేపీ నాయకులపై తీవ్రస్థాయిలో విమర్శలు కూడా గుర్తించారు.కానీ.. ఇప్పుడాయన దాన్ని సమర్థిస్తున్నారు. ఇక, సనాతన ధర్మం విషయానికి వస్తే ఈ విషయంలో కూడా పవన్ కళ్యాణ్ విమర్శలు పాలయ్యారు. ఒకప్పుడు తనకు మతం లేదని కులం లేదని తాను సిద్ధాంతాలకు మాత్రమే విలువ ఇస్తానని చెప్పారు. ఈ క్రమంలోనే చేగువేరా.. లెనిన్ వంటి వారిని తనకు ఆదర్శంగా చెప్పుకొచ్చారు. అంతేకాదు తన ఇంట్లో తల్లి మాత్రమే పూజలు చేస్తారని తన తండ్రి సనాతన ధర్మానికి వ్యతిరేకంగా ఉంటారని ఆయన పలు సందర్భాల్లో 2014-19 చెప్పుకొచ్చారు.కానీ, తిరుపతి లడ్డు విషయంలో కావచ్చు తిరుపతిలో జరిగిన తొక్కిసలాట అంశంలో కావచ్చు ఆయన పూర్తిగా సనాతన ధర్మానికి మద్దతిస్తూ కాషాయ వస్త్రాలు ధరించి ఏకంగా దీక్ష కూడా చేశారు. ఈ పరిణామం కూడా పవన్ కళ్యాణ్‌ను ట్రోల్స్‌కు గురయ్యేలా చేసింది. ఇక మరో ముఖ్య విషయం.. తను పుట్టి పెరిగిన ప్రాంతానికి సంబంధించి ఒక్కొక్క వేదికపై ఒక్కొక్క రకంగా చేస్తున్న వ్యాఖ్యలు కూడా నటిజెన్లకు ఆటవిడుపుగా మారింది. ఎక్కడికి వెళ్తే అక్కడ ఆయన నేనిక్కడ పుడితే బాగుండేది అని వ్యాఖ్యానించడం.. గతంలో తను కర్నూల్ లో పెరిగానని, నెల్లూరులో పుట్టానని, పాలకొల్లులో చదివానని ఇట్లా రకరకాలుగా ఒక సంబంధం లేనటువంటి వ్యాఖ్యలు చేయడం పట్ల నెటిజన్లు పదేపదే ట్రోల్స్ చేస్తున్నారు.%--%సరే దీనివల్ల ఏం జరుగుతుంది? ఏదో మా నాయకుడు ఇలా అన్నంత మాత్రాన మాకు ఒరిగేది ఏంటి%--% అని కొంతమంది జనసేన నాయకులు అనుకుంటే అనుకుని ఉండొచ్చు. కానీ, ఒక కీలక పార్టీకి అధినేతగా ఉన్న వ్యక్తి, పదేపదే ఇలా ట్రోల్స్‌కు గురి అయితే రేపు ప్రజల్లో ఆయన పట్ల వ్యతిరేక భావన పెరిగే అవకాశం ఉంటుందన్నది పరిశీలకుల అంచనా. కాబట్టి, భవిష్యత్తులో మాట్లాడేటప్పుడు గానీ, ప్రసంగాలు చేసేటప్పుడు గాని ఒకటికి రెండుసార్లు ఆలోచించుకుని అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. ఒక పార్టీ అధినేతగా పవన్ కు ఇది చాలా ముఖ్యమైనది పరిశీలకుల భావన.

# విలక్షణ నటనకు పెట్టని కోట!



**హైదరాబాద్ పెన్ పవర్:** వెండితెరపై విలక్షణమైన నటనని ప్రదర్శించే నటులు చాలా అరుదు. ఒక్కో నటుడికి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. అయితే నటనకు పెట్టని కోటగా పేరు తెచ్చుకున్న కోట శ్రీనివాసరావు మాత్రం ఇందుకు భిన్నం. ఎందుకంటే కమెడియన్‌గా నవ్వులు పూయించగలడు..అదే టైమ్‌లో కర్కశమైన విలనిజాన్ని ఒలికించగలడు..తండ్రిగా, తాతగా తనదైన మార్కు నటనతో ఆకట్టుకోగలడు. కంటతడి పెట్టించగలడు. హలో బ్రదర్‌లో తన సహాయకుడిని టార్చర్ చేసే పాత్రలో కనిపించినా చివరికి కంటతడి పెట్టించారు.

**మండలాదీశుడు - తో వివాదాల్లోకి...**

గణేష్%-%లో విలనిజానికి సరికొత్త భాష్యం చెప్పి ఔరా అనిపించారు. %-%మండలాదీశుడు%-%లో కోట చేసిన పాత్ర ఆయన నట ప్రస్థాన్ని మరో మలుపు తిప్పింది. కెరీర్ ప్రారంభంలో ఇలాంటి సాహసోపేతమైన పాత్రలో కోట కనిపించడం చర్చనీయాంశం అయింది. ఆయనకున్న గట్స్‌కు ఈ క్యారెక్టర్ నిదర్శనంగా నిలిచి అందరిని ఆశ్చర్యపరిచింది. ఇది నందమూరి తారాక రామారావు పారడీ సినిమా. ఇందులో ఎన్టీఆర్ క్యారెక్టర్‌ని పోలిన పాత్రలో కోట నటించి తనదైన మార్కు నటనతో షాక్ ఇచ్చారు.

ఈ సినిమా వచ్చే నాటికి లెజెండరీ నటుడు, స్వర్గీయ ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. అలాంటి సందర్భంలో కోట ఆయన క్యారెక్టర్‌ని పోర్ట్రే చేయడం అంటే మామూలు విషయం కాదు. ఓ కొత్త నటుడు ఎన్టీఆర్ క్యారెక్టర్‌ని చేయాలంటే చాలా గట్స్ ఉండాలి. అందులోనూ ఎన్టీఆర్‌ని నెగెటివ్‌గా చూపించే క్యారెక్టర్. రేపు దీని వల్ల తన కెరీర్ ఏమౌతుందో తెలియదు. ఇది తెలిసి కూడా కోట -మండలాదీశుడు - లో నటించడం అప్పట్లో పెద్ద చర్చకు దారితీసింది. కోట ఈ క్యారెక్టర్‌ని తెలిసి చేశారో తెలియక చేశారో తెలియదు కానీ చాలా బ్రిలియంట్‌గా ఆ పాత్రకు ప్రాణం పోశారు.

అయితే ఈ సినిమాలో నటించడం వల్ల అప్పట్లో కోట శ్రీనివాసరావు కెరీర్ పరంగా ఎన్నోఇబ్బందుల్ని ఎదుర్కొన్నారు. లెజెండరీ నటుడు ఎన్టీఆర్ హార్డ్ కోర్ ఫ్యాన్స్ కారణంగా కోటకు అవకాశాలు రావడం గగనంగా మారింది. ఎంతగా అంటే అభిమానులు కోటకు చుక్కలు చూపించేంత. ఒక సందర్భంలో విజయవాడ రైల్వే స్టేషన్‌లో రైలు కోసం ఎదురు చూస్తున్న క్రమంలో ఎన్టీఆర్ అభిమానుల ఆగ్రహం ఎలా ఉంటుందో కోటకు తెలిసి వచ్చింది. అయితే అలా తనని ద్వేషించిన విజయవాడలోనే కోట ఎమ్మెల్యేగా గెలవడం విశేషం. ఒకానొక సందర్భంలో %-%మండలాదీశుడు%-% కారణంగా తాను ఎలాంటి ఇబ్బందుల్ని ఎదుర్కొన్నాడో తన సన్నిహితులు, ఫ్రెండ్స్ దగ్గర కోట బయటపడ్డారట. చాలా విపత్కర పరిస్థితుల్ని ఫేస్ చేశానని వాపోయారట. ఇంతగా ఎన్టీఆర్ అభిమానుల నుంచి ఇబ్బందుల్ని ఎదుర్కొన్న కోటకు అన్నగారి నుంచి మాత్రం ప్రశంసలు దక్కాయట. ఒకానొక సందర్భంలో కోట .. ఎన్టీఆర్‌ను కలిశారట. ఆ సందర్భంగా ఆయన అన్నమాటలు కోట ఎలాంటి నటుడో ప్రపంచానికి తెలిసింది. నువ్వు అద్భుతమైన నటుడివని నేను విన్నాను%-% అని ఎన్టీఆర్ అన్నారట. ఆ మాటలు విన్న కోట వెంటనే కిందికి వంగి ఎన్టీఆర్ కాళ్లకు వినయంగ నస్కరించారట.

**బహుముఖ ప్రజ్ఞాశాలి...**

నటనకు పెట్టని కోటగా పేరు తెచ్చుకున్న కోట ఓ బహుముఖ ప్రజ్ఞాశాలి. ఎంచుకున్న ప్రతిపాత్రలోనూ తనదైన ముద్ర వేస్తూ ప్రత్యకతను చాటుకుంటూ ప్రత్యేక గుర్తింపుని సొంతం చేసుకున్నారు. ప్రతిఘటన, గాయం, గణేష్ వంటి సినిమాల్లో తెలంగాణ యాసలో ఆయన పలికించిన విలనీ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది. శత్రువు, సర్కార్ వంటి సినిమాల్లో తనదైన విలక్షణమైన విలనీని ప్రదర్శించి ఇలాంటి పాత్రలు కోటకే సాధ్యం అనిపించారు.

విలనిజాన్ని ఏ స్థాయిలో పండించారో కామెడీని కూడా అదే స్థాయిలో పండించి ఇలా భిన్నమైన క్యారెక్టర్లకు పెట్టని కోట అనిపించుకున్నారు. కామెడీ క్యారెక్టర్లలో హలో బ్రదర్, మనీ, అహనా పెళ్లంటా, గోవిందా గోవిందా వంటి సినిమాల్లో కనిపించి అలరించారు. డార్క్ కామెడీ, స్లాప్‌స్టిక్ కామెడీ రోల్స్‌తో ఫ్రెష్ కామెడీని అందించారు. కోట రెగ్యులర్ క్యారెక్టర్లకు భిన్నంగా అతడు, ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, రేపటి పౌరులు, అనగనగ ఒకరోజు వంటి తదితర సినిమాల్లో కనిపించారు. విలన్ పాత్రల నుంచి కామెడీకి, కామెడీ నుంచి సెటైరికల్, సెంటిమెంట్ క్యారెక్టర్లకు ..ఇలా విభిన్నతను చూపించి నటుడిగా ఎవరూ చేయలేని పాత్రల్లో కనిపించి అందరు అవాక్కయ్యేలా చేశారు. ఏ పాత్ర చేసినా అది చిన్నదా పెద్దదా అని కాకుండా దానికి తాను ఎంత వరకు న్యాయం చేశాననే కోణంలో ఆలోచేవారే కానీ ఏనాడూ చిన్న క్యారెక్టర్ అని ఫీలవలేదు.

**కోట నాన్ లోకల్ నినాదం..**

కోటకు చాటున మాట్లాడటం తెలియదు. ఏది మాట్లాడినా స్ట్రెయిట్ ఫార్వర్డ్‌గానే మాట్లాడే తత్వం కోట సొంతం. సొంత భాషకు చెందిన నటీనటులని పక్కన పెట్టి పరభాషా నటులకు అవకాశాలు పెరుగుతున్న క్రమంలో కోట తన గళాన్ని బలంగా వినిపించారు. ఏ వేదిక లభించినా మన వాళ్లని చులకనగా చూస్తున్నారని, మన వాళ్లని పక్కన పెట్టి ప్రాంప్టింగ్ ఇస్తూ భాష తెలియని వాళ్లకు అవకాశాలు ఇస్తున్నారని ఇండస్ట్రీ వర్గాలని ఓపెన్‌గా నిలదీసిన తత్వం కోటది. ఏ భాషలోకి వెళ్లిన స్థానికులకే పెద్ద పీట వేస్తున్నారని, కానీ మన వాళ్లు మాత్రం ఇతర భాషల నటీనటులకు, టెక్నీషియన్‌లకు అవకాశాలు ఇస్తున్నారని నిలదీశారు. భాష రాని వాళ్లకు ఎందుకు అవకాశాలు ఇస్తున్నారని, దాని వల్ల మన వాళ్లు అవకాశాలు కోల్పోతున్నారని ధ్వజమెత్తారు. దీంతో కోట నాన్ లోకల్ నినాదం అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. అయితే కోట మాత్రం తమిళం, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో కీలక పాత్రల్లో నటించి అక్కడ కూడా మంచి పేరు తెచ్చుకోవడం విశేషం.

**విమర్శలు ఎదుర్కొన్న చోటే...**

మండలాదీశుడు%-% సినిమా కోటకు ఒక దశలో నైట్ మేర్‌గా మారింది. ఇందులో స్వర్గీయ నందమూరి తారక రామారావు పాత్రలో కనిపించి ఆశ్చర్యపరిచారు. ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేస్తున్న సమయంలోనే ఆయనని నెగెటివ్‌గా పోర్ట్రే చేస్తూ ఈ మూవీ చేశారు. అలా ఆ నెగెటివ్ క్యారెక్టర్‌లో భీమ్ రావుగా కోట నటించారు. బ్రతికున్న వ్యక్తి క్యారెక్టర్ కదా హిట్ అయితే మంచి పేరొస్తుందని నటించారట. అదే ఆయనకు తీవ్ర ఇబ్బందుల్ని తెచ్చి పెట్టింది. ఏడాది పాటు సినిమాలు లభించక తీవ్ర ఇబ్బందుల్ని ఎదుర్కొన్నారు. విజయవాడలో %-%మండలాదీశుడు%-%లో నటించిన కారణంగా అవమానాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. పెద్ద సంఖ్యలో విజయవాడ రైల్వే స్టేషన్‌లో గుమిగూడిన ఎన్టీఆర్ అభిమానుల ఆగ్రహాన్ని కోట రుచి చూడాల్సి వచ్చిందట. అయితే విమర్శలు, చీత్కారాలు ఎదుర్కొన్న చోటే కోట ఎమ్మెల్యేగా గెలిసి అందరిని ఆశ్చర్యపరిచారు. భారతీయ జనతా పార్టీ తరుపున విజయవాడ వెస్ట్ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తరువాత రాజకీయాల్లో ఎక్కువ కాలం కొనసాగలేక సినిమాలకే పరిమితమయ్యారు.

**దేవుడు అన్నీ ఇచ్చాడు కానీ...**

నటుడిగా కోట ఎన్నో మైలురాళ్లని అధిరోహించారు కానీ బ్రతుకు సాగరంలో మాత్రం వెనబడిపోయారు. భార్య రుక్మినికి 1973లో డెలివరీ అయినప్పుడు ఆమె తల్లి మరణించారట. ఆ షాక్ కారణంగా తను 30 ఏళ్ల పాటు తనని గుర్తు పట్టలేదని, మానసిక కుంగుబాటుకు గురైందని ఓ సందర్భంలో కోట చెప్పారు. ఓ ప్రమాదంలో కూతురు కాలు కోల్పోయింది. ఆ తరువాత పెళ్లి కుదిరి సంతోషంగా ఉన్న సందర్భంలోనే ఆయన తనయుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం కోటను మానసికంగా కృంగదీసింది.

ఈ విషాదాల గురించి కోట ఓ సందర్భంలో ఇలా చెప్పుకొచ్చారు. దేవుడు నాకు అన్నీ ఇచ్చాడు. ఫేమ్‌ని, డబ్బుని అందించాడు. అయితే నా మానసిక ప్రశాంతతను మాత్రం తీసుకుపోయాడు. నా కొడుకుని తీసుకుపోయాడు. నా కూతురుని అవిటి దాన్ని చేసి ఎంతో శోకాన్నిచ్చాడు. ఈ సందర్భంగా ఆ దేవుడిని ఒక్కటే ప్రార్థిస్తున్నా.. వచ్చే జన్మలో అయినా నాకు ప్రశాంతమైన వ్యక్తిగత జీవితాన్ని అందించమని%-% అన్నారు.

# పుంగనూరు తమ్ముళ్ల అసంతృప్తి.. ఏం జరుగుతోంది ..!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని కీలకమైన నియోజకవర్గం పుంగనూరు. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కూటమి పార్టీలకు ప్రజలు అనుకూలంగా ఓటు వేసినా పుంగనూరు నియోజకవర్గంలో మాత్రం వైసిపి విజయం దక్కించుకుంది. మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరు నియోజకవర్గంలో మరోసారి వరుస విజయాలు దక్కించుకున్నారు. నిజానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నియోజకవర్గాలకు పుంగనూరు నియోజకవర్గానికి భిన్నమైన వాతావరణం ఉంది. గడిచిన ఎన్నికల్లో రామచంద్రారెడ్డి పేరుతో దాదాపు నలుగురి నుంచి ఐదుగురు వరకు పోటీలు చేశారు. అంటే ఒక రకంగా రామచంద్రారెడ్డిని ఓడించాలన్నది అన్ని పార్టీల ధ్యేయం. అయినప్పటికీ ఆయన విజయం సాధించారంటే ప్రజల్లో ఆయనకు ఉన్నటువంటి బలం కావచ్చు, లేదా ఎన్నికల మేనేజ్మెంట్ పై ఆయనకు ఉన్న పట్టు కావచ్చు. ఏదైనా కూడా పుంగనూరు నియోజకవర్గంలో పెద్దిరెడ్డి మరోసారి విజయం సాధించారు. కానీ ఆయన విజయం ఎలా ఉన్నా.. పెద్దిరెడ్డి వ్యవహారంపై మాత్రం టిడిపి నాయకులు అంతర్గతంగా ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు.




వైసీపీ అధికారంలో ఉండగా పుంగనూరులో టిడిపి జెండా కనిపించడానికి వీల్లేదు అన్నట్టుగా పెద్దిరెడ్డి వ్యవహరించాలని, కనీసం కార్యక్రమాలు చేసుకునేందుకు కూడా అనుమతులు ఇవ్వలేదని, టిడిపి జెండా కనిపిస్తే చాలు జైలుకే అన్నట్టుగా పోలీసులు సైతం తమపై ఉక్కు పాదం మోపారని చెబుతున్నా రు. అటువంటి నియోజకవర్గంలో ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉన్నా.. కూడా ప్రశాంతంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వర్గీయులు అనుచరులు కార్యకలాపాలు నిర్వహించుకుంటున్నారు అన్నది టిడిపి నాయకులు అంతర్గత సంభాషణలో చేస్తున్న వ్యాఖ్యలు.ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడాన్ని వారు తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఉన్నట్టుండి పెద్దిరెడ్డిని అరెస్టు చేయమని గాని పెద్దిరెడ్డిపై లేనిపోని కేసులు పెట్టమని కోరడం కానీ వారి విధానం కాదు. కానీ తమను ఇబ్బంది పెట్టిన పెద్దిరెడ్డి వర్గీయులు ప్రశాంతంగా కార్యక్రమాలు చేసుకుంటుంటే కూటమి ప్రభుత్వం నాయకులు చోద్యం చూస్తున్నారనేది వారి వాదన. నిజానికి పుంగనూరులో ఒకప్పుడు టిడిపి కార్యక్రమాలు గాని టిడిపి జెండా ఎగరడం కానీ లేదనేది వారు మరోసారి గుర్తు చేస్తున్నారు. పుంగనూరు నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరాలి అంటే ప్రాణాలు పోయే పరిస్థితిని కూడా ఎదిరించి గత ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేశామని చెబుతున్నారు.

ఇప్పుడైనా పార్టీ బలోపేతం కావాలంటే పార్టీ పుంజుకోవాలంటే పెద్దిరెడ్డిని సైలెంట్ చేసే కార్యక్రమాలకు తెరతీయాలని వారు సూచిస్తున్నారు. ఇలాగే వదిలేస్తే పుంగనూరులో టిడిపి ఎప్పటికీ బలపడటం అనేది కష్టం అని చెబుతున్నారు. ఇదే విషయంపై తాజాగా ఆదివారం భేటీ అయిన స్థానిక నాయకులు కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును విమర్శలు గుర్తించారు. పెద్దిరెడ్డి పై మదనపల్లి ఫైళ్ల కేసుతోపాటు అటవీ భూముల కేసు కూడా ఉందని కానీ అవి ఏవీ పైకి రాకుండా ఎందుకు తొక్కి పెడుతున్నారు అనేది వారు అడుగుతున్న ప్రశ్న. ఏది ఏమైనా ప్రస్తుతం పుంగనూరు నియోజకవర్గంలో టిడిపి నాయకులు కూటమి ప్రభుత్వంపై స్థానికంగా ఉన్న నాయకత్వంపై కూడా ఒకంత అసంతృప్తితోనే ఉన్నారనేది వాస్తవం.

### బవుమాకు బ్యాడ్‌లక్: టెస్ట్ ఛాంపియన్

# ఫైనల్ హీరోకి ఐసీసీ అవార్డు




**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికా స్టార్ ఓపెనర్ ఐడెన్ మార్క్రమ్ జూన్ నెలకు గాను ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును గెలుచుకున్నాడు. నామినీలుగా ఎంపికైన తన దేశానికే చెందిన టెంబా బావుమా, శ్రీలంక ఓపెనర్ పాతుమ్ నిస్సాంకలను ఓడించి ఈ అవార్డు సొంతం చేసుకున్నాడు. "ఈ అవార్డు అందుకోవడం ఒక గౌరవం. సౌతాఫ్రికా ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ విజయంలో కీలక పాత్ర పోషించినందుకు చాలా సంతోషంగా ఉంది. లార్డ్స్‌లో ఫైనల్ గెలవడం సౌతాఫ్రికాకు ఒక చారిత్రాత్మక క్షణం. ఇది మనమందరం ఎప్పటికీ గుర్తుండిపోయే విషయం" అని మార్క్రామ్ అవార్డు గెలుక్కుకున్నాక తెలిపాడు.
ప్రతిష్ఠాత్మకమైన ఐసీసీ టెస్ట్ ఛాంపియన్ షిప్ (2023-25)ను సౌతాఫ్రికా గెలుచుకోవడంలో మార్క్రమ్ కీలక పాత్ర పోషించాడు. సూపర్ సెంచరీతో (207 బంతుల్లో 136: 14 ఫోర్లు) సఫారీ జట్టుకు చారిత్రాత్మక విజయాన్ని అందించాడు. మార్క్రమ్ ప్రదర్శనకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించడంతో తాజాగా జూన్ నెలకు గాను ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు లభించింది. మహిళా విభాగంలో వెస్టిండీస్ స్టార్ ప్లేయర్ హేలీ మాథ్యూస్ జూన్ నెలకు గాను మహిళా ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు గెలుచుకుంది. ఆస్ట్రేలియా స్టార్ ఆల్ రౌండర్ ఆష్లీ గార్డనర్ తర్వాత నాలుగుసార్లు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును గెలుచుకున్న రెండో ప్లేయర్ గా నిలిచింది. జూన్‌లో హేలీ మాథ్యూస్ అసాధారణంగా రాణించింది. సౌతాఫ్రికా మహిళలతో జరిగిన మూడు వన్డేల్లో 104 పరుగులు చేసిన ఆమె, సిరీస్‌లో నాలుగు వికెట్లు కూడా పడగొట్టింది. "ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును మళ్ళీ అందుకోవడం గౌరవంగా ఉంది. ఇటీవల నా ఫామ్‌తో నేను సంతోషంగా ఉన్నాను. నా ప్రదర్శన జట్టు విజయానికి తోడ్పడడం నాకు సంతృప్తిని ఇస్తుంది. వ్యక్తిగతంగా ఈ జట్టుతో నేను ఇంకా చాలా సాధించాలనుకుంటున్నాను". అని హేలీ మాథ్యూస్ అవార్డు గెలుచుకున్నాక తెలిపింది.

# ఇంగ్లాండ్ చీప్ ట్రిక్స్.. పరుగు తీస్తుంటే జడేజాను అడ్డుకున్న కార్స్




**హైదరాబాద్ పెన్ పవర్:** లార్డ్స్ వేదికగా జరుగుతున్న ఇండియా, ఇంగ్లాండ్ ప్లేయర్ల మధ్య గొడవలు కొనసాగుతున్నాయి. ఐదో రోజు ఆటలో భాగంగా టీమిండియా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా, బ్రైడాన్ కార్స్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఐదో రోజు తొలి సెషన్ లో జడేజా సింగిల్ తీసే క్రమంలో జడేజా ఇంగ్లాండ్ ఫాస్ట్ బౌలర్ కార్స్ ను ఢీ కొట్టాడు. వెనక్కి చూస్తూ జడేజా పరిగెత్తడంతో కార్స్ భుజంను తగిలాడు. అయితే ఈ సమయంలో కార్స్ కావాలనే పరుగులు తీస్తున్న జడేజాను వెనక్కి లాగినట్టు స్పష్టంగా తెలుస్తుంది. కార్స్ ఉద్దేశ్యపూర్వకంగా చేసిన ఈ పని జడేజాకు నచ్చలేదు. ఇంగ్లాండ్ బౌలర్ పై సీరియస్ అయ్యాడు. జడేజా మాటలకు కార్స్ మీదకి దూసుకొచ్చాడు. దీంతో ఇద్దరి మధ్య కాసేపు తీవ్ర వాగ్వాదం జరిగింది. గొడవ పెద్దది కావడంతో ఇంగ్లాండ్ కెప్టెన్ స్టోక్స్ వచ్చి వీరి వాగ్వాదాన్ని ఆపేందుకు ప్రయత్నించాడు. ఈ ఉద్రిక్తతను తగ్గించడానికి మైదానంలో ఉన్న అంపైర్లు కూడా జోక్యం చేసుకోవలసి వచ్చింది. నితీష్ కుమార్ తో జడేజా భాగస్వామ్యం నెలకొల్పుతున్న సమయంలో ఇంగ్లాండ్ ఆటగాడు భారత ఆటగాళ్ల ఏకాగ్రత చెడగొట్టడానికే ఈ పని చేశారని నెటిజన్స్ ఆరోపిస్తున్నారు.
ఈ మ్యాచ్ విషయానికి వస్తే 193 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో ఓటమి దిశగా పయనిస్తోంది. ఐదో రోజు లంచ్ సమయానికి టీమిండియా 8 వికెట్ల నష్టానికి 112 పరుగులు చేసింది. క్రీజ్ లో జడేజా (17) ఉన్నాడు. టీమిండియా గెలవాలంటే మరో 81 పరుగులు చేయాలి. మరోవైపు ఇంగ్లాండ్ విజయానికి రెండు వికెట్లు కావాలి. జడేజా అద్భుతంగా చేస్తే తప్ప ఈ మ్యాచ్ లో టీమిండియా ఓటమి ఖాయంగా మారింది.

# లార్డ్స్ టెస్టులో దూకుడు.. మహమ్మద్ సిరాజ్‌పై ఐసీసీ చర్యలు

**మ్యాచ్ ఫీజులో 15 శాతం జరిమానా విధిస్తూ ఐసీసీ నిర్ణయం**

**సిరాజ్ ఖాతాలో 1 డీ-మెరిట్ పాయింటును చేర్చిన ఐసీసీ**

**రెండేళ్లలో సిరాజ్‌కు రెండో డీ-మెరిట్ పాయింటు**




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత పేసర్ మహమ్మద్ సిరాజ్‌కు మ్యాచ్ ఫీజులో 15 శాతం జరిమానా విధిస్తూ ఐసీసీ నిర్ణయం తీసుకుంది. లార్డ్స్ టెస్టులో ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ అవుటైన తర్వాత సిరాజ్ దూకుడుగా వ్యవహరించినందుకు ఐసీసీ ఈ చర్యలు తీసుకుంది. అలాగే అతడి ఖాతాలో ఒక డీ-మెరిట్ పాయింటును కూడా చేర్చింది.ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్ ఆర్టికల్ 2.5 ప్రకారం అభ్యంతరకరంగా ప్రవర్తించడం, భాషను వినియోగించడం, బ్యాటర్ ఔట్ అయి వెళుతున్నప్పుడు దురుసుగా వ్యవహరించడం నేరమని ఐసీసీ పేర్కొంది. బెన్ డకెట్ ఔటైన క్రమంలో సిరాజ్ దూకుడుగా వ్యవహరించినట్టు గుర్తించారు.దీంతో సిరాజ్‌కు జరిమానాతో పాటు డీమెరిట్ పాయింటును విధించింది. గత రెండేళ్ల కాలంలో సిరాజ్‌కు ఇది రెండో తప్పిదం కావడంతో అతని ఖాతాలో రెండు డీ-మెరిట్ పాయింట్లు చేరాయి. రెండేళ్ల కాలంలో ఆటగాడి ఖాతాలో 4 డీ-మెరిట్ పాయింట్లు ఉంటే అవి సస్పెన్షన్ పాయింట్లుగా మారతాయి. అప్పుడు మ్యాచ్ నిషేధం ఎదుర్కొనే ప్రమాదం ఉంటుంది.

# 'బాహుబలి- ది ఎపిక్' ఆ ఆలోచనే సూపర్బ్

టైటానిక్, అవతార్-1, ఇంటర్ స్టెల్లార్ లాంటి భారీ సినిమాలను రీరిలీజ్ చేస్తే ప్రపంచవ్యాప్తంగా ప్రజల నుంచి అద్భుత స్పందన వచ్చింది. వీటిని భారతదేశంలో కూడా రీరిలీజ్ చేయగా సంచలన వసూళ్లను సాధించాయి. ఇటీవల కొన్ని తెలుగు, హిందీ, తమిళ చిత్రాలను రీరిలీజ్ చేయగా, అద్భుత వసూళ్లతో ఆకట్టుకున్నాయి. రీరిలీజైన ప్రతి సినిమాని ప్రజలు చూడరు. కానీ కొన్ని అరుదైన అసాధారణ సినిమాలను మాత్రమే చూస్తారు.
అయితే అలాంటి కేటగిరీకి చెందే సినిమాలు బాహుబలి 1- బాహుబలి 2. అయితే ఈ సినిమాలను విడివిడిగా కాకుండా, కలిపి ఒకే సినిమాగా థియేటర్లలో వీక్షించే భాగ్యం కలిగితే? ఇలాంటి మాస్టర్ ప్లాన్ ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠను పెంచుతోంది. బాహుబలి 1 , బాహుబలి 2 చిత్రాలు విడివిడిగా రిలీజైనప్పుడు చాలా మంది కలిపి వస్తే ఎంతో బావుండేదని భావించారు. ఒక కథను రెండుగా విడదీసి విడి విడిగా చూపించడం అనే ఫార్ములాను తెలివిగా సద్వినియోగం చేసుకున్న ఆర్కా మీడియా- రాజమౌళి బృందాలు, ఇప్పుడు బాహుబలి - ది ఎపిక్ పేరుతో రెండిటిని ఒకే సినిమాగా చూపించి కాసులు కొల్లగొట్టడానికి ప్లాన్ చేయడం ఆసక్తికరం. బాహుబలి చిత్రాన్ని మళ్లీ ఫ్రెష్ గా చూస్తున్నామా? అనిపించే వీలుంది.బాహుబలి ది ఎపిక్ చిత్రానికి ఆన్ లైన్ బుకింగ్స్ లో అద్భుత స్పందన వస్తోందని ట్రేడ్ చెబుతోంది. ఇది దేశంలోని రీరిలీజ్ రికార్డులన్నిటినీ తుడిచేయడం ఖాయమని కూడా చెబుతున్నారు. ఈ మోస్ట్ అవైటెడ్ చిత్రం అక్టోబర్ 31న గ్రాండ్ గా విడుదల కాబోతుంది. ఇప్పటి నుంచి ఆడియెన్ లో బోలెడంత క్యూరియాసిటీ నెలకొంది. ఆన్ లైన్ సర్వేల్లో %- బాహుబలి ది ఎపిక్ -%ని థియేటర్లలో చూస్తామన్న ఆడియెన్ అంతకంతకు పెరుగుతున్నారని సమాచారం.





మలైకా అరోరా బోల్డ్, బ్యూటిఫుల్ మరియు మరపురానిది



## శ్రీదేవి అందాన్ని ఒక ఫ్రేమ్‌లో బంధించారు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com